# ప్రజావిముక్తి

సీ.పీ.ఐ (మావోయిస్టు), తెలంగాణ రాష్ట్ర కమిటీ అధికార పత్రిక

సంపుటి: 7 సంచిక: 3 సెప్టెంబర్ - డిసెంబర్, 2022

విషయసూచిక

1. హరితహారం - 5
2. సింగరేణి - 7
3. బ్రాహ్మణీయ హిందుత్వ - 10
4. ఆశా వర్కర్స్ - 12
5. సంజీవ్ ఇంటర్వ్యూ - 13
6. సిద్ధాంత వ్యాసం - 19
7. చేనేత కార్మికులు - 22
8. డాక్టర్ సలహా - 23
9. జూలై 28 రిపోర్టు - 25
10. పోరాట వార్తలు - 28

## ధరణి రికార్డుల్లో మాయాజాలం–బతికుండగానే సంపేస్తుండ్రు! ధరణిలో లోపం....అక్రమాలకు నిలయం! భూస్వాములకు అనుగుణమైన ధరణి పోర్టల్‌ను రద్దుచేయాలి!

తెలంగాణలో ధరణి పోర్టల్ అమలైన నాటి నుంచి ప్రతి పల్లె పంచాయితీలతో కొట్టుమిట్టాడుతున్నది. రాష్ట్ర వ్యాప్తంగా భూమి ఉన్నోళ్లల్లో సగం మంది రైతులు ఏదో ఓ రకంగా ఇబ్బందులు పడుతూనే ఉన్నారు. గతేడాది నుంచి లక్షలాది ఫిర్యాదులతో తహసీల్దార్, ఆర్‌డీఓ, కలెక్టరు కార్యాలయాలు నిండిపోయాయి. ఆన్‌లైన్ ఫిర్యాదులు కుప్పలు తెప్పలుగా వస్తూనే ఉన్నాయి. 30 రకాల మాడ్యూల్స్ ద్వారా లక్షలాదిగా వచ్చాయి. ప్రధానంగా నిషేధిత జాబితాల్లో పొరపాట్లు, మిస్సింగ్ సర్వే నెంబర్లు, విస్తీర్ణం తక్కువగా నమోదుకావడం, ఒకరి భూమిని మరొకరి పేరిట రికార్డు చేయడం వంటి అనేక సమస్యలు ఉన్నాయి. ఇలా గత 3 సం.రాల నుండి అధికారుల చుట్టూ తిరుగుతూనే ఉన్నారు. అందిన దరఖాస్తుల్లో కనీసం 30% పరిష్కరించిన దాఖలాలు లేవని అధికారులు చెపుతున్నారు. ఇలా రైతుబంధుకు అర్హులైన లక్షలాది మంది రైతుల భూములు వివాదాస్పదంగా మార్చిన ఘనత రెవెన్యూ, రిజిస్ట్రేషన్ల శాఖ అధికారులకు దక్కుతుంది. 99% డిస్ప్యూట్ ఫ్రీ ల్యాండ్ అని ముఖ్యమంత్రి కేసీఆర్ పలుమార్లు ప్రకటిస్తున్నారు. ప్రగతి భవన్‌లోని సీనియర్ ఐఏఎస్ అధికారులు ధరణి పోర్టల్ అమలైన తర్వాత పరిస్థితులను ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్దిష్టంగా సమీక్షించి పరిష్కరించడం లేదు.



### రైతుల కెందుకీ కష్టం

రిజిస్ట్రేషన్ల సర్వీసులు మినహా ఇతర అంశాల్లోనూ పాత విధానాల కంటే ధరణి మెరుగైనది కాదని రెవెన్యూ చట్టాల నిపుణులు స్పష్టం చేస్తున్నారు. డేటాను ఇష్టా రాజ్యంగా అప్‌లోడ్ చేశారన్న ఆరోపణలు ఉన్నాయి. ఎక్కడైనా రిజిస్ట్రేషన్‌చట్టం 22ఏ కింద నమోదు చేసేటప్పుడు గ్రామసభ అనుమతి తీసుకోవాలి. అలాంటి ప్రక్రియ చేపట్టకుండానే అందుబాటులో ఉన్న డేటాను ధరణి పోర్టల్‌లో నమోదు చేసారు. ఇక తన్నుకు చావండంటూ అధికారులు వ్యవహరిస్తున్నారు. అనేక సర్వే నంబర్లను ప్రొహిబిటేడ్ ఆర్డర్ బుక్ (నిషేధిత రిజిస్ట్రేషన్ల ఆస్తుల జాబితా)లో నమోదు చేసారు. వీటిని ఆసరాగా చేసుకొని కొందరు కలెక్టర్లు అవసరం లేని పత్రాలను అడుగుతూ కాలయాపన చేస్తున్నారు. ఇంకొందరు ధరణి దరఖాస్తులను పరిశీలించడానికి ఆసక్తి చూపడం లేదు. ఎవరైనా వస్తే కోర్టుకు వెళ్లండంటూ సలహాలిచ్చి చేతులు దులుపుకుంటున్నారు.

### ఈ తప్పు ఎవరిది?

నల్గొండ జిల్లా చింతపల్లి మండలంలో హైదరాబాద్‌కు చెందిన ఇద్దరు ప్రైవేటు ఉద్యోగులు 2019లో 2 ఎకరాల భూమిని కొనుగోలు చేసారు. రైతు పేరిట కొత్త పాస్ పుస్తకం ఉంది. అలాగే ధరణి పోర్టల్‌లో పరిశీలిస్తే వారి పేరిటే ఉంది. ఆన్‌లైన్‌లోనూ పహాణీ తీసుకున్నారు. దేవరకొండ సబ్ రిజిస్ట్రర్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. ఆ తర్వాత మ్యుటేషన్ అయ్యింది. కొన్న వారికి పట్టాదారు పాస్ పుస్తకాలు ఇంటికి వచ్చాయి. ఇప్పుడు వీళ్లు అమ్మడానికి

# ఆందోళనలు చేస్తున్న వీఆర్ఏలు







అశ్వారావుపేట, దుమ్ముగూడెం, అశ్వాపురంలో నిరసనలు చేస్తున్న వీఆర్ఏలు



నిరవధిక సమ్మె చేస్తున్న వీఆర్ఏలు



వనపర్తి జిల్లా పెద్ద మండిలో సమ్మె చేస్తున్న వీఆర్ఏలు



బట్టలు నేస్తున్న మహిళ



కలెక్టర్ ఎదుట ధర్నా చేస్తున్న దళితులు




ఓరియంట్ కంపెనీ గేటు ఎదుట ఆందోళనలు చేస్తున్న ఆదివాసీలు

వెళ్తే అది ప్రభుత్వ భూమిగా చూపిస్తున్నది. ఇక్కడ ఎవరిది తప్పు? అధికారులదా? రైతుదా? కొన్నవారిదా? ధరణి డేటాను విశ్వసించి భూమిని కొనుగోలు చేసిన వారికి చుక్కలు చూపిస్తున్నారు.

## ధరణిలో లోపం ... అక్రమాలకు నిలయం

వ్యవసాయ భూములపై రైతుల హక్కులకు పూర్తి భద్రత కల్పించేందుకు తెలంగాణ ప్రభుత్వం తీసుకు వచ్చిన ధరణిపోర్టల్ కొందరికి శాపంగా మారాయి. తాతతండ్రుల నాడు క్రియవిక్రమాలు జరిగిన వ్యవసాయ భూముల వివరాలు తెలంగాణ ధరణి పోర్టల్‌లో పట్టాదారు కాలంలో అమ్మిన వారి పేర్లు సూచిస్తుండటంతో అక్రమాలు జరుగుతున్నాయి. అనుభవంలో ఉన్న రైతులను సూచించే కాలం తీసివేసి పాత పట్టాదారు పేరు మాత్రమే ధరణిలో వస్తుండటంతో దీన్ని అడ్డం పెట్టుకొని ఎప్పుడో సంవత్సరాల క్రితం అమ్మినవారి వారసుల భూములను తిరిగి అమ్ముతూ సాగులో ఉన్న రైతులను బెదిరిస్తున్నారు. అందువల్ల ప్రభుత్వం స్పందించి నిజమైన హక్కుదారులను త్వరితగతిన కొత్త పాస్ పుస్తకాలు జారీ చేయాలి. ఈ ప్రక్రియ ఆలస్యం అవుతుందనుకుంటే అమ్మకాలు జరిగిన భూముల తాలుకు పట్టాదారు కాలం తొలగించాలి లేదా దానితో పాటు అనుభవదారుని పేరు కూడా చేర్చాలి.

## ఖమ్మం జిల్లాలో 3 వేల దరఖాస్తులు

"మా గ్రామంలో 98 సర్వే నెంబర్‌లో 2.17 ఎకరాల భూమి తక్కువగా నమోదైంది. పక్క రైతులకు బదిలీ అయ్యింది. ఆన్‌లైన్‌లో తక్కువగా చూపిస్తుంది. ప్రతిఏటా రైతుబంధు నష్టపోతున్నాం. బ్యాంకు రుణం కూడా రావడం లేదు. గత 5 సంవత్సరాలుగా రెవెన్యూ అధికారులు, కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా ఫలితం లేకుండా పోతుంది." ఇదీ కూసుమంచి మండలం చేకొమ్మ గ్రామానికి చెందిన కొండపర్తి రామారావు ఆవేదన. ఈ సమస్య ఈ ఒక్క రైతుదే కాదు. ఇలాంటి సవరణల కోసం ఖమ్మం జిల్లాలో 3 వేల దరఖాస్తులు కలెక్టరేట్, తహసీల్దారు కార్యాలయాల్లో పెండింగ్‌లో ఉంటాయి.

## లక్షల్లో-ధరణి పోర్టల్‌లో దరఖాస్తులు వస్తున్నాయి

పేరులో అక్షరం తప్పు పడినా ఆధారాలతో కూడిన డాక్యుమెంట్లను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలి. ఇక హక్కులను నిరూపించుకోవాలంటే లెక్కకు మించిన డాక్యుమెంటులన్నీ సమర్పించాలి. ఒక్క దరఖాస్తు వెంట పదుల సంఖ్యలో పేజీలు జత చేయాల్సిందే. రిజెక్టు చేస్తే మళ్లీ అప్‌లోడ్...ఇలా రెండు, మూడు, నాలుగు సార్లు కలెక్టరు దయతలచి అమోదించే వరకు దరఖాస్తు చేసుకుంటూనే ఉండాలి. దాంతో ధరణి పోర్టల్ డేటా నిండినట్లుంది. 2021 వానకాలం లెక్కల ప్రకారమే రాష్ట్రంలో 7,37,763 మంది రైతులు ఉన్నారు. అంటే పోర్టల్‌లో అన్ని ఖాతాలు ఉన్నాయన్నమాట. రెండేళ్లలోపే ఈ స్థాయిలో డాక్యుమెంట్లు నిండిపోతే రానున్న కాలంలో పరిస్థితి ఎలా ఉంటుందో చూడాలి. మరోవైపు పోర్టల్ బాధ్యత కంపెనీపై సోషల్ మీడియాలో నెగిటివ్ కామెంట్స్ జోరుగా వస్తున్నాయి. ఇన్ఫోసిస్, టీసీఎస్, ఎస్ఐసీ వంటి ఎన్నో పేరు ప్రఖ్యాతలు గాంచిన సంస్థలు ఉండగా తెలంగాణ స్టేట్ టెక్నాలజీ సర్వీసెస్ లిమిటెడ్ (టీఎస్ టీఎస్) ఎందుకు కట్టబెట్టారన్న ప్రశ్నలకు ప్రభుత్వం నుంచి సమాధానం ఏమిలేదు.

## భూమికోసం నకిలీ డెత్ సర్టిఫికెట్

వరంగల్ రూరల్ జిల్లా గోసుకొండ మండలం గంగిదేవి పల్లికి చెందిన గోనె శ్రీనివాస్ భార్య పుష్పకు 2.20 ఎకరాల భూమి ఉంది. దాంట్లో నుంచి 0.20 ఎకరాలు కొడుకు పేరిట మార్చేందుకు వీఆర్వోను కలిసారు. 10 వేల రూ॥ ఇచ్చారు. అయితే ధరణి ఆప్షన్‌లో ఏం జరిగిందో ఏమో తెలియదు కానీ పుష్ప పేరిట ఉన్న మొత్తం భూమి మాయిమైంది. కొడుకు పేరిట కూడా ఎక్కలేదు. రైతు బంధు ఆగింది. వారు కూడా తహసీల్దారు కార్యాలయం చుట్టూ తిరుగుతూనే ఉన్నారు. అసలు సంగతేందని నిలదీస్తే పుష్ప చనిపోయినట్లుగా ధృవీకరణ పత్రాన్ని సమర్పించి నట్లు తేలింది. గంగదేవిపల్లి మాజీ సర్పంచి కూసం రాజమౌళి ప్రస్తుత సర్పంచ్ గోనే మల్లారెడ్డి గ్రామస్తులకు ఈ విషయం తెలిసింది. గంగిదేవి పల్లి గ్రామ పంచాయితీ తరపున పోర్జరీ చేసి సర్టిఫికెట్లు సృష్టించి అధికారుల కళ్లు గప్పి తప్పుడు విధానాలతో పట్టా మార్పిడి చేసిన వీఆర్వోను మూడు రోజుల క్రితం పంచాయితీ కార్యాలయంలో బంధించి తాళం వేసారు. విషయం తెలుసుకున్న గీసుకొండ మండల రెవెన్యూ అధికారులు హుటాహుటిన అక్కడికి వెళ్లారు. గ్రామసభ నిర్వహించి అలాంటి తప్పుడు పట్టా మార్పిడికి బాధ్యుడైన వీఆర్వోకు జరిమానా విధించారు. ఈ విధంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా భూముల గొడవలు గ్రామాలలో జరుగుతున్నాయి.

## భూ సమస్యలు...ముడుపులిస్తేనే పనులు

భూపాల పల్లి మండలంలోని ఒక గ్రామంలో 1069 సర్వేనెంబర్‌లో సుమారుగా 200 ఎకరాలకు పైగానే ఉంటుంది. ఇందులో కొంతమంది రైతులు గత 10 సంవత్సరాలుగా సాగు చేసుకుంటున్నారు. ధరణి పోర్టల్‌లో రైతుల పేర్లు నమోదు కాలేదు. వారికి రైతు బంధు, భీమా సౌకర్యం లేకుండా పోయింది. పాసు పుస్తకం కోసం మీ సేవ కేంద్రాల్లో చేసుకున్న దరఖాస్తులు తిరస్కరణకు గురవుతున్నాయి. ధరణి విభాగంలోని కొందరు సిబ్బంది చేతివాటం ప్రదర్శిస్తున్నారు. వివాదస్పదమైన భూములకు ఎకరానికి లక్షకు పైగానే చేతులు మారుతున్నాయి. ధరణిలో తమ పేర్లు లేవంటూ నిత్యం తహసీల్దార్ కార్యాలయాల చుట్టూ తిరిగి తిరిగి కలెక్టరేట్‌లో ఫిర్యాదు చేసినా మళ్లీ అక్కడికే వెళ్లల్సి ఉంటుంది. అధికారులు అడిగినంత ఇస్తేనే ధరణి దస్త్రాలు కదులుతున్నాయి.

ఈమె పేరు రాముచెట్టి కోమలక్క. కాటారం మండలం దామెర కుంట శివారులో అందులో 2 ఎకరాల ఎనిమిది గుంటల భూమిని కొనుగోలు చేసింది. రిజిస్ట్రేషన్ చేసుకొని పట్టా పాస్ పుస్తకం కూడా పొందింది. కానీ ధరణిలో ఎకరం తొమ్మిది గుంటల భూమి మాత్రమే నమోదైంది. మరో 39 గుంటలకు మరో వ్యక్తి పేరుతో నమోదు చేసారు. కొందరు రెవెన్యూ అధికారులు అక్రమార్కులతో కలిసి ఈ విధంగా భూభాగోతాలు గ్రామాలలో కొనసాగుతున్నాయి. దీని మూలంగా గ్రామీణ ప్రాంతంలో వర్గ వైరుధ్యాలు మరింత తీవ్రతరం అవుతున్నాయి.

## క్షేత్ర స్థాయిలో చేతివాటం

2020 సెప్టెంబర్‌లో ధరణి పోర్టల్ అమల్లోకి వచ్చింది. ఒకరి బదులు మరో పేరు రావడం, విస్తీర్ణంలో తేడా, సర్వేనెంబర్ పక్కన

మరో నెంబర్ వచ్చి చేరడం, కుటుంబ సభ్యుల పంపకాల్లో భూములు తేడాలు నమోదవుతున్నాయి. అలాగే పట్టాభూములను ప్రభుత్వ భూములుగా చూపడంతో నిషేధిత జాబితాలో చేరుతున్నాయి. క్షేత్రస్థాయి సిబ్బంది చేతివాటం వల్ల కొన్ని తప్పులు దొర్లగా, తొందరపాటుతో సాంకేతికంగా కొన్ని పొరపాట్లు జరుగుతున్నాయి. వీటికి పరిష్కారం కోసం మీ సేవ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుంటే క్షేత్రస్థాయిలో సిబ్బంది పరిశీలించాలి. ఎకరానికి 2 వేల నుంచి 5 వేల వరకు ముడుపులు తీసుకుంటున్నారు. ఈ పనులు పూర్తి చేసేందుకు గ్రామాలలో ప్రత్యేకంగా పైరవీలు చేస్తున్నారు. అధికార పార్టీ దన్నుతో ఈ వ్యవహారం కొనసాగుతుంది.

### అంతా పారదర్శకం అన్న ముఖ్యమంత్రి కేసీఆర్-తహసీల్దార్ ఆఫీసుల్లో కన్నీటి ఉదంతాలే

అబ్దుల్లాపూర్ మెట్ తహసీల్దార్ విజయారెడ్డిపై ఓ భూ బాధితుడు పెట్రోల్ పోసి హత్య చేసిన ఘటన తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ నేపథ్యంలోనే భూ రికార్డుల ప్రక్షాళనకు ప్రభుత్వం పెద్ద పీటవేసింది. ఆ తర్వాత కొత్త ఆర్వోలకు చట్టం, ధరణి పోర్టల్‌ను అమల్లోకి తీసుకువచ్చింది. ఇక అన్ని భూ వివాదాలు నిలిచి పోతాయి. ఎవరి ప్రమేయం లేకుండానే అన్నీ ఆన్‌లైన్‌లో నిక్షిప్తం అవుతాయని ముఖ్యమంత్రి కేసీఆర్, సీఎస్ సోమేష్ కుమార్ అన్నారు. కానీ ఏం జరిగింది? రెవెన్యూ చరిత్ర ఏమైనా మలుపు తిరిగిందా? లంచం తీసుకోకుండా పనులు జరుగుతున్నాయా? రెవెన్యూ అధికారులెవరూ ఏసీబీ వలలో చిక్కడం లేదా? పనులు పూర్తి చేసేందుకు, దరకాస్తులు పరిష్కరించేందుకు అధికారులు, ఉద్యోగులు అడిగే డబ్బులు లేదా పార్మాలిటీలు పూర్తి చేయలేక బిచ్చమెత్తుకుంటున్నారు. గత్యంతరం లేక మెడలో ఉండాల్సిన తాళిబొట్టును ఆఫీస్ గుమ్మానికి వెలాడతీసి ఆక్రోశాన్ని వెళ్లగక్కుతున్నారు. విసిగి వేసారిన బాధితులు అధికారులపై పెట్రోల్, డిజిల్ పోసేందుకు సాహసం చేస్తున్నారు. తరతరాలుగా సాగు చేసుకుంటున్న భూమిని లాగేసుకుంటుంటే తట్టుకోలేక రైతాంగం ఆత్మహత్యలు చేసుకుంటున్నారు.

"నీళ్లు, నిధులు, నియామకాలు" పేరుతో అధికారంలోకి వచ్చిన టీఆర్ఎస్ ప్రభుత్వం గత 8 సంవత్సరాలు కావస్తున్న వాగ్ధానాలను అమలు చేయకుండా తెలంగాణ ప్రజలకు "బంగారు తెలంగాణ" పేరుతో మోసం చేస్తున్నది. రైతుబంధు పథకం భూస్వాములకు, ధనిక రైతులకు వర్తింప చేస్తూ పేద రైతులకు, కౌలు రైతులకు మొండి చేయి చూపిస్తున్నది. ధరణి పోర్టల్ ద్వారా పేదల భూములను అధికారం, డబ్బు ఉన్నవాళ్ల మీద మారుస్తున్నారు. అందుకని రైతాంగ సమస్యల పరిష్కారం కొరకు-రాజీలేని పోరాటాన్ని కొనసాగించవలసిన అవసరం ఉంది. గ్రామీణ ప్రాంతంలో ఉన్న కొత్త, పాత భూస్వాముల దోపిడి, ఆణిచివేతలకు వ్యతిరేకంగా పోరాడాలి. భూస్వాములకు అనుకూలమైన ధరణి పోర్టల్‌ను రద్దు చేయాలి. రైతుబంధు పేరిట భూస్వాములకు ప్రజల సొమ్మును పంచే విధానం నిలిపివేయాలి. గిట్టుబాటు ధర చెల్లించాలని, రైతుబంధు పథకం 5 ఎకరాల లోపు భూమి ఉన్న రైతులకు వర్తింప చేస్తూ కౌలు రైతులకు కూడా వర్తింపచేయాలి. రాష్ట్రంలో మిగులు, ప్రభుత్వ బంజరు భూములకు-వ్యవసాయ కూలీలకు పంచాలి. గ్రామాల్లో రైతాంగ అధికారాన్ని నిలబెట్టడానికి వర్గపోరాటాలను తీవ్రతరం చేయాలి. అప్పుడే రైతాంగానికి విముక్తి జరుగుతుంది.

## మల్లోజుల మధురమ్మకు విప్లవ జోహార్లు

ఉమ్మడి కరీంనగర్ జిల్లా, పెద్దపల్లిలో 2022 డిసెంబర్ 1న మధురమ్మ అనారోగ్యంతో చనిపోయింది. పెద్దపల్లిలో మధురమ్మ అంటే తెలియనివారు ఎవరు ఉండరు. ఇక్కడ భూస్వామ్య వ్యతిరేక పోరాటాలు బలంగా నడిచాయి. మధురమ్మ భర్త రజాకారులకు వ్యతిరేకంగా జరిగిన పోరాటాలలో పాల్గొన్నాడు. తన భర్తకోసం వచ్చిన రజాకార్లు మధురమ్మను ఎంతో వేధించడంతో ఎన్నో బాధలను భరించింది. ఆ తరువాత తన ఇద్దరు కొడుకులు (మల్లోజుల కోటేశ్వరరావు, వేణుగోపాల్) పీపుల్స్‌వార్ బాట పట్టారు. ఈ దేశంలో పీడిత ప్రజలవిముక్తికోసం పోరుబాటలో సాగుతున్న కొడుకుల కోసం ఎంతో ఎదురు చూసింది. తన భర్త, కొడుకులు ఈ దోపిడీ రాజ్యానికి వ్యతిరేకంగా ప్రజల కోసం పోరాడుతున్నందుకు ఈ రాజ్యం మధురమ్మను ప్రశాంతంగా జీవించనివ్వలేదు. ఇంటిపై దాడులు చేయడం. నిత్యం నిర్బంధం, నిఘాల నడుమ తన జీవితం గడిపింది. తన కొడుకులను లొంగిపొమ్మని తనపై రాజ్యం, ఈ పోలీసులు ఒత్తిడి చేసినా తను మాత్రం అలా చేయక ఎంతో నిబ్బరంతో కొడుకుల క్షేమం కోసం కాంక్షిస్తూ ఉంది. ఉద్యమంలో ఒక కొడుకు అమరత్వం చెందిన బాధను తట్టుకొని నిబ్బరవ్వాన్ని ప్రదర్శించింది మధురమ్మ. తన పిల్లలకు విద్యా, బుద్దులు నేర్పించి వారిని ఈ సమాజం గురించి ఆలోచించే వ్యక్తులుగా తీర్చిదిద్దడంలో అమ్మ మధురమ్మ కృషి ఎంతో గొప్పది. భారత విప్లవోద్యమానికి తన ఇద్దరు కొడుకులను అందించిన వీరమాత మధురమ్మకు భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) తెలంగాణ రాష్ట్ర కమిటీ తలవంచి వినమ్రంగా జోహార్లు అర్పిస్తుంది. తన కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని తెలియజేస్తుంది.



## హరితహారం పథకాన్ని రద్దు చేసి 2006 అటవీ హక్కుల చట్టం ప్రకారం పోడుభూములకు పట్టాలు ఇవ్వాలి!
## నూతన అటవీ సంరక్షణ నియమాలను తిప్పికొట్టండి!
## జల్-జంగల్-జమీన్ ఆత్మగౌరవం-అధికారం నినాదంతో పోరాటం కొనసాగిస్తాం!

తెలంగాణ రాష్ట్రంలో పోడు భూముల పోరాటాలు మిలిటెంట్‌గా ముందుకు వస్తున్నాయి. టీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న 'హరితహారం' కార్యక్రమంలో ఆదివాసులు సేద్యం చేస్తున్న భూములన్ని కబ్జా కాగా ఆదివాసులు తమ భూముల రక్షణ కోసం తెగించి పోరాడుతున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని రామన్నగూడెం, మంచిర్యాల జిల్లాలో కోయపోచ గూడెం, నల్లగొండ జిల్లా పెద్ద మూల తండాలో, ఎర్ర చెరువు తండాలో ఆదివాసీ ప్రజలు ప్రభుత్వ నిర్బంధాన్ని ఎదుర్కొని ధైర్యంగా నిలబడుతున్నారు.

కోయపోచగూడెంలో 58 కుటుంబాల వారు జీవిస్తున్నారు. ఈ గ్రామంలో దాదాపు 200 మంది జన సంఖ్య ఉంది. ఇందులో కొందరు తడకలు, బుట్టలు అల్లుకొనే వారు. అటవీ ఉత్పత్తులపై ఆధారపడి జీవనం గడిపేవారు. మరికొందరు 150 ఎకరాలు సాగు చేస్తూ జీవనం గడిపేవారు. దశాబ్దాలు గడిచిన, ఎన్ని ప్రభుత్వాలు మారిన అక్కడ నివశిస్తున్న ఆదివాసి ప్రజల భూములకు ఏ పట్టాలు ఇవ్వలేదు. ఎన్నో సంవత్సరాలుగా తాతల కాలం నుండి సాగు చేసుకుంటున్న భూముల్లో ప్రజలు కాలానికనుగుణంగా పంటలు వేసుకోవడానికి వీలుగా భూమిని చదును చేసుకుంటూ సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఫారెస్టు అధికారులు మాత్రం కవ్వాల్ అభయారణ్యంలోకి అక్రమంగా ఆయుధాలతో చొరబడి చెట్టు నరికి, అడవిని ఆక్రమించుకునేందుకు ప్రయత్నించారనే ఆరోపణలతో ఆదివాసీ ప్రజలపై, గూడాలపై నిరంతరం దాడులు చేస్తున్నారు.

### రామన్నగూడెం, కోయపోచగూడెంలు పోడుభూముల కొరకు ప్రతిఘటనా పోరాటం

మంచిర్యాల జిల్లా కోయపోచగూడెం (7 జూలై 2022) ఆదివాసులపై ఫారెస్టు వాళ్లు పోలీసులు కలిసి వందలాది మంది దాడిచేసిన దృశ్యాలు, బాధితుల రోదనలు, ఆవేదనలు మీడియాలో రికార్డు అయ్యాయి. కేసీఆర్ ప్రభుత్వం ఆదివాసుల పట్ల ఘోరంగా, నీచంగా, అమానవీయంగా ప్రవర్తించింది. గ్రామ మహిళలను బట్టలు ఊడిపోయే విధంగా కొట్టుకుంటూ ఈడ్చుకెళ్లడం, గుడిసెలు పీకేయడం, ఆస్తుల ధ్వంసం మొదలైనవి. గత 8 సంIIరాలుగా తెలంగాణలో సర్వసాధారణంగా మారిపోయింది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా, తూర్పు కరీంనగర్, వరంగల్, ఖమ్మం, నల్గొండ, నిజామాబాద్ జిల్లాలలో ఆదివాసీ పోడు సాగుదారులపై ప్రతిరోజు దాడులు, అక్రమ కేసులు పెట్టి నిర్బంధించడం సర్వసాధారణం అయింది. అటవీ ప్రాంతంలో వ్యవసాయం చేసుకోవడానికి వీల్లేకుండా గూడాల చుట్టూ కందకాలు తవ్వుతున్నారు. వ్యవసాయ పనిముట్లు, ట్రాక్టర్లు స్వాధీనం చేసుకుంటున్నారు. పంటచేలను దున్ని ధ్వంసం చేస్తున్నారు. పంట చేన్లలో మొక్కలు నాటుతున్నారు. గ్రామాలు, గూడాలు, గుడిసెలు అని తేడాలేకుండా కూల్చి, కాల్చి వేస్తున్నారు. ఫారెస్టు, పోలీసు అధికార్లు సృష్టిస్తున్న ఈ విధ్వంసం, అడవిపైన ఆదివాసులపైన విదేశీ బలగాల దాడిని గుర్తుకు తెస్తున్నది. ఇక్కడ రాజ్యాంగం, చట్టాలు మానవహక్కులు అన్ని ఖాకీ బూట్లు కింద లేత మొక్కల వలే నలిగిపోతున్నారు.

ఆదివాసులకు రక్షణ కల్పించాల్సిన రాజ్యాంగం, చట్టాలు దోపిడి వర్గాలకు అనుకూలంగా మారి వారికి రక్షణ కల్పిస్తున్నాయి. 2022 జూన్ నెల ఆఖరిలో కేంద్ర పర్యావరణ, అటవీ, పర్యావరణ మంత్రిత్వ శాఖ రాజ్యాంగానికి విరుద్ధంగా నూతన అటవీ సంరక్షణ నియమాలను ప్రకటించింది. 1980 నాటి అటవీ సంరక్షణ చట్టం అమలుకోసం ఉన్న నియమాలను సవరించడం (మూలవాసి) ఆదివాసీ ప్రజలు యావత్తు చట్టాలనూ, హక్కులను, ముఖ్యంగా 1996 నాటి గ్రామ సభలకు అధికారం ఇచ్చిన పెసా, 2006 నాటి అటవీహక్కుల చట్టాలను ఉల్లంఘించడమే. నూతన అటవీ సంరక్షణ నియమాలు సామ్రాజ్యవాదులకు అదానీ, అంబానీల వంటి దళారీ నిరంకుశ బూర్జువా కంపెనీలకు ఉపయోగపడతాయి.

ద్రౌపతిముర్మ్మ అనే ఆదివాసీ మహిళలను రాష్ట్రపతిగా కూర్చోబెడుతున్న సందర్భం ఇది. కానీ ఆమె సమూహానికే చెందిన మహిళల వస్త్రాపహరణం జరుగుతుంది. ఇప్పటి వరకు ఉన్న అటవీ హక్కుల చట్టం 2006ను, 28/జూన్/2022 న కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాక ద్వారా ఎలాంటి చర్చలేకుండా, ఆదివాసుల అంగీకారంతో సంబంధం లేకుండా, పెసా 2013 భూసేకరణ చట్టంతో సంబంధం లేకుండా అటవీ భూముల్ని వివిధ ప్రాజెక్టులకు అప్పచెప్పే ప్రక్రియకు కొత్త నిబంధనలను చేర్చి అటవీ హక్కుల చట్టాన్ని రద్దు చేసే కుట్ర ఎందుకు చేస్తున్నారు. ఇదంతా "సబ్‌కా సాత్ సబ్‌కా వికాస్" నినాదంతో ద్రౌపతిముర్మును చూపించి, ప్రైవేటు శక్తుల కోసం ఆదివాసీ హక్కులను కాలరాయడానికి కాదా? ప్రైవేటు పథకాలను మరింత తీవ్రం చేసి అడవిని అమ్మివేయడానికే కాదా? కొత్త నిబంధనల సందర్భంగా తమ ఇష్టానుసారంగా పనులు చేపట్టేందుకు ఆదివాసీల అనుమతిలేకుండా భూములు కేటాయింపు అడవి నరికివేతకు అనుమతినిచ్చింది. కేంద్ర ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించే విధానం ప్రైవేటు సంస్థలకు అనుకూలంగా మార్చింది. పాత నియమావళి ప్రకారం మౌళిక వసతులు అభివృద్ధికి సంబంధించిన ఎలాంటి నిర్మాణం చేపట్టాలన్నా అక్కడ నివసిస్తున్న ఆదివాసుల అంగీకారం తప్పనిసరి. అటవీ భూములను ప్రభుత్వాలు ఏక పక్షంగా ఏ అవసరం

పేరుతోనైనా వాడుకోకూడదు. ఈ నిబంధనలను ఎత్తివేసి అడవులను గుండు గుత్తగా కార్పొరేటు శక్తులకు ధారాదత్తం చేయడమే ప్రభుత్వ ఉద్దేశ్యం.

### టీఆర్ఎస్ ప్రభుత్వం పోడు సాగుదారులకు పట్టాలివ్వడంలో జాప్యం ఎందుకు జరుగుతుంది

ముఖ్యమంత్రి కేసీఆర్ పోడు సాగుదారులకు పట్టాలిస్తానని 10 జూలై 2019న అసెంబ్లీలో ప్రకటించాడు. 3.5 లక్షల దరకాస్తుల ప్రకారం 13 లక్షల ఎకరాలకు పైగా భూములకు పట్టాలివ్వాలి. నేటికీ ఎవరికి ఒక్క హక్కుపత్రం కూడా ఇవ్వలేదు. కానీ మూడు ఎకరాల భూమి 12 శాతం రిజర్వేషన్ల వలె ఈ వాగ్దానం (ఎన్నికల సందర్భంగా) గోదావరిలో కలిసిపోయింది. 2005 డిసెంబర్ 31 వరకు అటవీ భూములను సాగు చేసుకుంటున్న ఆదివాసులకు, 1930 నాటికి సాగులో ఉన్న ఆదివాసీయేతరులకి మాత్రమే భూమి హక్కు పట్టాలు ఇవ్వాలని చట్టం చెప్పింది. అయినప్పటికీ టీఆర్ఎస్ ప్రభుత్వం పట్టాలివ్వడంలో జాప్యం ఎందుకు జరుగుతుంది?

### స్వాధీనం చేసుకునే పనిలో అధికారులు

రాష్ట్రంలో కోల్పోయిన అడవిని "హరిత తెలంగాణ"లో భాగంగా తిరిగి స్వాధీనం చేసుకునే ప్రక్రియ సాగుతుంది. ఏటేటా కొంత భూమిని లక్ష్యంగా పెట్టుకొని స్వాధీనం చేసుకుంటున్నారు. ప్రతి సంవత్సరం వానాకాలం ఆరంభంలోనే విత్తనాలు వేసేందుకు ఆదివాసులు, రైతులు సిద్ధమవుతుంటే అటవీ అధికారులు మొక్కలు నాటేందుకు సన్నథం అవుతున్నారు. ఈ క్రమంలోనే గ్రామీణ అటవీ ప్రాంతంలో ఉద్రిక్త వాతావరణం ఏర్పడుతుంది.

### నిత్యం ఘర్షణ వాతావరణం

పోడు సాగుదారులకు, అటవీశాఖ సిబ్బంది మధ్య నిత్య ఘర్షణ వాతావరణం జరుగుతుంది. పంట చేన్లను అధికారులు ధ్వంసం చేస్తున్నారు. మొక్కలు నాటుతున్నారు. ప్రజలు వాటిని పీకేస్తున్నారు. ఆదివాసీ ప్రజలకు, అటవీ అధికారులకు ఘర్షణ జరుగుతుంది. అడవుల అభివృద్ధి కోసం ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు వస్తుండడంతో క్రింది స్థాయి అధికారులు పోడుసాగుపై ఆంక్షలు విధిస్తున్నారు. అటవీ ప్రాంత ట్రాక్టర్ల యజమానులను దున్నకుండా నోటీసులు ఇవ్వడం, కేసుల నమోదు చేయడం, అరెస్టు చేసి కేసులు పెట్టి జైలుకు పంపడం చేస్తున్నారు. సాగు చేస్తున్న భూముల్లో కందకాలు తవ్వడం తవ్వి సరిహద్దులు నిర్ణయించడం, అడవిలోకి వెళ్లెందుకు ఆంక్షలు విధించడం జరుగుతున్నాయి. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఈ ఏడాది పోడు సాగుదారులపై 69 కేసులు నమోదు కాగా కొత్తగా 60 హెక్టార్ల భూమి ఆక్రమణకు గురైంది. ఒక అటవీ రెవెన్యూ అధికారులు మధ్య స్పష్టమైన హద్దులు లేకపోవడంతో అనేక సమస్యలు జటిలం అవుతున్నాయి. ఉదాహరణకు పరిశీలిస్తే కొమురం భీం జిల్లా (అసీఫాబాద్) పెంచికల్ పేట మండలం కొండపల్లిలో ఆదివాసీ, ఆదివాసీ యేతరుల పరిధిలో 2 వేల ఎకరాలు అటవీ భూములు సాగు చేసుకుంటున్నారు. ఆదివాసుల్లో 200 మంది ఇందులో 50 మందికి మాత్రమే హక్కు పట్టాలు ఉన్నాయి. మిగతా వారికి హక్కు పత్రాలు లేవు. 200 ఎకరాలకు మాత్రమే ఆదివాసులకి పట్టాలున్నాయి. ఈ విధంగా మిగతా భూములకు పట్టాల విషయంలో ప్రజలకు, అటవీ అధికారులకు మధ్య నిత్యం ఘర్షణ జరుగుతుంది. గత సంవత్సరం గ్రామంలో ఘర్షణ జరిగి ఉద్రిక్త పరిస్థితి ఏర్పడింది. ఇలా పోడుభూములు స్వాధీనం ప్రక్రియ నిత్యం ఘర్షణకు దారి తీస్తున్నది.

### ఆదివాసీకి అడవి మిగిలేది రాజ్యాధికారంతోనే

సమాజంలో సొంత ఆస్తి ప్రాతిపదికపై ఏర్పడ్డ "నాగరిక" రాజ్యాలన్నీ అడవిపైన, ఆదివాసులపైనా దండయాత్ర చేసినవే చేస్తున్నవే. వీటికి వ్యతిరేకంగా ఆదివాసుల ప్రతిస్పందనే తిరుగుబాట్లు వచ్చాయి. రాంజీగోండు, కోమురం భీం లాంటి వాళ్లు బ్రిటీష్, నిజాం కాలంలో ఎన్నో తిరుగుబాట్లు జరిగాయి. వీటి మూలంగా ఎన్నో చట్టాలు వచ్చాయి. ఎన్ని చట్టాలు ఉన్నా బహుళ జాతి సంస్థలకు అనుమతించి దేశ పాలకవర్గాలు సహజవనరులను, ఖనిజ సంపదలను కొల్లగొడుతున్నారు. ఈ కంపెనీల రక్షణ కోసం కార్పెట్ సెక్యూరిటీ క్యాంపులను ఏర్పరుచుతున్నారు. నరమేధం సృష్టిస్తున్నారు.

తెలంగాణ ప్రాంతంలో సింగరేణి ఓపెన్‌కాస్టులు, టైగర్ జోన్ ప్రాజెక్టులు, భారీ నీటి ప్రాజెక్టులు, మైనింగ్ గనులు, యురేనియం, ప్రాజెక్టు, ఇసుకతవ్వకాలు, హరితహారం చేపట్టి ఆదివాసులను నిర్వాసితులను చేస్తున్నారు. ఆదివాసీ చట్టాలకు విరుద్ధంగా ఏజెన్సీలోకి ఆదివాసేతరుల వలసలను ప్రోత్సహించి ఆదివాసులు తమ తరతరాల జల్-జంగల్-జమీన్‌ను, అధికారాన్ని కోల్పోయేలా చేస్తున్నారు. 1/70 చట్టానికి విరుద్ధంగా ఆదివాసుల భూమి ఆక్రమణకు గురవుతున్నది. వారి రాజకీయ అధికారాలను కూడా ఆదివాసేతరులే శాసిస్తున్నారు. భూములపై, ఇతర వనరులపై అధికారం ఆదివాసీ గ్రామసభకు కాకుండా గ్రామ పంచాయితీ వ్యవస్థకు మారింది. అభివృద్ధి ముసుగులో అడవిని ధ్వంసం చేసి ఆదివాసులను తరిమివేసి, వనరులను విచ్చల విడిగా లూటీ చేసే సామ్రాజ్యవాదుల అనుకూల ప్రకృతి నమూనాలను అమలు జరిపారు. ఫలితంగా అడవి, ఆదివాసుల జీవితాలు దిగజారాయి. వివిధ పాలక వర్గాల ఆధ్వర్యంలో నెలకొంటున్న దోపిడి ప్రభుత్వాలన్నీ అడవిని చెరబట్టినవే. ఈ వరుసలో పోడు భూముల సాగుదారులకు పట్టాలివ్వకపోవడం. పట్టాదారులను సైతం వారి మాతృభూముల నుంచి తరిమివేయడం జరుగుతుంది. ఈ కుట్రలో భాగమే కేసీఆర్ ఒక సందర్భంలో అడవి ఆదివాసులది కాదు అని ప్రకటించారు.

నేడు అడవి ప్రాంతాలలో ఆదివాసీలు మైనార్టీ వారు అయ్యారు. అడవికి ఆదివాసీ పరాయివాడయ్యాడు. అడవిలో స్థిరపడిన వలస భూస్వాముల వద్ద కూలీలుగా, పాలేర్లుగా, జీతగాళ్లగా మార్చబడ్డారు. భాజపా నేతృత్వంలో బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిస్టు కేంద్ర ప్రభుత్వ హిందుత్వ ఎజెండాలో భాగమే. రాష్ట్రంలో టీఆర్ఎస్ ప్రభుత్వం హరితహారం పేరుతో కొనసాగిస్తున్న అటవీ భూముల ఆక్రమణకు వ్యతిరేకంగా ఆదివాసులు మరింత చైతన్యవంతంగా సంఘటితం కావాలి. మిలిటెంట్‌గా పోరాడాలి. సమస్త అటవీ సంపదపై సర్వాధికారాలు ఆదివాసుల చేతిలో రాజ్యాధికారం ఉన్నప్పుడే సాధ్యమవుతుంది. అందుకు తెగించి పోరాడాలి.

# సిరులు పండే సింగరేణిని చీకటిలోకి నెడుతున్న పాలక వర్గాలు

కేసీఆర్ తెలంగాణ ఉద్యమ కాలంలో ప్రత్యేక తెలంగాణ వస్తే దళితుడే ముఖ్యమంత్రి అనే నినాదంతో మొదలైన అబద్దాల పరంపర సింగరేణి కార్మికుల వరకు కొనసాగించాడు. తెలంగాణ అభివృద్ధి అంటే తన కుటుంబ అభివృద్దే అని పరోక్షంగా తెలంగాణ ప్రజలకు తెలియజేస్తూ దొర పాలనను తెలంగాణలో అమలు చేస్తున్నాడు.

తెలంగాణ ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగ చేసుకుని మోసపు మాటలతో లేనిపోని భావోద్వేగాలను రెచ్చగొట్టి తన పబ్బం గడుపుకుంటూ ఇచ్చిన హామీలను తుంగలో తొక్కడంలో ముందున్నాడు. నీళ్ళు, నిధులు, నియామకాలపై ఎవరు ప్రశ్నించినా వారిపై కేసులు పెడుతూ నియంత పాలనను అమలు చేస్తున్నాడు. హత్యా రాజకీయాలకు సైతం వెనుకాడడం లేదంటే ఎవరి ప్రయోజనాల కోసం పాలన చేస్తున్నాడో అర్థం చేసుకోవచ్చు.



దేశానికి వెలుగునిచ్చే నల్ల బంగారాన్ని భూగర్భంలో నుండి వెలికి తీస్తున్న బొగ్గుగని కార్మికుల జీవితాలను చీకటిలోకి నెడుతున్నాయి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు. సింగరేణి బొగ్గుగని కార్మికుల నివాసాలకు కావలసిన ఏర్పాట్లు, చదువుకున్న వారి పిల్లలకు ఉద్యోగ అవకాశాలు కల్పించకపోవడం, సరైన వైద్యసహాయం అందించకపోవడం ఇలా అనేక విధాలుగా కార్మికులను ఆదుకోవాల్సిన ప్రభుత్వాలు కార్మికులను అనేక ఇబ్బందులకు గురి చేస్తూ మాటల గారడీలతో మోసం చేస్తున్నారు.

2018 శ్రీరాంపూర్ బహిరంగ సభలో కేసీఆర్ సింగరేణిలో ఒక్క ఉద్యోగం కూడా తగ్గనివ్వనని హామీ ఇచ్చి, ఇచ్చిన మాటను నిలబెట్టుకోకపోగా ఉన్న ఉద్యోగాలు తొలగిస్తూ సింగరేణిపై పెత్తనం కొనసాగిస్తున్నాడు.

2014లో సింగరేణి కార్మికుల సంఖ్య 65 వేలు ఉండగా 2020లో 44 వేలు అంటే తెలంగాణ వచ్చిన తర్వాత (ఆరు సంవత్సరాలలో 21 వేల మంది కార్మికులను తగ్గించారు) సింగరేణిని అభివృద్ధి చేస్తానని ప్రగల్భాలు పలికిన కేసీఆర్ కార్మికులను తగ్గించి మోసం చేశాడు. తెలంగాణ కోసం పోరాడిన వారి వయస్సు పెరుగుతుండటంతో ఉద్యోగాల వయో పరిమితిని 35 నుంచి 40 ఏళ్ళకు పెంచుతామని అసెంబ్లీ వేదికగా మాట్లాడిన కేసీఆర్ దాని అమలును పట్టించుకోలేదు.

సింగరేణి యాజమాన్యం, రాష్ట్ర ప్రభుత్వం 7 వేల ఉద్యోగాలు ఇచ్చామని చెబుతున్నా, అందులో కారుణ్య నియామకాల పేర భర్తీ అయినవి 5 వేలు ఉన్నాయి. మిగితా రెండు వేలు మాత్రమే సింగరేణి యాజమాన్యం తన అవసరాల కోసం భర్తీ చేసింది. (ఆరు సంవత్సరాలలో) కారుణ్య నియామకాలను కూడా మెడికల్ అన్‌ఫిట్ పేరు మీద అధికార యూనియన్ నాయకులకు కాసులు పండించాయి. వీఆర్ఎస్ డిపెండెంట్ల ఆశలు అడిఆశలయ్యాయి.

సుమారు 30 వేల మంది కార్మికులు రిటైర్ అయితే భర్తీ చేసింది మాత్రం 7 వేలు. తెలంగాణ వస్తే ఉద్యోగాల జాతర జరుగుతుందని, ఉపాధి మార్గాలు ఊటల్లా పెరుగుతాయని ఆశించిన నిరుద్యోగుల ఆశలపై నీళ్ళు చల్లాడు. ప్రత్యేక తెలంగాణలో కేసీఆర్ ఉద్యోగ జాతరను తన కుటుంబానికే పరిమితం చేసి తెలంగాణలో కుటుంబ పాలనకు తెర తీశాడు.

సింగరేణిలో 20 శాతం ఉత్పత్తి పెరిగినా కార్మికుల శాతం మాత్రం ఏరోజుకారోజు తరిగిపోతుంది. 49 శాతం వాటా కలిగిన కేంద్ర ప్రభుత్వం, సంస్థ మంచి చెడులేవి పట్టించుకోవడం లేదు, తన నుండి విడుదల చేయాల్సిన ఆర్థిక మద్దతు ఇవ్వడం లేదు. సింగరేణి బొగ్గు ఉత్పత్తిపై వస్తున్న లాభాలను వేల కోట్లు పంచుకుంటున్న ప్రభుత్వాలు సంస్థ బాధ్యతను మరచిపోవడం వెనక అత్యంత దుష్ట పథకం వుంది. లాభాలు కురిపిస్తున్న సింగరేణి బొగ్గు బావులను ప్రైవేటీకరణ చేయడానికి జరుగుతున్న కుట్రలో భాగం.

### 13 దశాబ్దాల మహోన్నత చరిత్ర కల్గిన సింగరేణి

భద్రాచల రామున్ని సందర్శించడానికి వెళుతున్న భక్తులకు మార్గం మధ్యలో వంటకోసం పొయ్యి రాళ్ళను ఏర్పాటు చేసుకోగా అవి మండటంతో తొలిసారిగా ఈ ప్రాంతం వెలుగులోకి వచ్చింది. ఈ విషయం తెలుసుకున్న బ్రిటీష్ ప్రభుత్వం డాక్టర్ విలియంకింగ్ అనే జియాలజిస్టును ఇల్లెందుకు పరిశోధనలు జరపడానికి పంపించింది. 1871లో బొగ్గు నిల్వలు ఉన్నట్లు కనుగొన్నారు. 1886లో ఇంగ్లాండుకు

చెందిన ది హైదరాబాద్ డెక్కన్ కంపనీ లిమిటెడ్ 1886లో బొగ్గు తవ్వకాల హక్కులను పొంది, 1889లో సింగరేణి వద్ద తొలి బొగ్గు త్రవ్వకాలను ప్రారంభించింది. అప్పటి నుండి 1920 వరకూ హైదరాబాద్ డెక్కన్ కంపనీ పేరుతోనే బొగ్గు తవ్వకాలు జరిగాయి. అనంతరం హైదరాబాద్ కంపనీ చట్టాల అమలును అనుసరించి 1920లో ది సింగరేణి కాలరీస్ కంపనీ లిమిటెడ్‌ను స్థాపించారు. ఆ రోజును సింగరేణి ఆవిర్భావ దినోత్సవంగా నిర్వహిస్తోంది. కంపెనీ 1945లో దేశంలో తొలి ప్రభుత్వరంగ సంస్థగా గుర్తింపు పొందింది. 1960లో కేంద్ర ప్రభుత్వం భాగస్వామిగా మారగా నాటి నుండి నేటి వరకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉమ్మడి సంస్థగా కొనసాగుతుంది. 1889లో ఇల్లెందు ఏరియాలో తవ్వకాలు జరిపిన కంపెనీ తదుపరి 39 సంవత్సరాల తరువాత 1928లో బెల్లంపల్లిలో గనులు ప్రారంభించింది. మరో 9 సంవత్సరాల తరువాత 1937లో కొత్తగూడెంలో బొగ్గు గనులను తెరిచింది. అనంతరం స్వాతంత్ర్యం తరువాత 1961లో మందమర్రి, రామగుండంలోను బొగ్గు గనులు ప్రారంభించింది. 14 సంవత్సరాల తర్వాత 1975లో శ్రీరాంపూర్, మణుగూర్ ఏరియాల్లో బొగ్గు గనులకు శ్రీకారం చుట్టింది. 1991లో భూపాలపల్లి ఏరియాలో ప్రారంభించింది. అనాటి నుండి నిరంతరాయంగా జాతికి నల్ల బంగారాన్ని సింగరేణి సంస్థ అందిస్తోంది. ఈ సంవత్సరానికి సంస్థ ఏర్పడి 131 ఏళ్లు పూర్తయ్యాయి. దేశాభివృద్ధిలో సింగరేణి కీలక పాత్ర పోషిస్తూ, థర్మల్ విద్యుత్ కేంద్రాలు, స్టీలు, సిమెంట్..... తదితర పరిశ్రమలకు బొగ్గును సరఫరా చేస్తుంది. జైపూర్ వద్ద 1200 మెగావాట్ల థర్మల్ విద్యుత్ కేంద్రం ద్వారా ఉత్పత్తి చేస్తుంది.

1920 డిసెంబర్ 23న సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్‌గా ఆవిర్భవించింది. గోదావరి, ప్రాణహిత నది పరివాహక ప్రాంతాల్లోని భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, భూపాల్‌పలి, పెద్దపల్లి, మంచిర్యాల, కొమురం భీం జిల్లాల్లో విస్తరించి బొగ్గు ఉత్పత్తి చేస్తుంది. ఈ ఆరు జిల్లాల్లో 11,395 మిలియన్ టన్నుల బొగ్గు నిల్వలు ఉండగా ఇప్పటి వరకు 1,543 మిలియన్ టన్నుల బొగ్గును తవ్వి తీశారు. 1960 నుండి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉమ్మడి భాగస్వామ్యంతో సింగరేణి కంపెనీ నడుస్తున్నది. సింగరేణిలో మొత్తం 46 గనులు ఉండగా వాటిలో 26 భూగర్భ గనులు, 20 ఉపరితల గనులు ఉన్నాయి. సింగరేణిలో ప్రస్తుతం 44,469 మంది పని చేస్తుండగా వారిలో కార్మికుల సంఖ్య 42,000 మంది కాగా 2,469 మంది అధికారులున్నారు. (2019-20) సంవత్సరంలో కార్మికులు 640 లక్షల టన్నుల బొగ్గును ఉత్పత్తి చేశారు. ఈ బొగ్గును ప్రధానంగా థర్మల్ విద్యుత్ కేంద్రాలు, సిమెంట్ ఫ్యాక్టరీలు, స్పాంజ్ఐరన్, హెవీ వాటర్ ప్లాంట్, శ్రామిక్స్, ఫార్మా, ఆగ్రో తదితర రెండు వేల పరిశ్రమలకు బొగ్గును రవాణా చేస్తున్నారు. సింగరేణి కాలరీస్ ఉత్పత్తి చేస్తున్న బొగ్గులో ఎక్కువ శాతం తెలంగాణ రాష్ట్రంలోని థర్మల్ విద్యుత్ కేంద్రాలకు సరఫరా చేస్తుంది. అంతే కాకా సింగరేణి ఉత్పత్తి చేసే బొగ్గు ఇతర రాష్ట్రాలకు కూడా సరఫర అవుతూ ఆయా రాష్ట్రాల ప్రగతికి దోహద పడుతుంది.

**పన్నుల రూపేణా భారీ చెల్లింపు:**

సింగరేణి సంస్థ 2014 నుంచి 2020 వరకు రాష్ట్రానికి రూ.4,34,840 కోట్లు, కేంద్రానికి రూ. 16,36,248 కోట్లు రాయాల్టి ఇతర పన్నుల రూపంలో చెల్లించింది. ఇందులో సెంట్రల్ ట్యాక్స్ కింద రూ.480 కోట్లు, స్టేట్ జీఎస్టీ కింద రూ.342 కోట్లు చెల్లించింది. స్టేట్ గవర్నమెంట్‌కి డివిడెంట్ కింద 5 సంవత్సరాలలో రూ.4,26,165 కోట్లు చెల్లించారు. ఈ ఏడాది సింగరేణి సంస్థ 50 వేల కోట్లు అమ్మకాల లక్ష్యంగా బొగ్గు రవాణాని వివిధ సంస్థలకు కొనసాగిస్తుంది.

ప్రస్తుతం 11 ఏరియాలలో వివిధ రకాల ఆధునిక టెక్నాలజీతో బొగ్గును ఉత్పత్తి చేస్తోంది. 2017-2018 నాటికి సింగరేణిలో 48 గనులుండగా వీటిలో 28 భూగర్భ, 20 ఓపెన్ కాస్టుల నుండి బొగ్గు ఉత్పత్తి కొనసాగుతుంది. అత్యాధునిక టెక్నాలజీని తొలి సారిగా అమలు చేసిన కంపెనీగా సింగరేణికి పేరు వుంది. 1948లో జాయ్ లోడర్ షటిల్ కార్లను ప్రవేశపెట్టి యాంత్రీకరణకు శ్రీకారం చుట్టింది. తట్టా చమ్మాస్ విధానాన్ని తొలగించి దీని స్థానంలో సైడ్ డిస్చార్డ్ లోడర్ హెూల్ లోడ్ దంపర్‌లను కంపెనీ ప్రవేశపెట్టి ఉత్పత్తి పెంచడమే కాక ఫేస్‌లో జరిగే ప్రమాదాలను తగ్గించగలిగింది. దేశంలోనే అతి పెద్ద లాంగ్‌వాల్ మైనింగ్ యంత్ర విభాగాన్ని రామగుండం-3 ఏరియాలో అడ్రియాల లాంగ్‌వాల్ గనిలో ఏర్పాటు చేసింది. సింగరేణి సంస్థ యేటా 620 లక్షల టన్నులకు పైగా బొగ్గు ఉత్పత్తి చేస్తుంది.

**సింగరేణి విస్తరణపై కరోనా కాటు:**

కరోనా ప్రభావం సింగరేణిపైన పడింది. 20 మందికి పైగా కార్మికులు వారి కుటుంబ సభ్యులు కరోనా బారిన పడి మృతి చెందగా పలువురు వ్యాధికి గురయ్యారు. కేంద్ర ప్రభుత్వం కొత్త బొగ్గు బ్లాకులను ప్రైవేటీకరణ చేయడానికి తీసుకున్న నిర్ణయంతో బొగ్గు గనుల విస్తరణ సింగరేణిలో ప్రమాదంలో పడింది. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో సింగరేణి కూడా ప్రైవేటు సంస్థల మాదిరిగానే వేలంలో పాల్గొనాల్సిన దుస్థితి ఏర్పడింది. సింగరేణి బొగ్గు బ్లాకుల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రెండుసార్లు కార్మికులు సమ్మె చేసినప్పటికీ ఎలాంటి ప్రయోజనం లేకుండా పోయింది. ఉద్యమ సందర్భంలో ఓపెన్‌కాస్టులతో వట్టిపోతోందని, రాష్ట్రం సిద్ధిస్తే కుర్చి వేసుకుని కూర్చొని ఓపెన్ కాస్టులను మూసేస్తానని చెప్పిన కేసీఆర్ ఆ మాటలను నిబెట్టుకోలేకపోగా ఓపెన్‌కాస్టు గనుల్లో 60 శాతం మట్టితీసే పనిని కాంట్రాక్టర్లకు అప్పగించాడు. బొగ్గు గనుల్లోనూ ప్రైవేటు వ్యక్తులే పనులు నిర్వహిస్తున్నారు. మెడికల్ ఇన్వాలిడేషన్ ద్వారా ఎంప్లాయిమెంట్ మినహా రిక్రూట్‌మెంట్ జరగడం లేదు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు డివిడెంట్‌లు, పన్నులు రాయితీల రూపేణా 6 వేల కోట్లకుపైగా లాభాలు పొందుతున్నప్పటికీ రెండు దశాబ్దాలుగా బడ్జెట్‌లో కేటాయింపులు లేవు. 2 వేల కోట్లకుపైగా డి.ఎమ్.ఎఫ్.టీ నిధులను సింగరేణి విస్తరణ ఉన్న జిల్లాల్లో అభివృద్ధి

కోసం కేటాయిచాల్సి వుంది. కానీ ఇప్పటి వరకు కేటాయించ లేదు. ఇప్పటి వరకు కేటాయించ కుండా సింగరేణి కార్మికుల జీవితాలతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెలగాటమాడుతున్నాయి.

**పాలకుల కుట్రలు**

కార్మికులు భూమి పొరలలో దాగి వున్న సింగరేణి బొగ్గు గనుల నుండి నల్ల బంగారం వెలికితీసి దేశ ప్రగతికి దోహదపడుతూ సిరులు కురిపిస్తున్న సింగరేణి కార్మికుల జీవితాలను పాలకులు చీకటిలోకి నెడుతున్నారు. నిరంకుశ దళారీ బడా పెట్టుబడిదారుల ఆస్తులు పెంచడానికి బ్రాహ్మణీయ హిందూత్వ మోడీ ప్రభుత్వం కార్మికులు సమరశీల పోరాటాలు చేసి సాధించుకున్న హక్కులను కాలరాచి కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు కోడ్‌లుగా మార్చి ప్రైవేటీకరణకు అనుకూలంగా చట్టాలను చేస్తూ లక్షల కోట్ల ఆదాయాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు పంచుతూ సిరులు కురిపిస్తున్న సింగరేణిని ప్రైవేటీకరించడానికి పాలకులు కుట్ర చేస్తున్నారు.

బ్రాహ్మణీయ హిందూత్వ మోడీ ప్రభుత్వం "ఏక్ భారత్-శ్రేష్ఠ్ భారత్" పేరుతో దేశ ప్రజలను మోసం చేస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరిస్తూ లక్షలాది కార్మిక ఉద్యోగులను తొలగించి వాళ్ల కుటుంబాలను రోడ్డుపాలు చేశాడు. ప్రభుత్వ రంగ సంస్థలైన బొగ్గు పరిశ్రమ, కోల్ ఇండియా, సింగరేణిపై కన్నేసిన మోడీ ప్రభుత్వం కోల్ ఇండియా వాటాలను విక్రయించి నాలుగు సింగరేణి బొగ్గు బ్లాకులను ప్రైవేటీకరించడమంటే సింగరేణిని 100 సంవత్సరాలు వెనక్కి తీసుకువెళ్లడమే అవుతుంది. ఎన్నో పోరాటాలు, త్యాగాలతో ప్రైవేటు నుండి ప్రభుత్వ రంగంగా ఉద్భవించి పర్మినెంట్ హక్కులను, ఉద్యోగ భద్రత, వేతన పెరుగుదలను సాధించుకుని, అరకొరగా జీవితాలను కొనసాగిస్తున్న కార్మికులను మరో సారి భద్రత లేని భవిష్యత్‌లోకి నెట్టేస్తుంది. సింగరేణి అధికారులు కాంట్రాక్ట్ లేబర్ విధానాన్ని ప్రోత్సహిస్తూ కాంట్రాక్టర్‌లతో కుమ్మక్కై సింగరేణి సంస్థలను నిర్వీర్యం చేస్తు కోట్లాది రూపాయలను దోచుకుని ఆస్తులను పెంచుకునే ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రత్యేక తెలంగాణ వస్తే సింగరేణినికి బంగారు భవిష్యత్ వుంటుందని భావించిన కార్మికులను వారి కుటుంబాలకు హామీలు ఇచ్చిన కేసీఆర్ అధికారంలోకి రాగానే కేంద్రంతో కుమ్మక్కై కాంట్రాక్ట్ లేబర్ పద్ధని కొన్నసాగిస్తూ సింగరేణిపై, కార్మికులపై, కపట ప్రేమ నటిస్తున్నాడు. కార్మికులు తాము పోరాడి సాధించుకున్న హక్కుల కోసం, ఉద్యోగ భద్రత కోసం, తమ భవిష్యత్ కోసం కార్మికులు, అన్ని సెక్షన్ల ప్రజలు న్యాయమైన తమ డిమాండ్లకోసం మోసపూరిత ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా పోరాడుతూ వాటిని పోరాట బాటలో సాధించుకుందాం.

## ఓపెన్‌కాస్టులతో గ్రామాలు కనుమరుగు

దేశానికి వెలుగులు పంచే క్రమంలో వన్నే కోల్పోయిన ప్రాంతమది. బొగ్గుల్లో పెరిగి బొగ్గుల్లో కలిసి కళకళలాడిన గ్రామాలు కనుమరుగయ్యాయి. కాంతికి మూలమైన బొగ్గును వెలికితీసిన గనులవి. ఉదయించిన సూర్యున్ని సవాల్ చేస్తూ తట్టా, చెమ్మాస్‌తో గనుల్లోకి గర్వంగా కార్మికులు తిరిగిన వీధులవి, నిగనిగలాడే నల్ల బంగారం నిల్వలున్న విలువైన పరిసరాలవి... సమూహాలు ఎన్ని ఉన్నా అందరిదీ ఒకే కుటుంబం అదే సింగరేణి తల్లి వారసత్వం. కానీ కాలచక్రం గిర్రున తిరిగేకొద్ది అక్కడి చీకటి సుర్యుల్లో ఆందోళన మొదలయ్యింది. ఆవాసాలన్ని ఉపరితల గనులతో మనుగడ ప్రశ్నార్థకం అయ్యింది. ఒకప్పుడు జనంతో కళకళలాడిన కొత్తగూడెంలో నేడు పిచ్చి మొక్కలు, మట్టి దిబ్బల మధ్య వెలవెలబోగ 7,8,9,10,11 ఇంక్లైన్‌లు మాత్రం గౌతం గని-ఓసిగా అవతరించింది. ఈ పరిసరాల్లోని కుటుంబాలు చెల్లాచెదురు అయ్యాయి. ఏ గ్రామం ఎక్కడ వుందో తెలియని పరిస్థితి. సాధారణంగా భూకంపాలు, అగ్ని పర్వతాలు, వరదలతో గ్రామాలు కనుమరుగు అవుతాయి. కానీ కొత్తగూడెం ఏరియాలో ఓపన్‌కాస్టు గనులతో గ్రామాలు భూస్థాపితం అయ్యాయి. ఒకపుడు 7 ఇంక్లైన్ కొత్తగూడెం మండలంలో అతిపెద్ద పంచాయితీగా ఎక్కువ ఆదాయం కలిగిన గ్రామంగా వుండేది. సమీప గ్రామమైన చంద్రకుంట, ఆనంద ఖనీ దీనిలో భాగంగా ఉంటూ జిల్లా పరిషత్ హైస్కూల్, ప్రాథమిక ఉన్నత పాఠశాల, హాస్పిటల్, మార్కెట్, బస్టాపిలు, దేవాలయాలతో కళకళలాడిన గ్రామాలు పూర్తిగా కనుమరుగయ్యాయి. ఇక్కడ 340 కుటుంబాలు ఉండేవి. ఒకప్పుడు పెద్ద పంచాయితిగా వున్న గ్రామం నేడు అతి చిన్న పంచాయితిగా కుంచించుకు పోయింది. ఉపాధి మార్గం చూపించినా జనావాసాలను మింగేసింది. గనుల విస్తరణ పేరుతో కొత్తగూడెం ప్రాంతంలో ఏళ్లుగా విస్తరించి ఉన్న గ్రామాలు కనుమరుగయ్యాయి.

160 సింగరేణి క్వార్టర్స్ ఇతర కుటుంబాలు 200 మంది ఉన్న విజయవాడ వేళ్లే దారిలో జాతీయ రహదారి పక్కన ఆనంద ఖని కనిపిస్తుంది. ఇక్కడ వున్న పాఠశాల ప్రస్తుతం గౌతంపూర్‌కు వెళ్లి చివరకు పాత కొత్తగూడెంలోని ఇంగ్లీషు మీడియం పాఠశాలగా మారింది. గౌతం ఖని ఓసి బ్లాస్టింగ్ వల్ల గృహాలు దెబ్బతినే అవకాశం వున్నందున ఇక్కడి వాసులు రుద్రంపూర్, గౌతంపూర్, 3 ఇంక్లైన్ ప్రాంతాలకు వలస వెళ్లారు. ఈ ప్రాంతంలో స్థిర నివాసం ఏర్పాటు చేసుకున్న వారికి ఇంత వరకు సింగరేణి యాజమాన్యం నష్టపరిహారం ఇవ్వలేదు. పెనగడప ప్రాంతంలోని భూమిని కోల్పోయిన గిరిజనేతరులకు నష్టపరిహారం ఇప్పటి వరకు అందలేదు.

# బ్రాహ్మణీయ హిందుత్వ మతోన్మాద దురహంకారం

అతిపెద్ద రాజ్యాంగం కలిగిన భారతదేశాన్ని పరిపాలిస్తున్నది. ఆలోచనలకు, ఆచరణకు బద్ధ శత్రువులైన మనువు, కౌటిల్యుని వారసులే. ఈ నాటికి రాజ్యాంగాన్ని ఆదర్శంగా స్వీకరించలేని వీళ్ళు ఈ దేశాన్ని పరిపాలిస్తుండటం ఈ దేశ సబ్బండ వర్గాల ప్రజలకు పట్టిన దౌర్భాగ్యస్థితి.

1932 (89 ఏళ్ళ) నుంచి భద్రకాళి గుడి ప్రక్కన నివసిస్తున్న దళితుల పరిస్థితిని క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే అర్థమవుతుంది. శ్రమ జీవన వారసత్వ సంస్కృతి చరిత్ర గల మాదిగల స్వేచ్ఛా, సమానత్వానికి బద్ధ శత్రువులైన బ్రాహ్మణీయ పురోహిత వర్గం. 250 కుటుంబాల మాదిగలను నిత్యం అవమానాలకు గురి చేసి, హింసించి గుడిసెలను చెదరగొట్టి నిలువనీడ లేకుండా నిర్వాసితులను చేశారు. వాళ్లు ఎక్కడ వున్నారో, ఎలా వున్నారో? మనువు ధర్మ శాస్త్రాల సూత్రాలకు కనుమరుగైనారు.

ప్రస్తుతం వున్న 30 మాదిగల కుటుంబాలను గుడి పక్కన ఉండనివ్వకుండా ఈ ప్రాంతం నుంచి వెళ్లగొట్టడమే అర్చకుల ప్రధాన లక్ష్యంగా చేసుకుని వెంట పడి వేధించి తరిమికొట్టారు.

వేల సంవత్సరాలుగా ఈ వర్ణ, కుల వ్యవస్థలో సొంత ఆస్తిహక్కు నిరాకరించబడిన విధానానికి వ్యతిరేకంగా మాదిగలు, గుడి ప్రక్కన కొండలను లీజుకు తీసుకుని రాళ్ళను పగులగొట్టి శ్రమ జీవన విధాన సంస్కృతిని ప్రతిబింబించే సమిష్టి ఆలోచనలను కలిగి ఉండటం సహించలేని పురోహిత వర్గం, వీళ్లను వెళ్లగొట్టి ఈ ప్రాంతాన్ని దక్కించుకోవాలని నిర్ణయించుకున్నారు.

అందుకే బ్రాహ్మణిజం, కేపిటలిజం ఈ రెండూ "పీడితులకు అగర్భ శత్రువులు" అని అంబెద్కర్ అన్నారు.

ఈ దేశ పాలనలో బ్రాహ్మణీయ భావజాల దోపిడీ వర్గాలు సృష్టించిన వ్యవస్థపై నమ్మకాన్ని, విశ్వాసాన్ని కల్పించడం కోసం అర్చకుడు భద్రకాళి శేషు తండ్రి గణపతి అయ్యగారు పూజారిగా 1956లో వచ్చారు. కానీ గుడిలోకి వెళ్లి పూజలు నిర్వహించడం, కొండను ఎక్కి దిగడం కూడా చాలా కష్టంగా ఉండేది. రోజు-రోజు అయ్యగారు అవస్త పడుతూ కింది నుంచి కొండపైకి వెళ్లడానికి దారి చేయమని గుడి పక్కన రాళ్ళను పగులగొట్టి బ్రతుకుతున్న మాదిగలను వేడుకోగా అయ్యగారు పడుతున్న బాధలను అర్థం చేసుకొని  కొండపైకి నడిచి వెళ్లేందుకు చిన్న చిన్న మెట్లను చెక్కారు. అవి నేటికి సాక్ష్యాలుగా నిలిచి వున్నాయి.

పెద్ద సంఖ్యలో గుడికి భక్తులు వచ్చి అర్చనలను చేయించుకుంటే డబ్బులు అధికంగా వస్తాయని ఆలోచించి మాదిగలకు మోసపూరతమైన మాటలు చెప్పి మీకు అమ్మవారి ఆశిస్సులు, దీవెనలు కలుగుతాయని చెప్పడంతో అక్కడి మాదిగలు కొండను పగలగొట్టి చదును చేశారు. ఆ క్రమంలో ఒకరి చేతులు, ఒకరు కాలు, మరొకరు కన్ను కోల్పోయినా వారి ప్రాణాలను పణంగా పెట్టి, శక్తినంతా కూడగట్టుకొని భద్రకాళి గుడికి 40 పీట్ల వెడల్పు దారిని రూపొందించారు.

ఏ ప్రతిఫలాన్ని ఆశించని మాదిగల శ్రమ వల్ల అమ్మవారిని దర్శించుకునే అవకాశం అనేక మంది భక్తులకు కల్పించారు. కానీ సాటి మానవులుగా సమస్థాయిలో గుర్తించ బడలేదు. ఈ కుల, వర్ణ వ్యవస్థలో ఎంతో అవమానాన్ని అనుభవిస్తూనే సాటి మానవులకు సహాయం చేసే శ్రమ జీవులుగా నిలిచారు.

బ్రాహ్మణీయ హిందూత్వ మతోన్మాదులకు మెట్లు చెక్కినప్పుడు, దారి రూపొందించినప్పుడు లేని అంటరానితనం, గుడి పక్కన నివసిస్తేనే వచ్చిందా?

ఎవరు వెలివేసినా, అంటరాని వారిగా చూసినా, మాదిగలు ఆత్మాభిమానాన్ని చంపుకోలేదు. వారి సమిష్టి శ్రమతో కొండలను తొలిచి నేలమట్టం చేశారు. దీనివల్ల పది ఎకరాల ఖాళీ స్థలం కూడా ఏర్పడింది. ఇలా మాదిగలు ఏర్పరచిన ఖాళీ స్థలంలో "లాల్ బహదూర్" ప్రైవేట్ కళాశాల యాజమాన్యం దౌర్జన్యంగా పోలీసులతో కొట్టించి బెదిరించి 6 ఎకరాల భూమిని అక్రమంగా ఆక్రమించారు. మళ్లీ ఆ భూముల్లో అడుగు పెట్టకుండా అడ్డు గోడను నిర్మించారు. ఈ దుర్మార్గాన్ని దౌర్జన్యాన్ని అధికారులకు పలుమార్లు మొరపెట్టుకున్నా కానీ ఫలితం లేదు.

ఈ బలమైన శక్తులను ఎదుర్కోవడానికి మాదిగలందరూ సంఘటితంగా పోరాట రూపాన్ని దాల్చి 1984లో "అంబేద్కర్ స్టోన్ కట్టర్స్ సంఘాన్ని" నిర్మించారు. ఎవరి శ్రమ ఫలితాలను వారు అనుభవించకుండా, విధిస్తున్న ఆంక్షలకు వ్యతిరేకంగా, పనికి, శ్రమకు వెనకాడే వర్గాల కుట్రల విధానాలకు వ్యతిరేకంగా 19 సంవత్సరాలు నిరంతరం ఇండ్ల స్థలాల కోసం పోరాడారు. దాని ఫలితంగా ప్రభుత్వ యంత్రాంగం దిగి వచ్చింది. రెవెన్యూ ఉన్నతాధికారులతో సర్వే నిర్వహించింది.

కొన్ని దశాబ్దాలుగా కొండలను పగల గొట్టినందుకు పది ఎకరాల భూమి చదునుగా ఏర్పడిందని కావున ఈ భూమిలో ఇండ్లు నిర్మించుకునే హక్కు మాదిగలకు ఉందని నివేదికలో తెలిపింది. లాల్ బహదూర్ ప్రైవేట్ కళాశాల ఆక్రమించిన 6 ఎకరాల భూమి వివాదస్పదంగా మారిందని దాన్ని వదిలేసి మిగిలిన 4 ఎకరాలలో

ఇండ్లను నిర్మించుకునేందుకు అనుకూలంగా ఉందని నివేదికలో వెల్లడించి 2003లో ప్రభుత్వం పూర్తి చట్టబద్ధమైన హక్కులను కల్పిస్తూ ఆదేశాలు జారీ చేశారు. కొన్ని దశాబ్దాలుగా మాదిగలు కొండలను పిండి చేసి 10 ఎకరాల ఖాళీ స్థలాన్ని ఏర్పాటు చేసుకుంటే లాల్‌బహదూర్ ప్రైవేట్ కళాశాల ఆక్రమించిన 6 ఎకరాల భూమిని కుట్ర పూరితంగా వివాదస్పదంగా మారిందని చెప్పి 4 ఎకరాల భూమికి మాత్రమే హక్కును కల్పించింది.

ఆ 4 ఎకరాల భూమిలో 155 మంది రాళ్లుకొట్టే దళిత కూలీలకు 80 గజాల చొప్పున ఇండ్ల స్థలాల పట్టాలు పంపిణీ చేసిన అనంతరం అక్కడ ఆ స్థలంలో మాదిగలు గుడిసెలు వేసుకుని నివసించసాగారు.

భద్రకాళి గుడి యాజమాన్యం మళ్లీ గుడిసెలను ధ్వంసం చేయడం మొదలు పెట్టింది. ఓట్ల అప్పుడే కనిపించే రాజకీయ నాయకులు ఏ ఒక్కరూ రాలేదు, పట్టించుకోలేదు. అయినా మాదిగలు అదరకుండా, బెదరకుండా, చెదరకుండా ఉన్నారు.

ఈ నేపథ్యంలో భద్రకాళీ గుడి యాజమాన్యం బ్రాహ్మణీయ రాజకీయ సూత్రాలను ఉపయోగించి, బ్రతికున్న వారి పేరు మీద నోటీసులు ఇవ్వకుండా చాకచక్యంగా ఐదు సంవత్సరాల క్రితమే చనిపోయిన జన్ను మరియమ్మ పేరు మీద మాత్రమే పట్టా రద్దు నోటీసు 13-10-2008న ఇచ్చినట్లుగా రెవెన్యూ ఆఫీస్ రికార్డుల్లో దాచేశారు.

తిరిగి 18 రోజులు గడిచిన తర్వాత 8-11-2008న కలెక్టర్ ద్వారా మూడు సంవత్సరాల గడువు లోపల ఇండ్లు నిర్ణయించుకోలేక పోయినందుకు ఆ మూడు ఎకరాల భూమిని భద్రకాళి గుడికి కేటాయించాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు.

13-11-2008న 5 రోజుల తర్వాత మండల తహసిల్దార్ పూర్తి యాజమాన్యం హక్కులను భద్రకాళి దేవస్థానానికి కల్పించారు. ఇదంతా 23 రోజులలోనే జరిగిపోయింది. బయటకు తెలియకుండా అధికారులు దాచేశారు.

ఈ విషయం 2012లో సమాచార హక్కు చట్టం ద్వారా మాత్రమే మాదిగలకు తెలిసింది తప్పా ఏ అధికారి కూడా ఈ విషయాన్ని వీరికి తెలియనివ్వలేదు. రద్దు పరుస్తున్నట్లుగా ఏ ఒక్కరికి నోటీసులు ఇవ్వనే లేదు.

అమాయక మాదిగల భూములను దోచుకున్నారు. ఆ 3 ఎకరాల భూమిని దేవాలయ పార్కింగ్ స్థలంగా మలుచుకున్నారు. ఇక్కడ బ్రాహ్మణీయ భావాజాలం అంతా కూడా మతపరమైన ఆచారాలతో మాదిగల సమైక్య జీవనాన్ని సాగించనీయకుండా చేశారు.

ఈ ప్రపంచంలోని సంపద, సుఖాలు అన్నీ తమకే కావాలని అనుకుని బ్రహ్మణ హిందూ మత వర్గాలు సృష్టించిన కుల వ్యవస్థలో తరతరాలుగా మాదిగలు ఆకలి, అనారోగ్యం, అజ్ఞానం, దారిద్ర్యం, వెట్టి చాకిరితో జీవితాలు చాలిస్తూ వస్తున్నారు. నిత్యం శ్రమను అమ్ముకునే కూలీలుగానే ఉండేలా బ్రాహ్మణీయ హిందూత్వ మతోన్మాదులు సమాజంలో అంటరాని వారిగా అస్థిరపరిచారు.

రాజ్యాంగం మాదిగలను రాష్ట్రపతి కుర్చీలో కూర్చుండ బెట్టినా, అర్చకులు మాత్రం ఎందుకు వెళ్లగొడుతున్నారు. ఆనాటి రాజ ధర్మమూ, ఈ నాటి పాలకుల ధర్మము ఒక్కటేనా? రాజ్యాంగం ఏర్పడి 75 సంవత్సరాలు గడుస్తున్నా మాదిగల స్థితి ఇంతేనా? గూడు చెదిరి నిర్వాసితులైన ఆ 250 కుటుంబాలు రాళ్లుగొట్టే మాదిగలు ఏరి... ఎక్కడ? ఇది రాజా ధర్మమా? రాజ్యాంగ ధర్మమా? గుడి పక్కన మాదిగలు ఉంటే నేరమా?

బ్రాహ్మణీయ హిందూత్వ మతోన్మాదం దళితులకు, ఆదివాసులకు, ముస్లింలకు, మత మైనారిటీలకే కాదు కార్మిక, రైతాంగ, మహిళ, విద్యార్థి, యువజన, మేధావులకు, దేశంలోని అట్టడుగు వర్గాల పేద ప్రజలందరికి బద్ధ శత్రువే. మనువాదానికి మరో రూపమే బ్రాహ్మణీయ హిందూత్వ మతోన్మాదం. ఇది భారత దేశానికే ప్రమాదరకరం. దీన్ని భారత ప్రజలందరు ఐక్యమత్యంతో మట్టుపెట్టేంత వరకు ఐక్యంగా పోరాడాలి.

---

**(24వ పేజీ తరువాయి.....)**

– అతను మీకు దగ్గరలోనే వుండి పడిపోతున్నాడని మీకు ముందే తెలిసినప్పటి మాట ఇది. **అలా కాక మీకు తెలిసే సరికి లేక మీరు చూసే సరికి స్పృహ తప్పి పడిపోయి వుంటే–**

– అతని శ్వాస సక్రమంగా వుందో లేదో చూడాలి. ముక్కు వద్ద వేలు పెట్టి చూసినా లేక ఛాతి ఎగసి పడుతుందో లేదో చూసినా తెలిసిపోతుంది.

– పడటం వల్ల అతని తలకు గాయమేదన్నా అయిందేమో చూడాలి.

– తలకు గాయమేదీ కాకపోతే పైన చెప్పినట్లుగానే కాళ్ళకింద 8 లేక 12 అంగుళాల ఎత్తులో దేనినన్నా వుంచాలి. ఇలా చేయటం వల్ల మెదడుకు రక్త సరఫరా తిరిగి జరిగి అతను త్వరగా స్పృహలోకి వస్తాడు.

– చొక్కా గుండీలు వూడదీసి కాలరును వదులు చేయాలి. అలాగే బెల్టునీ వదులు చేయాలి.

– మెత్తటి తడి గుడ్డను నుదుటి మీద వుంచాలి.

**డాక్టరును ఎప్పుడు కలవాలంటే...**

– ఆ వ్యక్తి 40 ఏళ్ళ పైబడ్డవాడు అయివున్నా

– మాటామాటికీ అతను స్పృహను కోల్పోతున్నా

– 4 లేక 5 నిమిషాలు గడిచినా అతను స్పృహలోకి రాకున్నా

– కూర్చుని వుండగా లేక పడుకుని వుండగా అతను స్పృహను కోల్పోయినా

– అలా పడిపోవటానికి (Fainting) ఏ కారణమూ కనిపించక పోయినా

ఈ అన్ని సందర్భాలలోనూ వెంటనే అతడిని డాక్టరు వద్దకు తరలించటం మంచిది.

# ఆశ వర్కర్ల జీవితాలతో చెలగాటమాడుతున్న ప్రభుత్వం

వైద్య ఆరోగ్యశాఖ అందించే సేవలు క్షేత్రస్థాయిలో అమలు కావాలంటే ఆశా కార్యకర్తల పాత్ర కీలకం. వైద్య సిబ్బందితో సమానంగా ఆశా వర్కర్లు కూడా ప్రజలకు సేవలందిస్తున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో టీబి రోగులను గుర్తించడం, పల్స్‌పోలియో, ఇంటింటా సర్వే, 108, 104లలో పని, జనన, మరణ, వివాహాల రిజిస్ట్రేషన్, ఆరోగ్యశ్రీ, పసికందు మరణాలు, గర్భిణీల-తల్లుల ఆరోగ్యం, శుభ్రత, ఎయిడ్స్ వ్యాధి నిరోధక టీకాల పంపిణీ, డి.ఇ.సి మాత్రల పంపిణీ, బరువు తక్కువగా ఉన్న పిల్లలను గుర్తించి పీహెచ్‌సీకి తెలియపర్చడం, కుటుంబ నియంత్రణ ప్రోత్సహించడం వంటి తదితర విధులను అన్నీ తామై నిర్వహిస్తున్నారు.



ఇలా నిరంతరం సేవలందిస్తున్న ఆశా వర్కర్లకు కనీస వేతనం అందడం లేదు. ప్రసూతి కేసులకు 300 రూపాయలు, పిల్లలకు ఇచ్చే టీకాలకు ఒక్కొక్క కేసుకు 180 రూపాయలు, గర్భిణి పేరు నమోదు చేసినందుకు 30 రూపాయలు, పల్స్ పోలియోలో పాల్గొంటే రోజుకు 75 రూపాయలు, సర్వేలు, ఇతర సేవలకు 350 రూపాయల వరకు చెల్లిస్తారు. ఇవి కూడా చేతికి అందే వరకు నమ్మకం లేదు. తక్కువ వేతనం చెల్లింపులోను జాప్యంతో కుటుంబాలను పోషించుకోలేక పోతున్నామని ఆవేధన వ్యక్తం చేస్తూ ప్రభుత్వాలకు విన్నవించుకున్నా ఫలితం లేకుండా పోయింది.

రోజుకు 8గం.,నుండి 10 గం.ల వరకు వెట్టి చాకిరి చేయించుకుని అరకొర పారితోషకం ఇస్తున్నారు. శ్రమకు తగిన ఫలితం అందకపోవడంతో ఆశా వర్కర్ల కుటుంబాలు పూట గడవని స్థితిలో కొట్టుమిట్టాడుతూ అర్థాకలితో అలమటిస్తూ విధులు నిర్వహిస్తున్నాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా కే.సి.ఆర్.ప్రభుత్వం అరాచకంగా వ్యవహరిస్తుంది. తెలంగాణా రాష్ట్రం వస్తే తమ సమస్యలు పరిష్కారం అవుతాయని ఓట్లు వేసి, వేయించిన ఆశా వర్కర్ల పట్ల కే.సీ.ఆర్. వివక్షతతో వ్యవహరిస్తున్నాడు.

సమస్యనంతా కేంద్రంపైకి నెట్టి నాటకాలాడుతున్నాడు. యాదాద్రికి 100కోట్లు కేటాంచిన కేసీఆర్ ఆశాలకు కనీస వేతనం ఇచ్చేందుకు వెనుకాడడంతో ముఖ్యమంత్రి అసలు రంగు బయటపడింది. ఇప్పటికైనా నిర్లక్ష్య ధోరణిని వీడి ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలి, ఆశా వర్కర్లను కార్మికులుగా గుర్తించి అన్ని సౌకర్యాలను అందించాలి. ఈ సమస్యలను పట్టించుకోకుండా రాష్ట్ర ప్రభుత్వం ఆశా వర్కర్లను అణగ దొక్కడానికి ప్రయత్నం చేస్తున్నది. నిన్న మొన్నటి వరకు మున్సిపల్ కార్మికులను కాల్చుకు తిన్న ప్రభుత్వం ఇప్పుడు ఆశా వర్కర్లపై కూడా అదే నిరంకుశ ధోరణిని అమలు చేస్తున్నది. ప్రజలకు నిస్వార్థంగా సేవలు అందిస్తున్న ఆశా వర్కర్ల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలి. న్యాయమైన డిమాండ్ల కోసం పోరాడుతున్న ఆశా వర్కర్లను అణచి వేస్తామని బెదిరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరి వీడాలి. పోరాటం చేసే హక్కు ప్రతి కార్మికురాలికి, కార్మికుడికి ఉంటుంది. కానీ పోరాటం చేస్తే అణచి వేస్తామనే హక్కు లేదనే విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం గుర్తుంచుకోవాలి.

ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వివక్షత ప్రదర్శిస్తున్నాయి. సమస్యలు పరిష్కారం కావాలన్నా, హక్కులు సాధించుకోవాలన్నా పాలకుల మెడలు వంచాలంటే పోరాటమే మార్గం.

ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తన మొండి వైఖరిని విడనాడి ఆశా వర్కర్లకు కనీస వేతనం నిర్ణయిస్తూ, ఉద్యోగ భద్రతను కల్పిస్తూ, కేంద్రం చెల్లించిన కరోనా రిస్కు అలవెన్స్ 16 నెలల బకాయిని వెంటనే చెల్లించి, 32 రకాల రిజిస్టర్లను ప్రభుత్వమే ప్రింటు చేసి సప్లయి చేయాలి. ప్రతి ఆస్పత్రిలో ఆశాలకు రెస్టు రూమ్‌లు ఏర్పాటు చేయాలి. స్కూటమీ డబ్బాలను ఆశాలతో మోపించవద్దు. ప్రమాద భీమా సౌకర్యాలను కల్పించాలి. ప్రతి ఆశా వర్కర్‌కి హెల్త్ కార్డులు ఇవ్వాలి. ఐదేండ్లుగా పెండింగ్‌లో వున్న యూనిఫార్మ్స్ వెంటనే అందించాలి. అలాగే వారాంతపు సెలవులు ఇవ్వాలి. చట్టబద్ధ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈ సమస్యలన్ని పరిష్కారమయ్యేంత వరకు సమరశీలంగా పోరాడుదాం.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సహజ వనరులు, ప్రజా సంపదలను దళారీ నిరంకుశ బడా బూర్జువాలకు, కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతూ అన్ని వర్గాల ప్రజలపై భారం మోపుతూ పారిశ్రామిక వేత్తలకు మాత్రం కార్మికులు ఊడిగం చేసే విధంగా కార్మిక చట్టాలలో మార్పులు చేసి కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను కాలరాచి నాలుగు కోడ్‌లుగా మార్చి వేశాడు. ఈ కోడ్‌లు రద్దయ్యేంత వరకు కార్మికులు ఐక్యంగా పోరాడాలి.

# 50 వసంతాల జననాట్య మండలి జనం గుండెల చప్పుడు

## జననాట్య మండలి కళాకారుడు కామ్రేడ్ సంజీవ్ మాటల్లో

## 2022 జులై

జననాట్య మండలి కళాకారుడు కామ్రేడ్ సంజీవ్‌తో ముఖాముఖి

2022 జులై

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంగా ఉన్న నేటి ఉభయ తెలుగు రాష్ట్రాల ప్రజలలోకి నక్సల్బరీ సాయుధ పోరాట రాజకీయాలను అత్యంత ప్రభావవంతంగా, విస్తృతంగా తీసుకువెళ్ళిన జననాట్యమండలికి 2022 జులై నాటికి యాభై సంవత్సరాలు నిండుతాయి. గడచిన ఈ కాలంలో ప్రధానంగా జననాట్యమండలిలోనే పని చేసిన కామ్రేడ్ కుమారి, కామ్రేడ్ దివాకర్, కామ్రేడ్ విద్య, కామ్రేడ్ దయ వంటి ఎందరో గొప్ప విప్లవ కళాకారులను కోల్పోయింది. దక్షిణ తెలంగాణ ప్రాంతంలో కా. భాస్కర్, ఉత్తర తెలంగాణలో కా.ధర్మన్న, ఏఓబిలో కామ్రేడ్ విజయ, కామ్రేడ్ చిన్న స్వర్ణ (గున్నక్క), కా. కైలాస్ మొదలుగా ఎందరో కళాకారులు విప్లవోద్యమ క్రమంలో ప్రజల కోసం తమ ప్రాణాలు అర్పించారు. తీవ్ర నిర్బంధంలోనూ జననాట్యమండలిని అంటి పెట్టుకుని, విప్లవ సాంస్కృతిక రంగంలో వివిధ రూపాలలో కృషి చేస్తూ వచ్చిన కామ్రేడ్ దప్పు రమేష్ 2022 మార్చ్ 18వ తేదీన శత్రు వేధింపులతో ఆరోగ్యం మరింత క్షీణించి అమరుడయ్యాడు. జననాట్యమండలి ఎందరో విప్లవ కళాకారులను సృష్టించింది. కళలను విప్లవీకరించింది. ఇందుకు నాయకత్వం వహించిన, బాధ్యతలు నిర్వహిస్తూ అమరులయిన వారందరితో కలిసి పని చేసిన కామ్రేడ్ సంజీవ్ నేడు సాగుతున్న ప్రజాయుద్ధంలో దండకారణ్యం స్పెషల్ జోనల్ కమిటీలో పని చేస్తున్నారు. జననాట్యమండలి అర్ధ శతాబ్ది పూర్తి చేసుకున్న సందర్భంగా కామ్రేడ్ సంజీవ్‌తో ముఖాముఖి ఇది.

కామ్రేడ్ సంజీవ్ లాల్‌సలామ్!

లాల్‌సలామ్!

**కామ్రేడ్ సంజీవ్, ముందుగా మీరు జననాట్యమండలిలో చేరిన నేపథ్యం వివరించండి**

చెబుతాను. ముందుగా, 'మృత్యువులోనే పాట పాడుతాం-విప్లవమా నీకు లాల్‌సలామ్...' అంటూ ఎంతటి నిర్బంధంలోనూ విప్లవాన్ని అంటి పెట్టుకుని విప్లవ సాంస్కృతిక రంగానికి సేవలు అందించి అమరులయిన జననాట్యమండలి కళాకారులందరికీ జోహార్లు తెలియజేస్తున్నాను. జననాట్యమండలి ప్రదర్శనలలో లైటింగ్, స్టేజి నిర్మాణం దగ్గర నుంచి ఆర్థిక సహాయం మొదలుగా అనేక రకాలుగా సహకరించిన తెలుగు రాష్ట్రాల ప్రజలందరికీ ఈ సందర్భంగా విప్లవాభివందనలు తెలియజేస్తున్నాను.

మాది ఇప్పటి హైదరాబాద్ నగర శివార్లలో ఉన్న గ్రామం. మా ఊళ్లో భజన మండలి ఉండేది. మా అన్న దానికి అధ్యక్షునిగా ఉ ఒడేవాడు. అక్కడకు వెళ్లి పాటలు పాడడం అలవాటు. భజనమండలిలో కొందరు తత్వాలు పాడేవారు. మా హిప్పీ జుట్టును గేలి చేస్తూ పాడేవాడు. రామగూడ అమరుడు, విప్లవ కళాకారుడు కామ్రేడ్ ప్రభాకర్ తండ్రి. పాటలు కేవలం పాటలు కావని, అందులో జీవిత సత్యాల గురించి చెబుతారని క్రమంగా అర్థం అయింది.

మా ఊరు పక్కన ఉన్న మచ్చ బొల్లారం, తుర్కపల్లిలలో ఆర్ట్ లవర్స్ కార్యక్రమం చూసాను. పాటలు పాడేవారు. నాటిక వేసేవారు. నక్సల్బరీ, శ్రీకాకుళ సాయుధ పోరాటాల ప్రేరణతో బి. నర్సింగరావు చొరవతో ఏర్పడిన ఆర్ట్ లవర్స్ సంస్థ పేద ప్రజల వద్దకు వచ్చి కార్యక్రమాలు ఇచ్చేది. సమాజం గురించి, ప్రజల సమస్యల గురించి వాళ్లు చెప్పే విషయాలు నన్ను ఆకట్టుకున్నాయి. మాగ్రామంలో పీడక, పీడిత కులాల మధ్య ఘర్షణకు కారణాలు చూచాయగా అర్థం కాసాగాయి. నందు అనే ఒక తమిళాయన ఎప్పటికీ ఈ పాటలు పాడుతూ ఉండేవాడు. ఆర్ట్ లవర్స్‌తో, అందులో ఉన్న గద్దర్‌తో పరిచయం ఏర్పడింది. వాళ్ల పాటలు నేర్చుకోనారంభించాను. నాతో పాటుగా మా ప్రాంతం నుంచి మరి కొందరు కుర్రవాళ్లు కూడా ఉండేవారు. వాళ్లతో కలిసి తిరగాలని ఉండేది. కానీ చిన్న పిల్లలం అని తీసుకువెళ్లేవాళ్లు కాదు. అప్పుడప్పుడూ దగ్గరి ప్రాంతాలకు వెళ్లేవాళ్లం.

నాకు చదువు సరిగా అబ్బలేదు. బడికి వెళ్లమని అన్న, చదువు బాగా నేర్చుకోమని టీచరూ కొట్టిన దెబ్బలకు చదువు మీద మొత్తంగానే ఇష్టం పోయింది. పాటల మీద ఇష్టం పెరిగింది. ఎట్లాగో ఎస్ఎస్‌సీ పూర్తి చేసాను. అది 1974. చదువు లేదు కనక మా చిన్నాన్న పని చేసే చోట నన్ను కూడా క్యాజువల్ కార్మికుడిగా తీసుకువెళ్లేవాడు. అప్పటి ఆర్ట్ లవర్స్ సభ్యులలో కొందరితో పార్టీ మార్గదర్శకత్వంలో జననాట్యమండలి కార్యక్రమాలలో పాటలు పాడడం ఇలా సాగుతుండేది. 1975లో భూపాల్, సంధ్య మొదలయిన వాళ్లు గుంటూరు జిల్లాలో ప్రచారం చేస్తుండగా గుజ్జనగుండ్ల గ్రామంలో ప్రదర్శన ఇస్తున్నప్పుడు పోలీసులు వారిపై దాడి చేసారు. స్టేషన్‌కు తీసుకువెళ్లి కొట్టారు. మా గ్రామం నుంచి వీరితో వెళ్లిన ఇద్దరు తిరిగి వచ్చి ఇది నక్సలైట్ పార్టీ, వారితో మనం పోవద్దన్నారు. ఈ ఘటన జరిగిన కొద్ది రోజులకే ఇందిరా గాంధీ ప్రభుత్వం దేశంలో ఎమర్జెన్సీ విధించింది.

1977లో ఎమర్జెన్సీ ఎత్తివేసారు. రాజకీయ ప్రచారం, ప్రజా సంఘాల కార్యక్రమాలు ఊపందుకున్నాయి. ఆ కాలంలో అమరుడు కామ్రేడ్ ఐవి సాంబశివరావు, మరొకరు వచ్చి నందు ఇంట్లో మమ్మల్ని కలిసారు. మాకు పార్టీ రాజకీయాలు చెప్పి ఈ పాటల వెనుక ఉన్నవి కూడా అవేనని, సమాజాన్ని మార్చడానికి కళ కూడా ఒక సాధనం అని వివరించాడు. రాజకీయ కార్యాచరణలో పూర్తిగా నిమగ్నం కావలసిన అవసరం గురించి చెప్పారు.

జననాట్యమండలి కార్యక్రమాలలో మరింతగా పాలు పంచుకోసాగాను. గుంటూరు జిల్లాలో ఉద్యమ ప్రచారం కోసం

మమ్మల్ని పంపించారు. అక్కడి నుంచి వరంగల్‌లో రాడికల్ విద్యార్థి సంఘం మహాసభకు వెళ్లాం. ఈ సభలో పాటలకు కోరస్ ఇచ్చాను. వోలీ వోలీల రంగ వోలీ..., లాల్‌సలామ్ లాల్‌సలామ్... పాటలు అవి. అక్కడ విశాఖ నుంచి వచ్చిన జననాట్యమండలి బృందం 'భూమి భాగోతం' ప్రదర్శించింది. గ్రామ పెత్తందారులు పని చేయించుకుని పేద ప్రజల భూమిని లాక్కుంటారు. కూలీలంతా కలిసి వారిపై తిరగబడతారు. ఆ సభలో ఉపన్యాసాలు, సాంస్కృతిక కార్యక్రమాలూ మాకు గొప్ప ప్రేరణను అందించాయి. ఆ తరువాత ఖమ్మం సభకు వెళ్లాం.

ఒక రోజు మమ్మల్ని పిలిచి తమతో కలిసి పూర్తిగా పని చేయమని గద్దర్ మాట్లాడాడు. ఆలోచిస్తామని చెప్పాం. నాలో ఘర్షణ ప్రారంభం అయింది. పూర్తిగా విప్లవం కోసం పని చేయడమా నా జీవితం చూసుకుంటూనే ఈ పని చేయడమా? మా అన్న అటో ఇటో తేల్చుకోమని, ఎటూ కాకుండా పోవద్దనీ సలహా ఇచ్చాడు. పనికి వెళుతూ, జననాట్యమండలి కార్యక్రమాలలో పాలు పంచుకుంటూ నా జీవితం ఎటువైపు సాగాలి అంటూ నాలో తీవ్రమైన సంఘర్షణ జరిగింది. చివరికి 1980కి నా ఆలోచన విప్లవం వైపే మొగ్గింది. జననాట్యమండలిలో పూర్తికాలం సభ్యుడినయ్యాను.

**నక్సల్బరీ విప్లవ రాజకీయాలతో ఉత్తేజం పొంది ఏర్పడిన జననాట్యమండలి వాటిని ప్రచారం చేయడంలో ఎటువంటి పాత్ర వహించింది?**

ఐఎఫ్‌టీఏ, ప్రజానాట్యమండలి వారసత్వంలో జననాట్యమండలి పార్టీ పంథాను కళారూపాల ద్వారా ప్రజలలో ప్రచారం చేస్తూ వచ్చింది. శ్రీకాకుళం పోరాటం జరుగుతున్నప్పుడు 'పోదాం పదే జాతరో శ్రీకాకుళ యాతరో-ఇది ఏం జాతరమ్మ పేదొళ్ల జాతరమ్మ...' అని రాసింది. ఆనాడు వర్గ శత్రు నిర్మూలనే పార్టీ పంథాగా ఉన్నది. ఆ ప్రకారమే 'ఉన్నోళ్ల తలలు తెచ్చి ఉట్లు కడుతున్నరంటా...' అని రాసింది. పార్టీ దీనిని ఒంటెత్తుపోకడగా గుర్తించి, అర్ధవలస, అర్ధ భూస్వామ్య భారత దేశంలో వ్యవసాయ విప్లవం ఇరుసుగా నూతన ప్రజాస్వామిక విప్లవం విజయవంతం చేయాలని నిర్ణయించినప్పుడు ఆపంథాకు అనుగుణంగా రాసింది. నూతన ప్రజాస్వామిక రాజకీయాలను ప్రజలలోకి విస్తృతంగా తీసుకువెళ్లింది. నక్సలైట్‌లు దొంగలు అని దోపిడి వర్గాలు ప్రచారం చేస్తే, నక్సలైట్‌లే దేశ భక్తులు అని జననాట్యమండలి ప్రచారం చేసింది. 'వొచ్చిందొచ్చిందమ్మ నక్సల్బరీ-మా ఊరుకొచ్చినాదమ్మ నక్సల్బరీ...' అని నక్సల్బరీ ఒక ఊరు పేరు కాదు, ఒక పోరాటం, భారతదేశ విప్లవ మార్గం అని ప్రచారం చేసింది.

జననాట్యమండలి మార్క్సిజం-లెనినిజం-మావోయిజం సిద్ధాంతాన్ని నమ్మింది. రివిజనిస్టు, నయా రివిజనిస్టు రాజకీయాలను ఎండగడుతూ, సాయుధ పోరాటమే ప్రజల విముక్తికి మార్గమని వేలాది గ్రామాల్లో, పట్టణాల్లో ప్రచారం చేసింది. ఇలా విప్లవోద్యమ పురోగమనానికి ఎంతగానో తోడ్పడింది. రష్యా, చైనా విప్లవాల అనుభవాల నుంచి 'ప్రజలే చరిత్ర నిర్మాతల'ని అర్థం చేసుకుంది. ప్రజాసైన్యం లేకుండా ప్రజలకు ఉండేదేమీ లేదంటూ, 'పోదాముర్రో జనసేనలో కలిసి-జనసేనలో కలిసి ప్రజాసేనలో కలిసి...' అని ప్రజాసైన్య ఆవశ్యకతను వివరించింది. పార్టీ మార్గదర్శకత్వంలోనే పార్టీ సిద్ధాంతాలను, రాజకీయ-సైనిక పంథానూ ప్రచారం చేసింది. తమ సమస్యల పరిష్కారానికి, బతుకులు బాగుపడడానికీ విప్లవం ఒక్కటే మార్గమని, అందుకు విప్లవ పార్టీ నాయకత్వం వహిస్తున్నదన్న విశ్వాసం ప్రజలలో కలిగించింది.

**జననాట్యమండలి పుట్టుక, అభివృద్ధి క్రమం, నిర్బంధం, అమర కళాకారుల గురించి చెప్పండి**

1972 జులైలో ఆర్ట్ లవర్స్ సంస్థలో కొద్ది మంది సభ్యులతో జననాట్యమండలి ఒక బృందంగా ఏర్పడింది. ఆ రోజు ఉన్న విప్లవ పరిస్థితుల్లో ఒక అవసరంగా, విప్లవ ప్రచార సంస్థగా జననాట్యమండలి ఉనికిలోకి వచ్చింది. హైదరాబాద్‌లో ప్రారంభమై రాష్ట్రమంతటా అనేక బృందాలుగా అభివృద్ధి చెందింది.

ప్రారంభంలో జననాట్యమండలి పాటలే పాడింది. విశాఖ బృందం కోలాటం వేసేది. కళాకారులు జననాట్యమండలిలోకి రావడం పెరిగే క్రమంలో వివిధ కళారూపాలను తీసుకుంది. వాటికి రాజకీయాలను జోడించి ప్రజలలో రాజకీయ ప్రచారం చేసింది. 'బీదల పాట్లు' జననాట్యమండలి ప్రారంభ కాలంలో రూపొందించిన ఒక నాటిక. జననాట్యమండలి అభివృద్ధి క్రమం తీసుకుంటే, ఏర్పడిన నాటి నుంచి 1985 వరకు ఒక దశగా, 1985 నుంచి 1990 వరకు ఒక దశగా, 1990లో వెసులుబాటు కాలం ఒక దశగా, 2004 వరకు ఒక దశగా చెప్పుకోవచ్చు. ఆయా కాలాలలో ప్రజల జీవన పరిస్థితుల గురించి రాసింది. ఎగిసిన ప్రజా పోరాటాలకు తన కళారూపాల ద్వారా గొప్ప మద్దతును అందించింది. ఈ రకంగా తానూ రాజకీయంగా ఎదుగుతూ విప్లవ సాంస్కృతిక రంగాన్ని బలోపేతం చేసింది. విప్లవంలో సాంస్కృతిక రంగ దోహదానికి ఒక చారిత్రక అనుభవంగా నిలిచింది. ఈ అభివృద్ధి క్రమం గురించి జననాట్యమండలి యాభై వసంతాల చరిత్రలో వివరంగా రాసాం.

పార్టి సాంస్కృతిక విభాగంగా జననాట్యమండలి జానపద కళారూపాలను అధ్యయనం చేస్తూ అందులో దాదాపు యావత్తు పీడిత వర్గాల సెక్షన్ల జీవితాలను, సమస్యలను జోడిస్తూ విప్లవ ఆవశ్యకతను వివరించింది. ప్రజా రూపాలలో గొల్ల ప్రజల గోచి, గొంగడి ఆహార్యం తీసుకుని తనకుంటూ ఒక ఆహార్యం రూపొందించుకుంది. గొల్ల ప్రజల కళారూపమయిన ఒగ్గుకథను తీసుకుని రైతాంగ సమస్యలపై, ఇతర సమస్యలపై ప్రదర్శించింది. పార్టి ఏయే వర్గాలను కలుపుకు రావాలో వారందరిని తన పాటల ద్వారా బలంగా ఆకట్టుకుంది. ప్రారంభ కాలంలో గణపతి నవరాత్రుల స్టేజీలపైన, ప్రజలు జరుపుకునే బోనాల పండుగలలో, పెండ్లిళ్ళలో, చావుల దగ్గర అమ్మవారి జాతర స్టేజీలపైన కూడ కార్యక్రమాలు ఇచ్చింది. పద్య నాటకాలు, రికార్డ్ డాన్స్‌లు,జానపద కళారూపాల ప్రదర్శనలు చూసే ప్రజలు జననాట్యమండలి బృందాన్ని చూసి మొదట్లో ఆశ్చర్యపోయేవారు. ముఖ్యంగా మహిళలు అలా పురుషులతో కలిసి ప్రదర్శనలు ఇవ్వడం వారికి అర్థం కాలేదు. విప్లవ రాజకీయాల ప్రచార, ఆందోళన తొలి సమయంలో ఎదుర్కొన్న యావత్తు సమస్యలను జననాట్యమండలి కూడా ఎదుర్కొంది. ప్రజాసంఘాలు బలం పుంజుకుని, విప్లవ రాజకీయాలకు విస్తృతంగా సానుభూతి లభించిన తరువాత వివిధ సందర్భాలలో జననాట్యమండలి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం ప్రారంభమయింది.

చిన్నగా హైదరాబాదులో ప్రారంభంమైన ఈ కార్యక్రమాలు రాష్ట్రమంతటా గ్రామీణ ప్రాంతాల్లోకి విస్తరించాయి. ఆ కార్యక్రమాల్లో

భూస్వామిని, భూస్వామ్య విధానంలో ఉన్న క్రూరత్వాన్ని నగ్నంగా చూపించడం వలన గ్రామీణ ప్రజలు తండోప తండాలుగా పాల్గొనేవాళ్ళు. భూస్వాములు ఈ కార్యక్రమాలను అడ్డుకోవడానికి గూండాలను ఉపయోగించేవారు. ప్రజలే ఈ గూండాలను ఎదుర్కొనేవాళ్ళు. అలా జెఎన్నెం వ్యవసాయ విప్లవంలో భాగమయింది. కరీంనగర్, ఆదిలాబాద్ పోరాటాలు విజృంభిస్తున్న 1978–79ల్లో అక్కడి జననాట్యమండలి రోజుకొక్క సెంటర్ గ్రామంలో కార్యక్రమాలు నిర్వహించింది. 1980 తరువాత రాష్ట్రమంతటా అనేక జిల్లాలలో జననాట్యమండలి బృందాలు ఏర్పడ్డాయి. జననాట్యమండలి పాటలు ప్రజల నాలుకలపై ఎప్పటికి మెదులుతుండేవి. ఈ విప్లవ ప్రచారం హోరుకు అదిరిపోయిన పాలక వర్గాలు, అందులో వరంగల్ ఎస్పిగా ఉన్న దొర ఈ కార్యక్రమాల ప్రభావాన్ని గుర్తించి, వీటిని అరికట్టడానికి నిర్బంధం అమలు చేసాడు. అందులో భాగంగా కౌంటర్ టీంలను ఏర్పరచాడు. అయినప్పటికి జెఎన్నెం అప్రతిహతంగా పురోగమించింది.

ఈ క్రమంలోనే జననాట్యమండలి మీద నిర్బంధం అమలయింది. ఎమర్జెన్సీకి ముందు గుజ్జనగుండ్ల దాడితో మొదలుకుంటే దాదాపు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వివిధ జిల్లాలలో ఏర్పడ్డ జననాట్యమండలి బృందాలన్నీ నిర్బంధాన్ని చవి చూసాయి. జననాట్యమండలి కార్యక్రమం నుంచి తిరిగివస్తున్న కామ్రేడ్ దప్పు రమేష్‌ను ఖమ్మం పోలీసులు పట్టుకుని పోలీసు స్టేషన్‌కు తీసుకువెళ్ళి చిత్రహింసలు పెట్టారు. చివరకు చావు బతుకుల స్థితిలో రైలులో పడేసారు. ఒకసారి రాయలసీమలో ఒక ప్రాంతంలో కార్యక్రమం జరుగుతుండగా స్టేజీ మీదకు ఒక ఉత్తరం పంపారెవరో, అందులో ఇలా రాసి ఉంది. 'ఎన్.టీ.ఆర్‌కు వ్యతిరేకంగా ఒక్క మాట మాట్లాడిన స్టేజీ మీద బాంబులు పడతాయి'. కానీ జెఎన్నెం వెనక్కి తగ్గలేదు. అదే స్టేజీపై ఇలా పాడింది. 'నీళ్ళు అడిగిన రాయలసీమకు ఏమిస్తావురా రామన్న/నీళ్లు అడిగిన రాయలసీమకు కన్నీళ్ళాయెరా రామన్న/సినిమాలా భీమన్న. నీళ్ళ కొరతతో పంటలు పండక దుర్భర జీవనం సాగిస్తున్న ప్రజలు ఈ పాటవిని గొప్పగా హర్షం వెలిబుచ్చారు. దాంతో ఆ బాంబులు వేస్తామన్న వాళ్ళు కిక్కురుమనలేదు.

విశాఖ బృందాన్ని ఒకసారి నగర శివార్లలో కార్యక్రమం ఇస్తున్నప్పుడు సీపీఐ గూండాలు వెంటపడి కొట్టారు. గుంటూరు జిల్లా బృందం శత్రు దాడుల మధ్యనే మెళకువగా కార్యక్రమాలు కొనసాగించింది. వరంగల్ జిల్లా ఎలకతుర్తి గ్రామంలో ఎంసీపీఐ గూండాలు జెఎన్నెం కార్యకర్తలపై దాడి చేసారు. క్షేత్ర అధ్యయనం కోసం వరంగల్ జిల్లాకు వెళ్ళినపుడు నేను బావిలో పడ్డాను. చెయ్యి విరిగి స్పృహ తప్పాను. నన్ను హాస్పటల్‌కు తీసుకువెళ్ళడానికి ట్రాక్టర్ వచ్చేంత వరకు ఆ గ్రామం చివర ఒక గుడిసెలో ఉంచారు. ఆ సమయంలో ఆ కుటుంబం నాకు అంబలి ఇచ్చి ఆదుకుంది. అక్కడ నుంచి హాస్పిటల్‌లో ఉన్న నన్ను నాటి వరంగల్ డిఎస్‌పీ స్వయంగా వచ్చి కిడ్నాప్ చేసింది. ప్రజా శత్రువుగా కుఖ్యాతుడైన పోలీసు అధికారి డీటీ నాయక్ నన్ను ఆదుకున్న కుటుంబ గుడిసెను కూల్చివేశాడు.

కా.కుమారి సాయుధంగా ప్రారంభమయిన జననాట్యమండలి బృందానికి శిక్షణనివ్వడానికి ఏఓబీ ప్రాంతలో ఈస్ట్ డివిజన్‌కు వెళ్లి తిరిగి వచ్చిన తరువాత సెరెబ్రల్ మలేరియా బారిన పడి అమరురాలయింది. సెంట్రల్ జననాట్యమండలి బృందంలో పని చేసిన కామ్రేడ్ విద్య, కామ్రేడ్ దివాకర్‌లు వరంగల్, నల్గొండ జిల్లాలలో బూటకపు ఎదురుకాల్పులలో అమరులయ్యారు. దక్షిణ తెలంగాణలో సృజనాత్మకంగా పాటలు రాసిన కామ్రేడ్ భాస్కర్ పుట్టి మునిగిన ఘటనలో అమరుడయ్యాడు. నాటి తెలంగాణ స్పెషల్ జోన్‌లో జననాట్యమండలి వరంగల్ జిల్లా బాధ్యుడు కా.ధర్మన్న, కా.విద్యతో అదే బూటకపు ఎన్‌కౌంటర్ లో అమరుడయ్యాడు.ఏఓబీలో కా.విజయ వాకపల్లిలో మహిళలపై గ్రేహౌండ్స్ బలగాలు జరిపిన అత్యాచార ఘటన గురించి ప్రచార కార్యక్రమంలో ఉండగా పోలీసులు దగ్గర నుండి జరిపిన కాల్పులలో అమరురాలయింది. శ్రీకాకుళంలో ఒక జెఎన్నెం కార్యకర్త అమరురాలయింది. బీపీ, షుగర్ వంటి దీర్ఘకాల వ్యాధులతో బాధపడుతున్న కామ్రేడ్ దప్పు రమేష్ సంవత్సర కాలంగా ఎన్‌ఐఏ వేధింపులతో ఆరోగ్యం క్షీణించి ఈ సంవత్సరం మార్చి 18వ తేదీన అమరుడయ్యాడు. ఈ అనారోగ్య మరణాలు కూడా రాజ్యం చేసిన హత్యలే.

ఉద్యమం అభివృద్ధి చెందుతుండడంతో పెరుగుతూ వచ్చిన రాజ్యనిర్బంధ క్రమంలో జననాట్యమండలి కృషి గురించి చెప్పుకోవాలంటే, ఎమర్జెన్సీ ఎత్తివేసిన నాటి నుండి అప్రతిహతంగా సాగుతూ వచ్చిన బహిరంగ కార్యక్రమాలకు తెర దించుతూ 1985లో ఎన్‌టీఆర్ ప్రభుత్వం పార్టీపై, పార్టీ అనుబంధ సంఘాలపై తీవ్ర నిర్బంధం అమలు చేసింది. ఇతర సంఘాలతో పాటు జననాట్యమండలి కూడా బహిరంగ కార్యక్రమాలు ఇవ్వలేనిస్థితి ఏర్పడింది. ఇది అప్రకటిత నిషేధం. జననాట్యమండలిలో పని చేసేవాళ్ళం రాష్ట్రంలో ఎక్కడా రహస్యంగా వుండలేం. రాష్ట్రమంతటా స్టేజీలపై కనిపించాం కదా. ఎక్కడికి వెళ్లినా గుర్తు పడతారు. దాంతో మేం అజ్ఞాత వాసంలోకి వెళ్ళవలసి వచ్చింది. తెలుగుదేశం పార్టీని ఓడించి అధికారంలోకి రావడం కోసం కాంగ్రెస్ రకరకాల వాగ్దానాలు చేసింది. ఇలా ఏర్పడిన వెసులుబాటు పరిస్థితిలో 1990 ఫిబ్రవరి 20వ తేదీన హైదరాబాద్ నిజాం కాలేజీ గ్రౌండ్‌లో బహిరంగ సభ జరిగింది.

మొదటగా గద్దర్ రహస్య జీవితం నుంచి బయటకు వచ్చాడు. అప్పటికి మేం బస్తర్‌లో దళాలతో ఉన్నాం. సుదీర్ఘ ప్రయాణం చేసి వెళ్ళి ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నాం. మరో పక్క దక్షిణ కోస్తా జిల్లాల నుంచి కామ్రేడ్ రమేష్, కా.కుమారి, కా.దివాకర్‌లు వచ్చారు. అప్పటికి జననాట్యమండలిలో పని చేస్తున్న కామ్రేడ్స్ కూడా వచ్చారు. అలా తిరిగి ఒక బృందంగా కార్యక్రమాలు ఇవ్వసాగాం. అక్టోబర్‌లో వరంగల్ జిల్లా నర్మెట్టలో బహిరంగసభపై కాల్పులు జరిపిన ఘటనతో వెసులుబాటు పరిస్థితి నిలిచిపోయింది. ఆ తరువాత మేం అజ్ఞాత వాసంలోకి వెళ్లిపోయాం. 1986 నుండే హిందీ పాటలు రికార్డ్ చేయసాగాం. ప్రజా కళారూపాలు పరిశీలించాం. 1987లో ఆడియో, వీడియో రికార్డ్ చేసాం. పార్టీ నిర్ణయం మేరకు జననాట్యమండలి సెంట్రల్ టీం సభ్యులం వివిధ గెరిల్లా జోన్లలో జననాట్యమండలితో పాటు ఇతర ఉద్యమ బాధ్యతలు చేపట్టాం.

మా సెంట్రల్ టీం సభ్యుల మాట ఇలా ఉంటే, ఇక ఆ నిర్బంధ కాలంలో ప్రతి జిల్లాలో, గెరిల్లా జోన్ డివిజన్ స్థానిక జననాట్యమండలి కళాకారులు, రచయితలూ ఎందరో అమరులయ్యారు. శత్రు నిరంతర గస్తీల మధ్యనే రాడికల్ యువజన సంఘం, రైతుకూలి సంఘం కార్యకర్తల పహారా మద్దతుతో గ్రామాలలో విప్లవ ప్రచారం గావించారు.

1995–2000లలో జననాట్యమండలి అనుభవం నిర్బంధంలో సాంస్కృతికోద్యమ కృషికి ఒక గొప్ప అనుభవంగా మిగిలిపోతుంది.

జననాట్యమండలి చరిత్రలో ఈ అనుభవాలకు పూర్తి విరుద్ధంగా, ప్రజాదరణ పొందిన గద్దర్, వంగపండు ప్రసాదరావులు చివరి వరకు కొనసాగలేక పోయారు. దోపిడి వర్గాల సేవలో కూరుకుపోయారు.

**తెలుగు రాష్ట్రాల విప్లవ సాంస్కృతికోద్యమానికి, ప్రజా కళలను విప్లవీకరించడంలో జననాట్యమండలి చేసిన కృషి గురించి చెప్పండి.**

జననాట్యమండలి విప్లవ సాంస్కృతిక రంగంలో ఎనలేని కృషి చేసింది. సాంస్కృతిక రంగ ప్రాధాన్యతను స్పష్టంగా అర్థం చేసుకున్న పార్టీ జననాట్యమండలిని ఏర్పాటు చయడం మాత్రమే కాక, ప్రారంభం నుండి సన్నిహితంగా మార్గదర్శకత్వం అందిస్తూ వచ్చింది. కళా రూపాలను విప్లవ ప్రచార సాధనంగా రూపొందింప చేసింది. ఉద్యమ ప్రతి సందర్భాన్ని జననాట్యమండలి తన కళారూపాలతో ప్రతిఫలింప చేసింది. ప్రజా సమస్యలకు, వాటి పరిష్కార మార్గాలకూ అద్దం పట్టింది. జననాట్యమండలి ప్రభావం ఎంతగా ఉన్నదంటే, వివిధ ప్రజాస్వామిక సంఘాలు, దళిత, మహిళా సంఘాల సాంస్కృతిక కార్యక్రమాలకు ఇదే ఒరవడిని తీపుకున్నాయి. ఇక భారతీయ జనతా పార్టీతో సహా ప్రజలకు తప్పుడు మార్గం పట్టించి ఓట్లు దండుకునే పాలకవర్గ పార్టీలన్నీ తమ ప్రచారానికి జననాట్యమండలి బాణీలను ఉపయోగించు కోసాగాయి. విప్లవాన్ని ఎదుర్కొనే ప్రయత్నంలో పోలీసులు కూడా జననాట్యమండలి బాణీలలోనే పాటలు కట్టి, నాటికలు తయారు చేసి ప్రదర్శించారు.

ప్రధానంగా శ్రమజీవులు తమ గురించి ఆలోచించుకుని కట్టిన జానపద పాటలు, బాణీలను తీసుకుని జెఎన్నెం పాటలు రాసింది. ప్రజాకళాకారులను కలిసి వారి వద్ద వారి కళారూపాలను అధ్యయనం చేసింది. తెలంగాణలో ఉన్న 'ఒగ్గు కథ' రూపాన్ని తీసుకుని గిరాయిపల్లి మృతవీరుల గురించి 'నక్సల్బరి బిడ్డలు' ఒగ్గు కథను తయారుచేసింది. ఈ రూపంలో ముగ్గురు కథ చెబుతారు. కథకుడి పక్క వాళ్ళు ఢిల్లెం, భల్లెం వాయిస్తూ వంత పాడతారు. భుజాన గొంగడి వేసుకుంటారు. ఈ రూపాన్ని ఉన్నది ఉన్నట్టుగా తీసుకుని కొన్ని ప్రదర్శనలు ఇచ్చిన తరువాత ఈ వాయిద్యాలను ఎక్కడికంటే అక్కడకు తీసుకువెళ్ళడం, బరువైన గొంగడి భుజాన వేసుకుని ఆడడం కష్టం అని అర్థమయింది. గొంగడిలా కనిపించే దుప్పటిని తీసుకున్నాం, బరువైన వాయిద్యాలను తీసేసి వాటి స్థానంలో డోలక్‌ను వాడాం. ఇదే ఒగ్గు కథను దక్షిణ కోస్తా జిల్లాలలో ప్రదర్శించినప్పుడు డప్పువాడాం. అక్కడ దానిని 'డప్పు కథ 'అన్నాం.

ఉత్తరాంధ్ర కళారూపాన్ని తీసుకుని నాటి శ్రీకాకుళ పోరాటం గురించి రాసి ప్రదర్శించిన 'సిక్కోలు యుద్ధం'ను కంజరి కథ అన్నాం. జననాట్యమండలి రోడ్లమీద గారడీ చేసి పొట్ట పోషించుకునే కళాకారులను కలిసింది. వారి ఆటను, మాటను అధ్యయనం చేసింది. మాటలు చెబుతూ పాములను ఆట ఆడిస్తున్న వారి విన్యాసాలను గమనించింది. ఈ రూపంలో దోపిడి పార్టీలను ఎండగడుతూ 'గారడీ' అనే విప్లవ కళారూపాన్ని రూపొందించింది. ఓట్ల బూర్జువా నాయకులను ఎండగడుతూ 'ఎన్నికల బండారం' అనే కళారూపాన్ని తయారు చేసింది. దీన్ని మొదటగా ఉత్తరాంధ్ర, ఒంగోలు జిల్లా యాసలతో ప్రదర్శించింది. ఇది ప్రజలలోకి విస్తృతంగా వెళ్ళింది.

పంజాబ్ రాష్ట్రం నుంచి 'భాంగ్రా' అనే నృత్య రూపాన్ని తీసుకుని ఆ రూపంలో 'ఆయారే మేడే' అన్న నృత్యం ద్వారా ప్రజా సమస్యలను వివరించింది. ఈ జానపథ కళారూపం పురుషులు మాత్రమే ఆడతారు. జననాట్యమండలిలో మహిళలు, పురుషులూ కలసి బృంద నృత్యంగా చేసే విధంగా రూపొందించింది. రష్యా దేశ కళా రూపమయిన 'బ్యాలే'ను తీసుకుని ఇంద్రవెల్లిలో 1981ఏప్రిల్ 20వ తేదిన తమ హక్కుల గురించి సమావేశం అవుతున్న గోండ్ ఆదివాసులపై నాటి ప్రభుత్వం కాల్పులు జరిపించి హత్య చేయడాన్ని వ్యతిరేకిస్తూ 'రగల్ జెండా' బ్యాలేను రూపొందించింది. ఈ బ్యాలేలో 'జుంబకు జుంబకు జుంబకు బాల జుంబకు జుంబకు జుం' అన్న మొట్టమొదటి పాట ఎంత విస్తృతంగా ప్రచారం అయిందంటే, ఆ కాలంలో సాధారణ స్కూళ్ళు, కాలేజీలలో కూడా ఈ పాటను తీసుకుని వార్షికోత్సవాలలో, నృత్య పోటీలలో ప్రదర్శించేవారు.

ఆ తరువాత కాలంలో టీవీలో జానపద పాటలు, నృత్యాలు విరివిగా ప్రదర్శించడానికి జననాట్యమండలి ఒరవడి ప్రభావం కారణమంటే అతిశయోక్తి కాదు. సెంట్రల్ జననాట్యమండలి బృందం ఏర్పడిన తరువాత ఒక్కొక్కరం ఒక్కొక్క కళారూపంపై కేంద్రీకరించాం. రమేష్ డప్పుపైన ఎంతగా కేంద్రీకరించాడంటే, జననాట్యమండలి కార్యశాలలలో తను చెప్పే పాఠాలతో డప్పు శాస్త్రం రాసాడు. దివాకర్ నాటకాన్ని మథించాడు. 'చంద్రబాబు పథకాలు' అన్న వీడియో చిత్రీకరణ కోసం రోజంతా చంద్రబాబు మాదిరిగానే మాట్లాడుతూ, నడుస్తూ రిహార్సల్ చేసేవాడు. భజన మండలిలో డోలక్ నేర్చుకున్న దయ జననాట్యమండలి పాటకు, ఆటకు అనుగుణంగా సృజనాత్మకంగా వాయిస్తూ సాటిలేని డోలకిస్టుగా ఎదిగాడు.

మిలిటరీలో వంట పని చేసే బాలయ్య ఖవాలీ కళాకారుడు. సంవాదంలా నడిచే ముస్లీం మతస్తుల ఈ ఖవాలీ కళారూపంలో రాజకీయాలు చెప్పడం కోసం 'నీవు నిజం తెలుసుకోవరో కూలన్నా/ నువు నడుం కట్టి నడవాలి రైతన్నా...' అనే పాటను రూపొందించుకుంది జననాట్యమండలి. ఈ పాటను బాలయ్య ఎంతో ఉత్సాహకరంగా, ప్రేరణదాయకంగా పాడేవాడు. వయసు మీద పడి రెండేళ్ళ క్రితం అనారోగ్యంతో అమరుడయ్యాడు.

సినిమా పాట రాగమే తీసుకుని దొంగ సన్యాసయిన సాయిబాబా మీద పాట రాసింది జననాట్యమండలి. అయ్యప్ప మీద పాట రాసింది. యజ్ఞం మీద పాట, అయోధ్య కరసేవ గురించిన సంవాద పాట ద్వారా మతాన్ని అడ్డు పెట్టుకుని దేశంలో హిందుత్వ శక్తులు సాగిస్తున్న అరాచాకాలను ఎండగట్టింది. పెట్టుబడిదారి మార్కెట్‌ను పెంచుకోవడం కోసం సరుకుల అమ్మకంలో సంస్కృతిని ఉపయోగించుకుంటున్న సామ్రాజ్యవాద విష సంస్కృతిని ఎండగడుతూ పాటలు రాసింది.

ఆఫ్రికన్ పాటను, సాహిత్యాన్ని అధ్యయనం చేసింది. పాల్ రాబ్సన్ వంటి గొప్ప కళాకారుల నుంచి నేర్చుకుంది. ప్రజల జీవితాలను లోతులను అధ్యయనం చేసింది. అందుకే 'జాగోరే..... జాగోరే జాగో జాగో ....', రక్తంతోనడుపుతాను రిక్షాను–నా రక్తమే నారిక్షకు పెట్రోలు...', 'యంత్రాలోడా కూలి జీతగాడా/మరలు తిప్పి మండిపోయినోడా...' అంటూ కష్టజీవుల హృదయాలను స్పృశించే విధంగా అనేక పాటలు రాయగలిగింది. మొత్తంగా జననాట్యమండలి తన కృషితో ప్రజల్లో సాయుధ పోరాట చైతన్యాన్ని పెంచింది.

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమంలో భాగంగా సాగిన సాంస్కృతిక ప్రదర్శనలలో జననాట్యమండలి భూమిక ఎంతగానో ఉన్నది. జననాట్యమండలి ఒరవడి ఈ ఉద్యమ ప్రచారానికి, ప్రేరణకు గొప్పగా సహకరించింది.

**జననాట్యమండలి ప్రధానంగా 'పాట'తో తనదైన ముద్ర వేసింది. అది అంతగా ప్రజలను ఆకట్టుకోవడానికి ఆ శైలి ప్రత్యేకత ఏంటి?**

జననాట్యమండలి మొట్టమొదటి పాటల పుస్తకానికి ముందు మాట రాస్తూ వర్గీస్ కలం పేరుతో సాంస్కృతిక రంగ కర్తవ్యాల గురించి రచనలు చేసిన కామ్రేడ్ బి.నర్సింగరావు ఇలా అన్నాడు. 'జననాట్యమండలి ప్రజా కళలు అనే గనిలోకి వెళ్ళింది. ఆ గనిలో నుంచి వజ్రాలను వెలికి తీసి వాటిని సానబెట్టింది'. 'ప్రజల నుంచి ప్రజల వద్దకు' అన్న మావో బోధనను విప్లవ సాంస్కృతిక రంగంలో అమలు చేసింది జననాట్యమండలి. ప్రజల సమస్యలను ప్రజా కళారూపాలలో చొప్పించి వాటికి పరిష్కార మార్గంతో సహా ప్రజలలోకి తీసుకువెళ్ళింది. అందుకే జననాట్యమండలి పాటలకు ఆబలం వచ్చింది. అలాగే జననాట్యమండలి కళాకారులందరూ ప్రజా కళాకారులు. వాళ్ళు కళారూపాలలో ఎంతగా మిళితమయ్యారో విప్లవంతోనూ అంతగా మిళితం అయ్యారు. అదే జననాట్యమండలి ప్రత్యేకత.

**ఇతర విప్లవ, ప్రజాస్వామిక సంస్థల నిర్మాణానికి, పనికీ జననాట్యమండలి ఎటువంటి తోడ్పాటును అందించింది?**

విప్లవ రచయితల సంఘం (విరసం) తరువాత ఏర్పడిన సంస్థ జననాట్యమండలి. జననాట్యమండలి ప్రజా సంఘం కాదు. పార్టీ గొంతుగా, సాంస్కృతిక విభాగంగా పని చేసింది. ఆ తరువాత పార్టీ నాయకత్వంలో రాడికల్ విద్యార్థి సంఘం, రాడికల్ యువజన సంఘం, రైతు కూలీ సంఘం మొదలయిన సంఘాలకు జననాట్యమండలి పాట తోడయ్యింది. ఈ సంఘాలతో జననాట్యమండలి ఏ రకంగా మమేకం అయిందో ఆ సంఘాల కార్యచరణ నుంచి ఆయా వర్గాల, సెక్షన్ల సమస్యలను తెలుసుకుంటూ వాటిని ఏ విధంగా కళారూపాలలో పొందుపరచిందో జననాట్యమండలి యాభై వసంతాల చరిత్ర పుస్తకంలో వివరంగా రాసాం. ఆనాటి పాటలే ఇందుకు నిదర్శనం.

ఇతర గ్రూపులకు సంబంధించిన సాంస్కృతిక సంఘాలతో కలిసి ప్రదర్శనలు ఇచ్చింది జననాట్యమండలి. అరుణోదయ అందులో ముఖ్యమైనది. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో ప్రజలను కూడగట్టడానికి ఉపయోగపడిన ధూం..ధాం ప్రదర్శనలలో ఆహార్యంతో సహా నూతన కళారూపాల ప్రదర్శనకు జననాట్యమండలే ప్రేరణగా ఉన్నది. మొత్తంగా చూసుకున్నప్పుడు నూతన ప్రజాస్వామిక విప్లవంలో భాగంగా నూతన ప్రజాస్వామిక సంస్కృతిని పెంపొందించేందుకు కృషి చేస్తున్న వివిధ విప్లవ సాంస్కృతిక సంస్థలతో కలిసి పని చేసింది. అయితే, ఐక్య కార్యచరణ కోసం మరింతగా కృషి చేయవలసి ఉండె.

దేశవ్యాప్తంగా విప్లవ సాంస్కృతిక సంఘాలతో కలిసి ప్రదర్శనలు ఇచ్చింది. ఈక్రమంలో ఆసంఘాలతో అనుభవాలను ఇచ్చి పుచ్చుకుంది. పార్టీ మార్గదర్శకత్వంలో ఏర్పడిన 'అఖిల భారత విప్లవ సాంస్కృతిక సమితి' (ఏఐఎల్ఆర్‌సి) వ్యవస్థాపక సభ్య సంస్థగా ఉన్నది. తమిళనాడు, కర్నాటక రాష్ట్రాలలో, మహారాష్ట్రలో ప్రధానంగా నేటి ముంబయ్ నగరంలో విప్లవ సాంస్కృతిక సంఘాలు ఏర్పడ్డాయి. దక్షిణాది రాష్ట్రాలలో జననాట్యమండలి పాటలను ఆయా భాషాలలోకి అనువదించుకున్నారు. మహారాష్ట్రాలో అమరుడు కామ్రేడ్ విలాస్ గోగ్రే మరాఠీలో, హిందీలో స్వయంగా పాటలు తయారు చేసి పాడేవాడు. అయన రచయితగా అహ్వాన్ నాట్యమంచ్ ఏర్పడి పని చేసింది. ఢిల్లీలో నిశాంత్ అనే సంస్థ ప్రధానంగా నాటికలపై, స్ట్రీట్ ప్లేలపై కేంద్రీకరించి ప్రదర్శించేది. బిహార్ రాష్ట్రంలో కామ్రేడ్ రామ్‌బలి యాదవ్, ఈ సంవత్సరం అమరుడు అయిన కామ్రేడ్ రాజ్‌కిషోర్‌లతో కలిసి కార్యక్రమాలు ఇచ్చింది జననాట్యమండలి. ఈ సంఘాలన్నింటి నుంచి నేర్చుకుంది.

**విప్లవోద్యమ విస్తరణలో జననాట్యమండలి చేసిన కృషి, నేడు కొనసాగుతున్న దండకారణ్యం, బిహార్, జార్ఖండ్ రాష్ట్రాల సాంస్కృతిక రంగాలపై జననాట్యమండలి ప్రభావం గురించి చెప్పండి**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో బలపడుతున్న పార్టీ 1980 నాటికి గెరిల్లా జోన్ పర్స్‌పెక్టివ్‌ను రూపొందించుకుని అటవి ప్రాంతంలోకి ప్రవేశించింది. విశాఖ-తూర్పు గోదావరి జిల్లాల మన్యం అడవిలోకి, గోదావరి, ప్రాణహితలు దాటి మహారాష్ట్ర గఢ్‌చిరోలి జిల్లా అహిరి ప్రాంతానికి, మరో పక్క ఉమ్మడి మధ్యప్రదేశ్‌లో బస్తర్ ప్రాంతంలోకి అడుగిడిన తొలి రోజులలో జననాట్యమండలి పాటతో ప్రజలలోకి వెళ్ళాయి సాయుధ దళాలు. ప్రజలకు పరిచయం అవుతూ, సంఘం ఏర్పరచుకోవలసిన అవసరం గురించి చెప్పాలి. అప్పుదు 'రండిరో కూలన్న/సంఘం పెడదాము సంగతేందో చూద్దాము ....' అన్న పాటను స్థానిక ఆదివాసీ భాషలలోకి మార్చుకున్నారు. కోయ భాషలో 'వాల్రాటురో కూలి దాదా/సంగం వాటకల్ సంగతి బాత ఊడకల్ ' అని, కువ్వి భాషలో 'వాదుడే కూలి దాదా/సంగం ఇట్టినోవ సంగతేనయ్ సినికినొవా...' అని రాసుకున్నారు. ఇలాగే మరికొన్ని పాటలు.

ఇతర రాష్ట్రాలలో మైదాన ప్రాంతాలు, నగరాలలో కార్మికులు, కర్షకులలో పని చేసేందుకు విస్తరించిన సెంట్రల్ ఆర్గనైజర్‌లకు కూడా తోడ్పాటునందించింది. నేటి ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం భిలాయ్‌లో ఉక్కు పరిశ్రమ కార్మికులలో కార్యక్రమాలు ఇచ్చింది. ఇక్కడ తెలుగు ప్రజలు అధికంగా ఉండేవారు. 1985లో ఆంధ్రప్రదేశ్‌లో 'ఆట, పాట, మాట బంద్ ' చేసిన ఎన్‌టీఆర్ ప్రభుత్వ నిర్బంధ కాలంలో విరసం సభ్యులు, జననాట్యమండలి సభ్యులు కలిసి ఆల్ ఇండియా టూర్ చేసారు. మధ్యప్రదేశ్ నుంచి మహారాష్ట్ర చంద్రాపూర్‌లో మజ్దూర్ షేత్‌కారీ సంగఠన్ మహాసభకు హాజరు కావడం కోసం వెళ్ళిన వీరిని అక్కడి ప్రభుత్వం నిర్బంధించింది. 45రోజుల తరువాత కేసులు పెట్టి విడిచిపెట్టింది.

ఇక పరిచయాలు లేకుండానే, కలకత్తా, బిహార్, రాష్ట్రాల నగరాలలో వీధులలో పాటలు పాడుతూ ఉపన్యాసాలు ఇస్తూ సాగింది ఈ టూర్. ఈ రకంగా ఉద్యమ ప్రచారానికి, ఆ తరువాత కాలంలో ఇలా వచ్చిన పరిచయాలను సంఘటితం చేసుకుంటూ ప్రజా సంఘాల, ప్రజా పోరాటాల నిర్మాణానికి దోహదం చేసింది. తిరిగి 1990-91లలో ఆల్ ఇండియా టూర్ చేస్తున్న జననాట్యమండలి కార్యక్రమాలకు ఎక్కడికక్కడ అడ్డుపడ్డారు.

ఇక దండకారణ్యం, జార్ఖండ్ రాష్ట్రాలలో ఇప్పుడు పని చేస్తున్న విప్లవ సాంస్కృతిక సంఘాలతో జననాట్యమండలి సంబంధాలకు వస్తే

ఈ సంఘాలు పని ఆరంభించే, రెండు పార్టీలు విలీనమై సాస్కృతిక సంఘాల అనుభవాలు ఇచ్చి పుచ్చుకునే నాటికి జననాట్యమండలి బహిరంగ కార్యక్రమాలు నిలిచిపోయాయి. వివిధ రాష్ట్రాల సాంస్కృతిక సంఘాల అనుభవాలను క్రోడీకరించి విప్లవ సాంస్కృతికోద్యమాన్ని ముందుకు నడిపించేందుకు పార్టీ 2002లో అఖిల భారత సాంస్కృతిక వర్క్ షాప్ నిర్వహించింది. ఈ వర్క్ షాప్‌లో అఖిల భారత సాంస్కృతిక పర్‌స్పెక్టివ్‌ను ప్రతినిధుల ముందుంచింది. 2004లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు, విలీన సందర్భంగా ఏర్పాటు చేసిన సభలలో ఇచ్చిన కార్యక్రమాలు ఆఖరువి. గెరిల్లా జోన్లలో జననాట్యమండలి సాయుధ దళాలుగా కొనసాగింది. వీరి నుంచి ప్రతినిధులు దండకారణ్యంలో పని చేస్తున్న చేతన నాట్యమంచ్ ప్రతినిధులతో కలసి జార్ఖండ్ వెళ్ళారు. ఈ సంఘాల మధ్య కళారూపాల అనుభవాలను ఇచ్చి పుచ్చుకనే క్రమం కొనసాగింది. అలాగే ప్రదర్శనలో, పాట రచనలో జననాట్యమండలి అనుభవం, కృషి ఈ సంఘాలకు, ప్రజాస్వామిక, విప్లవ సాంస్కృతిక సంఘాలకూ ఎప్పటికీ ఉపయోగపడుతునే ఉంటుందనడంలో సందేహం లేదు.

**జననాట్యమండలి సాధించలేకపోయినది ఏమిటి?**

జననాట్యమండలిని 1980 నాటికయినా ప్రజాసంఘంగా నిర్మించి ఉండవలసినదని పార్టీ 1995లో రూపొందించిన సాంస్కృతిక పర్‌స్పెక్టివ్‌లో పేర్కొంది. జననాట్యమండలి విప్లవ ప్రచారం చేస్తూ విస్తృతమైన పరిచయాలు పొందింది, విప్లవంలోకి యువతని ప్రేరేపించింది. కోట్లాది ప్రజలలో ఉత్తేజం నింపిన జననాట్యమండలి పట్ల ఆకర్షితులైన కళాకారులను ప్రజాసంఘాల నిర్మాణాలలోకి ఇముడ్చుకుని, నిర్మాణ పరంగా బలోపేతం కాలేకపోయింది. ఈ అవసరాన్ని గుర్తించే నాటికి జననాట్యమండలిపై ఫాసిస్టు నిర్బంధం విరుచుకుపడింది. దాంతో ఈకృషి చేయలేక పోయింది. అలాగే నిర్బంధంలో సాంస్కృతిక రంగ కృషి ఏయే రూపాలలో కొనసాగించాలన్నది మరింత స్పష్టంగా ఉండవలసింది. 90వ దశకంలో కొంత కృషి జరిగినప్పటికీ నాటికలు, స్ట్రీట్ ప్లేలను జననాట్యమండలి విస్తృతంగా వినియోగించుకోలేక పోయింది. జననాట్యమండలిలో ఉన్న మహిళా కళాకారులను మరింత సృజనాత్మకంగా, ప్రభావవంతంగా ఎదిగించు కోవడంలో కేంద్రీకరణ తక్కువగా ఉన్నది. జెఎన్నెంలోకి మరింత మంది మహిళా కళాకారులను తీసుకురావడం, వారిని అభివృద్ధి చేసుకోవడంలో కృషి తక్కువగా ఉన్నది. కొన్ని మంచి పాటలు వచ్చినప్పటికీ మహిళా సమస్యలపై వచ్చిన పాటలు కూడా తక్కువే.

**ప్రస్తుత పరిస్థితిలో జననాట్యమండలి లాంటి సంస్థ ఆవశ్యకత ఏ రకంగా ఉంది? ప్రజా సాంస్కృతిక సంస్థలకు, కళాకారులకూ మీ సందేశం ఏమిటి?**

పాలక వర్గాల్లో ఏముఠా అయినా సామ్రాజ్యవాదం, దళారి నిరంకుశ బడాబూర్జువా, బడా భూస్వామ్య వర్గాల కొమ్ముకాస్తు ప్రజలను దోపిడీ పీడనలకు గురి చేస్తున్నప్పుడు, కవులు, కళాకారులపై, విప్లవ కళలపై, రచనలపై ప్రతిబంధకాలు, నిషేధాలూ అమలు చేస్తున్నాయి. పాలక వర్గాలు అనుసరించే ఫాసిస్టు అణచివేత, సమాజంలో అణచివేత వలన, విప్లవ సాయుధ పోరాట రాజకీయలను ప్రచారం చేసే జననాట్యమండలి లాంటి సంస్థను ఈ రోజు బహిరంగంగా నడపడం సాధ్యం కాదు. అయితే మారిన పరిస్థితులకు అనుగుణంగా వివిధ సంస్థలు విప్లవ ప్రచారాన్ని కొనసాగించడానికి ముందుకు వస్తున్నాయి. అలాగే జననాట్యమండలి కూడా సాయుధ రూపంలో తనదైన శైలిలో ప్రచారం చేసింది. దోపిడి పాలక వర్గాలను బహిర్గతం చేస్తూ విభిన్న తరహాలలో నిర్మాణము, ప్రచారమూ చేపట్టవలసిన అవసరం ఉంది.

కళాపరంగా అనుకున్నప్పుడు, ప్రత్యేక తెలంగాణా రాష్ట్ర ఉద్యమం కోసం ఎందరో కళాకారులు కృషి చేసారు. వీరిలో కొద్ది మంది ఆ తరువాత దోపిడి ప్రభుత్వానికి అమ్ముడు బోయారు. సినిమాలలో, యూట్యూబ్‌లో గాయకులయ్యారు. అత్యధికులు నిరాదరణకు గురి అయ్యారు. ఇటువంటి కళాకారులకు, తరతరాలుగా జానపద కళా రీతులను పెంచి పోషిస్తున్న జానపద కళాకారులకు ప్రజలు, ప్రజాస్వామిక, విప్లవ సాంస్కృతిక ఉద్యమం మద్దతును అందించాలి. అలాగే వీరందరూ ఏకమై ప్రజాస్వామిక, విప్లవ తెలంగాణ కోసం పోరాడాలి.

రాజకీయంగా చూస్తే, ఇవాళ దేశంలో బ్రాహ్మణీయ హిందూత్వ ఫాసిజం స్వేచ్ఛగా మాట్లాడే కనీస హక్కును కూడా హరించివేస్తున్నది. ప్రజాపక్షం వహించే మేధావులను భీమా కోరేగాం కుట్ర కేసులో ఇరికించి బెయిల్ కూడా ఇవ్వకుండా జైలులో నిర్బందించింది. జైలు నియమాల ప్రకారం అనారోగ్యంతో బాధ పడుతున్న వారికి కనీస సదుపాయాలు అందించకుండా హత్య చేస్తున్నది. ప్రజలు తమ జీవనం కోసం, మౌలిక హక్కుల కోసం ప్రశ్నిస్తుంటే, పోరాడుతుంటే వారిని క్రూరంగా అణచివేస్తున్నది. భారతదేశాన్ని 'హిందుత్వ రాజ్యం'గా మార్చివేయడానికి 'నయా భారత్' పేరుతో హిందూత్వ ఎజెండాను అమలు చేస్తున్నది.

సామ్రాజ్యవాద విష సంస్కృతిని పెంచి పోషిస్తున్నది. భూస్వామ్య, కాషాయ సంస్కృతిని రకరకాల రూపాలలో ప్రవేశపెట్టేందుకు ప్రయత్నిస్తున్నది. ఇప్పుడు ప్రజలు తమకు సహకరిస్తున్నారని, ఇక దేశాన్ని తమకు కావలసిన విధంగా మలుస్తామని రాష్ట్రీయ స్వయం సేవక్ ముఖ్యుడు మోహన్ భగావత్ ఇటీవల ఒక ఉపన్యాసంలో పేర్కొన్నాడు. బ్రాహ్మణీయ హిందూత్వ ఫాసిస్టు శక్తులు ఏ రకంగా మరింత పెట్రేగి పోబోతున్నాయో దీనిని బట్టి అర్థం చేసుకోవచ్చు.

ఈ పరిస్థితిలో బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిజానికి వ్యతిరేకంగా విశాల సాంస్కృతిక ఉద్యమాన్ని నిర్మించడంలో నేడు దేశంలో విప్లవ సాంస్కృతిక సంఘాల, కళాకారుల, యావత్తు విప్లవ ప్రజాస్వామిక సంస్థల కర్తవ్యం. సాంస్కృతిక సంఘాలు బ్రాహ్మణీయ హిందూత్వ ఫాసిజానికి వ్యతిరేకంగా నూతన సృజనాత్మక కళారూపాల ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలి. ప్రజాస్వామిక సాంస్కృతిక సంఘాల సామ్రాజ్యవాద, దళారీ నిరంకుశ బడా భూస్వామ్య వర్గాల దోపిడీ పరిపాలనకు ఉపయోగపడే సంస్కృతికి వ్యతిరేకంగా ప్రజాస్వామిక సంస్కృతిని పెంపొందించేందుకు కృషి చేయాలి. విప్లవ సాంస్కృతిక సంఘాలు నూతన ప్రజాస్వామిక సంస్కృతిని పెంపొందంచడంపై కేంద్రీకరించాలి.

ప్రజల కోసం, దేశం కోసం ఆలోచించే మేధావులు, కళాకారులు, రచయితలూ ఆ దిశగా కృషి చేస్తారని ఆశిస్తున్నాను. లాల్‌సలామ్.!

సిద్ధాంత వ్యాసం

# సైనిక తర్ఫీదు వాస్తవికంగా ఉండాలి

## 1943 ఆగస్టు 18 — కామ్రేడ్ ఛూటే

మన సైన్యాలు ఇంకా మెరుగైన శిక్షణ పొందడం, పోరాట సామర్థ్యాన్ని పెంపొందించుకోవడం అవి దేశ వ్యాప్తమైన బలమైన సైన్యంగా పార్టీ నాయకత్వం కింద అజేయమైన, నిత్య విజయవంతమైన సైన్యంగా తయారుకావడం ఎంతైనా అవసరం. సాపేక్షికంగా స్థిరమైన పరిస్థితులు ఉన్న బలగాల విషయంలో ఇది మరీ ముఖ్యమైంది.

అనేక విషయాల్లాగే సైనిక బోధన వాస్తవం మీద ఆధారడి ఉండాలి. వాస్తవాల నుంచే మనం సత్యాన్ని తెలుసుకోవాలి. లేకపోతే మన కృషికి వ్యతిరేక ఫలితాలే వస్తాయి. ఉదాహరణకు మన బలగాలు ఏమేం నేర్చుకోవాలి. వాటిని ఎలా బోధించాలి, ఎవరు బోధించాలి, మొదలైన విషయాలు ఆ సైన్యానికి ప్రస్తుతం ఉంటున్న వాస్తవ పరిస్థితుల మీద ఆధారపడే నిర్ణయించాలి. ఈ అంశాల గురించి మనకు స్పష్టత లేకపోతే, లేక మనం తప్పుడు వైఖరిని అవలంభిస్తే మన శిక్షణా కృషి విఫలమౌతుంది.

మన సైన్యంలో వివిధ యూనిట్లు వేర్వేరు సమయాలలో ఏర్పాటు అయ్యాయి. కొన్నిటికి మెరుగైన ఆయుధాలు, పరికరాలు ఉండగా మరి కొన్ని చాలా నాసీ రకమైనవి. కొన్ని సైన్యాలు ప్రతిఘటనా యుద్ధంలో, యుద్ధ రంగంలో రక్తతర్పణం చేస్తున్నాయి. మరి కొన్ని శత్రు శ్రేణులకు వెనుక తట్టున ఉండి పోరాడుతున్నాయి. ఇంకా మరి కొన్ని షాన్సి–కాన్సు –నింగ్సియా సరిహద్దు ప్రాంతంలో నదీ ముఖాన కాపలా కాస్తూ వాయువ్య రంగానికి రక్షణ కల్పిస్తున్నాయి. ఏమైనా మొత్తం మీద అన్ని బలగాలకూ ఒకే సామాన్య ధైర్యం ఉంది. ఆ బలగాలన్నీ కూడా చైనా కమ్యూనిస్టు పార్టీ నాయకత్వం కింద సుదీర్ఘమైన పోరాటాలు చేసి శిక్షణ పొంది ఉన్నవే. వాటికి విస్తారమైన పోరాట అనుభవం ఉంది. కొంత స్థాయిలో అవి మిలటరీ పరిపక్వతను కూడా సాధించాయి. అయితే అస్థిరంగా ఉండే మన పరిస్థితుల మూలంగానూ, తరచుగా పోరాటాల్లో పాల్గొంటూ ఎంతో కష్టభూయిష్టమైన మిలటరీ విధులు నిర్వహిస్తూ ఉండడం వల్లనూ గతంలో శిక్షణలో ఉండే అనేక లోపాల మూలంగానూ అనేక మౌలిక విషయాలను క్రమబద్ధంగానూ తగినంత క్షుణ్ణంగానూ బోధించలేదు. లేదా ఆ విషయాల్లో బాగా సాధన చెయ్యలేదు. మన బలగాలు 'క్యాడర్ల కోర్' (ఆఫిసర్ల శిక్షణ పొందిన నాయకులతో కూడినవి) కావు. అలాగని కొత్త రిక్రూట్లు కాదు. కొత్తగా చేరిన వాళ్ల శిక్షణకు ఉపయోగించే పద్ధతులను వీరికి వర్తింప చెయ్యలేము. దాన్నే బోధించాలి. సాధారణ సూత్రాలను కాక నిర్దిష్టమైన విషయాలను బోధించాలి. ఈ శిక్షణలో ఎత్తుగడల సూత్రాలూ సాధనకు తోడ్పడని విషయాలు బోధించకూడదు. ఈ శిక్షణ నిర్దిష్టమైన మౌలిక విషయాలనే నొక్కి చెప్పాలి. మొట్టమొదట సైనికులలో ప్రతి ఒక్కరికి తమ ప్రత్యేకతలపై పట్టు సంపాదించే శిక్షణనివ్వాలి. రైఫిలు పట్టుకునే వారు దానిని ఎలా ఉపయోగించాలో, దాన్ని ఎలా జాగ్రత్తగా కాపాడుకోవాలో క్షుణ్ణంగా నేర్చుకోవాలి. గురి చూసి కాల్చడంలోనూ, బాయొనెట్ 1943 ఆగష్టు 18, యానాన్‌లో మొట్టమొదట ఇది ప్రచురితమైంది.

ఛార్జింగ్‌లోనూ నైపుణ్యం సంపాదించాలి. హ్యాండ్ గ్రేనేడ్స్ ఉపయోగించేవారు వాటిని విసరడంలో నిపుణులు కావాలి. మెషిన్ గన్లు, ఫిరంగులు ఉపయోగించేవారు కూడా వాటిలో నైపుణ్యం సంపాదించాలి. ఆయుధాలను సక్రమంగా ఉపయోగించడమూ, మనిషి, మెళుకువలూ సన్నిహితంగా సమైక్యం కావడమూ ఎంతైనా అవసరం. ఆయుధాలు ఉండి వాటిని ఎలా ఉపయోగించాలో తెలియని వాళ్లందరికి అందుకు అవసరమైన నేర్పును బోధించాలి. ముఖ్యమైన మౌళిక అంశాలను ఇప్పటికి గ్రహించినవాళ్లు తాము నేర్చుకున్న విషయాల్ని సమీక్షించుకోవాలి. రాజకీయ సిద్ధాంతాలు నేర్చుకోవడం, రాతా, చదువు నేర్చుకోవడం, ఎత్తుగడలు, వ్యూహానికి సంబంధించిన సాధారణ సూత్రాలు వేరు. ఆయుధాల్ని, పరికరాల్ని ఎలా ఉపయోగించుకోవాలో నేర్చుకోవడం వేరు. అది నేర్చుకోవడానికి కావాల్సింది ఉపన్యాసాలు ఇవ్వడం కాక టెక్నిక్‌ను క్షుణ్ణంగానూ, ఖచ్చితంగానూ తరిచి తరిచి పట్టు సంపాదించే నిరంతర సాధన అవసరం. సాధన కంటే పాఠాలు చెప్పడానికి ఉపన్యాసాలకూ ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చి గత పొరపాటును తప్పనిసరిగా సవరించుకోవాలి. సైనికుడికి ఇచ్చే సాంకేతిక శిక్షణతో సూత్రాలను వివరించే ఉపన్యాసాలు కొద్దిగా ఉంటే సరిపోతుంది. కావాల్సిందల్లా ఈ సూత్రాలను సాధన చెయ్యడం ద్వారా ఆ టెక్నిక్‌పై పూర్తి పట్టు సంపాదించడం. కేవలం సూత్రాలు నేర్చుకున్నంత మాత్రాన టెక్నిక్‌ను సమర్ధవంతంగా ఉపయోగించలేము. ఉదాహరణకు బాయొనెట్ ఛార్జింగ్ ఎంతగానో సాధన చేస్తే తప్ప అందుకు తగిన బలం పెంపొందదు. నువ్వు శత్రువు మీదపడి వాణ్ణి చిత్తు చెయ్యలేవు. గురి చూసి కాల్చడం సాధన చెయ్యనిదే గురి కుదరదు. నువ్వు శత్రువుని చంపలేవు. ఎంతో సాధన చెయ్యనిదే గ్రేనేడ్ ఎక్కువ దూరం పోదు. టార్గెట్‌ను తాకదు. ఏదైనా ఒక నైపుణ్యం ఉన్న వాళ్ళు శత్రువును దెబ్బతీసే నష్టపరిచే విధంగా ఉపయోగించ లేకపోతే అందులో వాళ్లకు పూర్తి విశ్వాసమూ కుదరదు. వాళ్ల పోరాట సామర్థ్యం పెరగవలసినంతగానూ పెరగదు. బూర్జువా వ్యూహ కోవిదులు టెక్నిక్ పాత్రను ఎంతగానో నొక్కి చెబుతారు. 'టెక్నిక్‌పై బాగా పట్టు సంపాదించడం ద్వారా మాత్రమే గట్టి మనోనిబ్బరం ఏర్పడగలదు' అని వాళ్లంటారు. మనం ఆ విషయాన్ని ఇంకో విధంగా చూసాం. గొప్ప మనో నిబ్బరంతో పాటు టెక్నిక్‌పై గట్టి పట్టును కూడా జోడించాలి. అని మనం చెబుతాం. ఎందుకంటే మన విప్లవ సైనికులకు ఇప్పటికి గొప్ప మనోనిబ్బరం ఉంది. కష్టాలకు కానీ, ప్రమాదాలకు కానీ వాళ్లు భయపడరు. వారు ఎల్లప్పుడు శత్రువుపై దూకడంలో మొదటి వారుగానూ, వెనక్కు తగ్గడంలో చివరి వారుగానూ ఉంటారు. చావును ఈక కన్నా తేలికగా చూస్తారు. అయితే మన రాజకీయ

ఆధిక్యత మూలంగా మన బలగాలకు బలహీనమైనదని కూడా మనం గుర్తించాలి. ఆ బలహీనతకు కారణం మన ఆయుధాలూ, పరికరాలూ శత్రువు ఆయుధాల కంటే నాసిరకమైనవి కావడం మాత్రమే కాదు. మన కామ్రేడ్స్‌లో అనేక మంది మనకున్న వాటిని ఉపయోగించడంలో పూర్తి పట్టు సంపాదించకపోవడమే అందుకు మరింత ముఖ్యమైన కారణం. తత్ఫలితంగా ఎంతో మంచి కామ్రేడ్స్ అనవసరంగా చనిపోయారు. అనేక సందర్భాల్లో అందుకు అవకాశం ఉండి కూడా, శత్రు బలగాలను పూర్తిగా తుడిచి పెట్టలేకపోయాం. రక్తంతో రాసి ఉన్న ఈ పాఠాన్ని మనం ఎన్నటికి మర్చిపోకూడదు. నైపుణ్యాలపై మనం ఇంకా గట్టి పట్టు సంపాదించగలిగితే గొప్ప మనో నిబ్బరానికి తోడు మంచి నైపుణ్యాన్ని కూడా జత చెయగలిగితే మన బలగాల సాధారణ ఉత్తేజమూ, మనోనిబ్బరమూ ఇప్పటి కంటే ఇంకా చాలా పెరుగుతుందని ఖచ్చితంగా చెప్పవచ్చు. వారి విశ్వాసమూ పోరాట పటిమా మరింతగా పెంపొందుతాయి. శత్రువుపై వారు ఇంకా పెద్దదెబ్బ తీసీ ఎక్కువగా నష్టపర్చ గల్గుతారు. తమ నష్టాల్ని చాలా వరకు తగ్గించుకో గల్గుతారు. మనం టెక్నికల్ శిక్షణ అంటున్నదాన్లో ఉండేది ఏదో కొత్త లేక ఆధునిక సాంకేతిక జ్ఞానం కాదు. ఇప్పటికే వాడుకలో ఉన్న టెక్నిక్‌లపై గట్టిపట్టు సంపాదించి, ప్రస్తుత పోరాట పరిస్థితుల్లో ప్రతీ యోధుడూ తన యూనిట్లో ఇతరులతో పాటుగా పోరాడగలగడం లేదా యూనిట్ నుంచీ విడిపోయినప్పుడు తనంత తానుగా ఒక్కడే పోరాడగలగడం, అందుకు తగినంతగా టెక్నిక్‌పై పట్టు సంపాదించుకోవడం అనేది మాత్రమే. అయితే మన ఎనిమిదవ మార్గ సైన్యామూ నూతన నాలుగవ సైన్యమూ త్వరలోనే కొన్ని కొత్త సాధనాలను సమకూర్చుకుని వాటితో శత్రువును ఇంకా ఎక్కువగా నష్టవర్చగలవనీ, ఆ విధంగా దేశానికి మరింత సేవ చెయ్యగలుగుతాయనీ మనం ఆశిద్దాం. ఒక రోజు వాటికి ఆ కొత్త సాధన సంపత్తి సమకూరుతుందనే మన విశ్వాసం. అయితే అవి ఆకాశం నుంచి ఊడిపడతాయనే భ్రమ మనకేమీ లేదు. మన సైన్యాలకు, ముఖ్యంగా క్యాడర్లకు, కొత్త టెక్నాలజి గురించి కొన్ని ప్రాథమిక విషయాలను బోధించడంలో తప్పులేదు. కాని ఇప్పుడు మనకు ఉన్న వాటిని ఉపయోగించడంపై గట్టిపట్టు సంపాదించడమే మన ప్రధాన కర్తవ్యం. ప్రతీ యోధుడు తన ఆయుధాన్ని నైపుణ్యంగా ఉపయోగించగల్గితే దాని శక్తిని సంపూర్ణంగా ఉపయోగించగల్గితే, మన శిక్షణ అ పూర్వమైన విజయం సాధించినట్టే.

అన్ని ఇతర విషయాల మాదిరిగానే టెక్నిక్‌లు నేర్చుకోవడం కూడా క్రమబద్ధంగా కింది స్థాయి నుంచి పై స్థాయికి తేలిక దశ నుంచి క్లిష్ట దశకు క్రమంగా కొనసాగాలి. ఉదాహరణకు, తుపాకి కాల్చడంలో గురి చూడడం నేర్చుకునేటప్పుడు మొదట తక్కువ దూరంలో ఉండే టార్గెట్‌తో ప్రారంభించి క్రమక్రమంగా టార్గెట్ దూరం పెంచాలి. విన్యాసాలు నేర్చుకునేటప్పుడు మొదట సులువుగా సూటిగా ఉండే కదలికలు ఆ తర్వాత క్లిష్టమైనవి నేర్చుకుంటూ ముందుకు పోవాలి. మనం ఏదైనా అధ్యయనం చేసేటప్పుడు దానిని లోతుగా గట్టిగా నేర్చుకోవాలి. దానిపై పూర్తి పట్టు సంపాదించాలి. ఏదైనా ఒక విషయంలో బాగా నైపుణ్యం సాధించిన తర్వాతనే వేరొక విషయంపై దృష్టి మరల్చాలి. ఈ విధంగా మాత్రమే పైన చెప్పినట్టుగా నేర్చుకునే దశలు కచ్చితంగానూ బలంగానూ నైపుణ్యంగానూ ఉండి నేర్చుకునేవారి నమ్మకాన్ని, ధైర్యాన్ని పెంపొందిస్తాయి. మనం చేసే కృషి అరకొరగా ఉండకూడదు. కేవలం రాశిని మాత్రమే చూసుకుని గుణాన్ని నిర్లక్ష్యం చెయ్యకూడదు.

సైన్యంలో టెక్నికల్ తర్ఫీదు విజయవంతంగా ఉండడానికి మరో రెండు విషయాలు అవసరం. మొదటిది, మిలటరీ క్రీడలో ఎక్కువగా పాల్గొనేలా ప్రోత్సహించి తద్వారా శరీరదారుఢ్యం, సైనిక స్ఫూర్తి పెంపొందేలా చూడాలి. రెండోది, మిలటరీ డ్రిల్లు సాధన పెంపొందించడానికి గాను నిర్మాణయుతమైన క్యాంపెయిన్ కొనసాగించాలి. ఉదాహరణకు, ఒక కంపెనీని లేదా రెజిమెంటును ఒక యూనిట్‌గా తీసుకుని, అందులో అందరి కంటే బాగా గురి చూసి కాల్చేవారినీ అందరి కంటే గ్రెనేడ్ బాగా విసిరే వారినీ, బాయోనెట్ ఛార్జి బాగా చేసేవారినీ ఆదర్శయోధులుగా ఎంపిక చేసి, మిగతా వారంతా వారిని అదర్శంగా తీసుకుని కృషి చేసేటట్టు ప్రోత్సహించాలి. వారిని "షార్ప్ షూటర్స్", 'గ్రెనేడ్ వీరులు' వగైరా పేర్లతో పిలవచ్చు. ఇటువంటి వారిని సైన్యం ఒక పద్ధతి ప్రకారం అభివృద్ధి చెయ్యాలి. వారికి వస్తు రూపేణా తదితర విధాలా కూడా బహుమతులివ్వడం, సమావేశాల్లోను, పత్రికల్లోనూ వారి వీర కృత్యాలను వర్ణించి చెప్పడం వగైరా పద్ధతుల్లో వారిని ప్రోత్సహించాలి. మన సైనికులందరూ నైపుణ్యాల మీదా పట్టు సంపాదించడం ఒక గొప్ప గౌరవంగా భావించేటట్టు నమూనా యోధుల్ని ఆదర్శంగా భావించి వారిలా తయారు కావాలని కోరుకునేటట్టు మనం చూడాలి. ఆవిధంగా పోటీపడి నేర్చుకునే వాతావరణాన్ని మనం కల్పించాలి. అలా చెయ్యడంలో ఒక కంపెనీని కానీ రెజిమెంటుని గానీ యూనిట్‌గా తీసుకుని, కనీసమైన కొన్ని ప్రమాణాలు ఏర్పరచుకుని ప్రతీవారూ తప్పనిసరిగా ఆ స్థాయిని అందుకునేటట్టు చూడాలి. ఉదాహరణకు, గురి చూసి కాల్చడంలో నూరూ లేదా నూటా యాభై మీటర్ల దూరంలో యాభై సెంటీ మీటర్ల వృత్తంతో టార్గెట్ ఏర్పాటు చేసుకుని, పరీక్ష పాస్ కావాలంటే ప్రతీ ఒక్కరు యాభైనుంచి డెబ్భై శాతం కరక్టుగా కొట్టాలని నియమం పెట్టుకోవచ్చు. క్యాంపెయిన్ ఈ విధంగా నిర్వహిస్తే వ్యక్తి సాధించే విజయం మొత్తం సమిష్టి సాధనతో ముడిపడి ఉండి, ఏ ప్రత్యేక వ్యక్తికి అనవసర ప్రాధాన్యం కల్పించకుండా ఉంటుంది. మిగతా పనుల విషయంలో మాదిరిగానే ఇటువంటి నేర్చుకునే క్యాంపెయిన్‌లలో కూడా బాగా నేర్పే వారికి అలాగే బాగా నేర్చుకునే కామ్రేడ్స్‌కు బహుమతులు ఇవ్వవచ్చు. బాగా వెనుకబడ్డ వాళ్లను లేదా బుద్ధి పూర్వకంగానే నేర్చుకోకుండా ఎగ్గొట్టే వాళ్లను తటపటాయింపులు లేకుండా విమర్శించాలి. సామూహిక పోరాట సమావేశాలలో కూడా చర్చించాలి. గెరిల్లా అలవాట్లను విడనాడి, (ప్రచురణ కర్తల నోట్ అవసరమనుకుంటే రాయాలి) ప్రతీ ఒక్కరూ అధ్యయనానికి ప్రాధాన్యత ఇచ్చి, శ్రద్ధ వహించి అందులో చురుకుగా పాల్గొనడం ఎంతైనా అవసరం. అలా కాకుంటే శిక్షణలో ఒక పెద్ద ఊపు తీసుకురావడం అసాధ్యం.

ఇక టీచర్సు విషయానికి వస్తే మనకున్న క్యాడర్ల పైనే ఆధారపడాలి తప్ప ఎక్కడ నుంచో టీచర్లు రావాలని ఆశించకూడదు. అలా ఎక్కడ నుంచో నేర్పే వాళ్లు రావడం సాధ్యమూ కాదు. కోరదగినదీ కాదు. కొంతమంది కామ్రేడ్స్‌లో ఉన్న అలసత్వాన్ని, అజ్ఞానాన్ని, అసమర్థతనూ మనం తప్పనిసరిగా వ్యతిరేకించి, ప్రస్తుతం వారికున్న జ్ఞానం సరిపోదని

వారు ఇంకా నేర్చుకోవాల్సిన అవసరం ఉండదనీ వారు అర్థం చేసుకునేటట్టు చెయ్యాలి. అయితే పనిలో ఉంటున్న క్యాడర్లకు బోధించడానికి చాలినంత శిక్షణ లేదనే వాదం కేవలం మతి లేని మాట మన క్యాడర్లలో చాలా మంది మిలటరీ స్కూళ్లకు హాజరు కాలేదనేది, వారికి స్కూల్ చదువులు కూడా ఎక్కువగా లేవనేది నిజమే. వారి మాటలే, చేతలూ కూడా తరచుగా పల్లెటూరి బైతుల్లా ఉంటాయనేది కూడా నిజమే. వారు పాఠ్య పుస్తకాల నుంచి పాఠాలు బోధించలేరు. వారికి తెలియని నూతన సాంకేతిక విజ్ఞానాన్ని విశదీకరించలేరు. కానీ వారందరు పోరాట రంగంలో రాటుదేలిన అనుభవజ్ఞులు. పోరాడడంలోనూ తమ ఆయుధాలను ఉపయోగించడంలోనూ వారికి చాలా అనుభవమే ఉంది. అందువల్ల శిక్షణ కోసం మనం రూపొందించే ప్లాను వాస్తవికంగా ఉన్నంత కాలం, బోధనలో మన నాయకత్వం వారికి సహాయం చేస్తున్నంత కాలం మన క్యాడర్లు కేవలం నేర్చుకోగల్గడమే కాదు, చక్కగా నేర్పగలరు కూడా. అందులో మనకు పూర్తి విశ్వాసం ఉంది. మన శిక్షణ పథకం వాస్తవికంగా ఉందా లేదా, మనం నిర్ణయించుకునే లక్ష్యాలు సాధించడానికి అనువైనవి అవునా కాదా అనేది ప్రశ్న. వాస్తవిక వైఖరి తీసుకున్నప్పుడు మాత్రమే మనం సమస్యలను పరిష్కరించ గల్గుతాం అని అనుభవం రుజువు చేసింది. ఏ విషయంలోనైనా అదే నిజం. మిలటరీ తర్ఫీదు విషయంలో అది మరీ నిజం. ✪

## కార్మికులను వేధింపులకు గురి చేస్తున్న సింగరేణి యాజమాన్యం, టీబిజీకేఎస్ నాయకులు

సింగరేణి కార్మికుల సమస్యలు వర్ణణాతీతం. త్రాగు నీటి సరఫరా, రక్షణ కరువైంది. సింగరేణి క్వార్టర్స్ ఎప్పుడు కూలిపోతాయో తెలియదు. యూనియన్ నాయకులకు ఉచిత మస్టర్లు, ప్రమోషన్లు ఇవ్వడంతో కార్మికుల సమస్యలు పట్టించుకోకుండా యాజమాన్యానికి తొత్తులుగా మారారు. బదిలీల లిస్టులు తయారు అవుతున్నప్పుడు పద్ధతి పాటించకుండా డబ్బుల వసూళ్లకు పాల్పడుతున్నారు. డబ్బులు ఇచ్చిన వారిని ఆపుతూ, ఇవ్వని వారిని బదిలీ పేరిట వేధిస్తున్నారు. విధి నిర్వహణలో కార్మికులు ప్రమాదాలకు గురైతే యాక్సిడెంట్ రిపోర్టు రాయకుండా సింగరేణి యాజమాన్యం, యూనియన్ నాయకులు కార్మికులను వేధిస్తున్నారు.

10-15 సంవత్సరాలుగా పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు ఉద్యోగ భద్రత లేదు. అధికారులు, కాంట్రాక్టర్లు, యూనియన్ నాయకులు మమేకమై కార్మికులకు తక్కువ జీతాలను చెల్లిస్తూ కార్మికుల శ్రమను దోపిడి చేస్తున్నారు. కాంట్రాక్టు కార్మికుల నియామకాల్లోనూ అవినీతి చేస్తూ లక్ష యాభై వేల వరకు అధికారులు, టీబిజీకేఎస్ నాయకులు, కాంట్రాక్టర్లు కార్మికుల నుండి వసూలు చేస్తూ దోపిడి చేస్తున్నారు. మెడికల్ డిపార్ట్‌మెంట్‌కు చెందిన మహిళా కార్మికులపై మరియు వివిధ సెక్షన్‌లలో పని చేస్తున్న మహిళా కార్మికులపై అధికారులు, టీబిజీకేఎస్ నాయకులు లైంగిక వేధింపులకు గురి చేయడం, తెలంగాణాను తల్లి అని పిలుచుకుంటూ ఇలాంటి చర్యలకు పాల్పడడం సిగ్గుచేటు.

మెడికల్ బోర్డు పేరిటా 6 లక్షల నుండి 7 లక్షల వరకు అధికారులు మరియు యూనియన్ నాయకులు వసూళ్లకు పాల్పడుతున్నారు. సర్వీస్‌లో పని చేస్తున్న కార్మికుల వద్ద 5వేల నుండి 10,000 వరకు ప్రతినెల అధికారులు, టీ.బి.జీ.కేఎస్ నాయకులు, సూపర్ వైజర్లు వసూళ్లు చేస్తున్నారు. గుర్తింపు సంఘాల ప్రక్రియ మొదలైనప్పటి నుండి యాజమాన్యం గుర్తింపు సంఘాన్ని (టిబిజీకేఎస్) లోబర్చుకుని కార్మిక వర్గంపై పని ఒత్తిడి పెంచి కార్మికుల ప్రమాదాలకు, మరణాలకు కారణం అవుతున్నది. ఎన్నిక కాబడ్డ సంఘం నాయకులు ఉచిత మస్టర్లకు, పైరవీలకు, అక్రమ సంపాదనకు అలవాటు పడి అధికారులకు తాబేదారులుగా మారారు. సింగరేణిలో రాజకీయ పెత్తనం పెరిగి ప్రశ్నించిన కార్మికులను చార్జిషీట్ పేరిట లేదా షిఫ్టు చేంజ్‌ల పేరిట, బదిలీల పేరిట వేధిస్తూ అధికారులు కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారు.

5 సంవత్సరాల నుండి గుర్తింపు సంఘంగా కొనసాగుతున్న టిబిజీకేఎస్ నాయకులు గోలేటి నుండి బెల్లంపల్లి మందమర్రి, రామకృష్ణపూర్, శ్రీరాంపూర్, గోదావరిఖని ప్రాంతం, భూపాలపల్లి, కొత్తగూడెం ఏరియా వరకు టీబిజీకేఎస్ పిట్ స్థాయి నుండి ఏరియా సెంట్రల్ నాయకుల వరకు అందరూ కూడా కార్మికుల సమస్యలను గాలికి వదిలేసి అధికారులకు అండగా వుంటూ ప్రైవేటు దందాలకు పాల్పడుతున్నారు. గనులలో కార్మికులు ప్రాణాలు కోల్పోతున్నా నాయకులు పట్టించుకోకుండా అధికారులకు తప్పుడు రిపోర్టు చేరవేస్తూ కార్మికుల తప్పిదాల వల్లే ప్రమాదాలు సంభవించాయని కార్మికులపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారు.

టీఆర్ఎస్, ఎమ్ఎల్ఏ (మినిస్టర్స్)ల పాలకుల అండతో గోదావరిఖని ప్రాంతానికి చెందిన జనరల్ మేనేజర్ నారాయణ, టీఆర్ఎస్ గుండాల పైశాచిక దాడికి గురైన వైద్య సిబ్బందిని విచారణ పేరిట భయాందోళనకు గురి చేయడం, వేధించడం ప్రారంభించారు. అదే ప్రాంతానికి చెందిన మరో జనరల్ మేనేజర్ మనోహర్ అవినీతి అక్రమాలకు పాల్పడుతూ కార్మికులను బెదిరిస్తూ టీఆర్ఎస్ అండతో విర్రవీగుతున్నారు. మందమర్రి ప్రాంతానికి చెందిన జి.ఎమ్. శ్రీనివాస్, ఏజెంట్ వెంకటేశ్వరరావు టీఆర్ఎస్ అండదండలతో టీబీజికేఎస్ నాయకులను బ్రోకర్లుగా, దళారులుగా మార్చుకుని అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారు.

గతంలో కార్మికులను వేధింపులకు గురి చేసిన, అవినీతి అక్రమాలకు పాల్పడిన సింగరేణి యాజమాన్యానికి, యూనియన్ నాయకులకు సికాస నాయకత్వంలో కార్మికులు సంఘటిత పడి బుద్ధి చెప్పిన చరిత్ర సింగరేణి కార్మికులకు వుంది. అదే స్ఫూర్తితో అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న టీబిజీకేఎస్ నాయకులకు, వేధింపులకు గురి చేస్తున్న సింగరేణి యజమాన్యానికి సింగరేణి కార్మికులంతా ఐక్యంతో బుద్ధి చెప్పాలి. కార్మిక శక్తిని చాటి చూపాలి.

# ఆగిన మరమగ్గాలు అర్థాకలితో చేనేత కార్మికులు

రాష్ట్రంలో పూటగడవని స్థితిలో చేనేత కార్మికుల కుటుంబాలున్నాయి. అప్పుల బాధతో అనేక మంది ఆత్మహత్యలు చేసుకుంటున్నా పట్టించుకునే నాదుడే లేదు. ప్రభుత్వాలు ఎన్ని మారినా నేతన్నల బతుకులు మారడం లేదు.

సిరిసిల్ల అంటేనే ఉరిసిల్ల అని. నూలు పోగునే ఉరితాళ్ళుగా మార్చుకొని చావును కోరుకున్న బతుకులు అవి... చేతిలో పనిలేక సాంచెలపైనే తనువు చాలించిన జీవితాలు అవి... ఒక్కరా, ఇద్దరా... వందల మంది నేతన్నలను బలి తీసుకున్న పరిస్థితులు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే మా బతుకులు బాగుపడతాయని ఆశించిన నేతన్నలకు నిరాశే మిగిలింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిటీ టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా నేతన్న బ్రతుకులు మాత్రం ఎక్కడి వేసిన గొంగడి అక్కడే అన్నట్టుగా వున్నది.



మరమగ్గాల పరిశ్రమకు కేంద్ర బిందువు సిరిసిల్ల. సిరిసిల్లాలో 35 వేల మరమగ్గాల్లో 30 వేల మరమగ్గాలపై పాలిస్టర్, బతుకమ్మ చీరల ఉత్పత్తి జరుగుతోంది. కేవలం 5 వేల మరమగ్గాలపై మాత్రమే కాటన్ బట్ట తయారు చేస్తున్నారు. అనేక కష్టనష్టాల మధ్య కొట్టుమిట్టాడుతున్న వస్త్ర పరిశ్రమకు ప్రభుత్వం ప్రకటిస్తున్న రాయితీలు మాత్రం అందడం లేదు. చీరల ఉత్పత్తిలో కార్మికలకు మీటర్ల ఆధారంగా పది శాతం నూలు సబ్సిడి ఇవ్వాలి. చీరల ఉత్పత్తిలో కొత్త డిజైన్ల కోసం ఫింజర్లను బిగించుకున్నారు. వాటికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం రూ.15 నుంచి రూ.20 వేల వరకు సబ్సిడి అందిస్తామని ప్రకటించింది. కాని ఇప్పటి వరకూ రాష్ట్ర ప్రభుత్వం నేతన్నలకు సబ్సిడీని అందించకుండా చోద్యం చూస్తున్నది.

పది పిక్కుల (మందం)కు 1992లో 8 పైసలు, 1995లో 9 పైసలు, 1997లో 11.5 పైసలు, 1999-2001లో 12 పైసలు, 2005లో 11.5 పైసలు, 2007లో 12.5 పైసలు, 2010లో 13.50 పైసలు ఒప్పందం చేసుకున్నా 12.5 పైసలే చెల్లించారు. 2012లో 17 పైసలు, 2014లో 22.50 పైసలు ఒప్పందం జరిగింది. రెండేళ్లకొకసారి జరగాల్సిన ఒప్పందం వాయిదా పడుతూ వచ్చింది. ప్రస్తుతం కార్మికులు పాలిస్టర్ వస్త్రోత్పత్తిలో చిన్న పన్న పది పిక్కులకు 30 పైసలు, పెద్ద పన్నకు 36 పైసలు పెంచాలని ఆందోళనకు దిగడంతో సిరిసిల్లాలోని 25 వేల మరమగ్గాల ఉత్పత్తి నిలిచిపోయినా, చేనేత కార్మికులు అర్థాకలితో అలమటిస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదు.

భూదాన్ పోచంపల్లి... ఇక్కత్ పట్టు చీరలకు ప్రసిద్ధి. తెలంగాణలోని యాదాద్రి భువనగిరి జిల్లాలో వుంది. 1951లో ఆచార్య వినోబాభావే ఇక్కడి నుంచే భూదాన్ ఉద్యమాన్ని ప్రారంభించాడు. దీనికి సిల్క్‌సిటీ ఆఫ్ ఇండియా అనే పేరు కూడా వుంది.

పోచంపల్లిలో ఇక్కత్ పట్టు చీరలపై దాదాపు 3000 కుటుంబాలు ఆధార పడి వున్నాయి. పూర్వపు నల్గొండ, వరంగల్ జిల్లాలోని దాదాపు 10-12 వేల మంది చేనేత కార్మికులు మగ్గం నేసత్తా తమ జీవితాన్ని గడుపుతున్నారు. వీరికి నేత పని తప్పా మరేపని తెలియదు. వీరిలో దాదాపు 90% మందికి గుంట భూమైనా లేదు. రెక్కాడితే కాని డొక్క నిండని నేత కార్మికులు. ప్రభుత్వం చేనేత మిత్ర పథకం కింద ఇస్తున్న ముడిపట్టుపై సబ్సిడీని పెంచకపోవడంతో యజమానులు మరమగ్గాలని ఆపివేయడంతో దాదాపుగా 12 వేల మంది నేతన్నల కుటుంబాలు పస్తులుండాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రభుత్వమే తయారయిన పట్టు చీరలను కొని చేనేత రంగాన్ని కాపాడాల్సిన బాధ్యతను విస్మరిస్తుంది. అకస్మాత్తుగా ఆగిన మాగ్గానికి చేనేత కార్మికుల గుండె ఆగే పరిస్థితి వచ్చింది. వెంటనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సెరికల్చర్‌ని ప్రోత్సహించడంతో పాటు చేనేత కార్మికులకు తక్షణ ఉపాధిని కల్పించకుండా మొండి వేశాలు వేస్తున్నాయి.

ముఖ్యంగా పోచంపల్లి పట్టు చీరల తయారీలో నాలుగు రకాల చేనేతలు ఉంటారు. మొదటి వర్గం వారు ఉత్పత్తి దారుని దగ్గర నుండి

**( మిగతాది 46వ పేజీలో)....**

# బ్రాంకైటిస్ (Bronchitis)

ఊపిరితిత్తుల్లోకి గాలిని తీసుకువెళ్ళే శ్వాసనాళాలు (Bronchi)కి ఇన్‌ఫెక్షన్ వస్తే దానిని బ్రాంకైటిస్ అంటారు. ఈ ఇన్‌ఫెక్షన్ ఒక రకమైన బాక్టీరియా లేక వైరస్ వల్ల వస్తుంది. కొద్ది రోజుల జలుబు తర్వాత అకాస్మాత్తుగా రావచ్చు (Actute Bronchitis). లేదా సంవత్సరాల తరబడీ మాటిమాటికీ వస్తుండవచ్చు (Chronic Bronchitis) దీర్ఘకాలంగా రావటం వల్ల శ్వాస నాళాలు, శ్వాస కోశాలు క్రమానుగతంగా చెడిపోతాయి.

బ్రాంకైటిస్ కొందరు మనుషులకు తేలికగా సోకుతుంది. కొందరికి అసలు రాదు. కారణం ఏమిటో తెలియదు గాని స్త్రీలకంటే పురుషులకు ఎక్కువ వస్తుంది. 10 మంది పురుషులకు ఒక స్త్రీ చొప్పున. బ్రాంకైటిస్ రావటానికి పొగ తాగని వాళ్ళ కంటే పొగతాగే వాళ్ళకు 50 రెట్లు అవకాశాలు ఎక్కువగా వున్నాయి.

బ్రాంకైటిస్ రెండు రకాలున్నాయి. అక్యూట్ బ్రాంకైటిస్, క్రానిక్ బ్రాంకైటిస్ అని.

### అక్యూట్ బ్రాంకైటిస్ (Acute Brinchitis)

**లక్షణాలు**

- విడవకుండా దగ్గు
- పిల్లి కూతలు
- కఫంలో చీము వుండి ఆకుపచ్చ లేక పసుపుపచ్చగా తెమడ పడుతుంది
- ఆయాసం, ఆకలి లేకపోవటం, తలనొప్పి, జ్వరం

**ఎంతకాలం వుంటుంది?**

- వారం నుంచి మూడు వారాల దాకా వుంటుంది. ఆరోగ్యంగా వున్న వాళ్ళకు దానికదే తగ్గిపోతుంది.

**కారణాలు**

- శ్వాసనాళాలలోకి ప్రవేశించిన రకరకాల సూక్ష్మక్రిములు, వైరస్‌లు, బాక్టీరియా ఊపిరి తిత్తుల్లోకి చేరుకుని ఇన్‌ఫెక్షన్ కలిగిస్తాయి. శ్వాసనాళాలలోని పొరలు ఉబ్బి శ్వాస మార్గాన్ని ఇరుకు చేస్తాయి. దానితో బయటికి పోవాల్సిన తెమడకు ఆటంకం కలుగుతుంది. ఆ తెమడను బయటికి పంపటానికి ఒకటే దగ్గి దగ్గి ఆయాసపడిపోతారు.

**కాంప్లికేషన్స్**

బ్రాంకైటిస్ సీరియస్ అయితే మరీ చిన్న పిల్లలకూ, మరీ పెద్ద వయసు వాళ్ళకూ న్యుమోనియాలోకి దింపే ప్రమాదం వుంది.

**ఇంట్లో వైద్యం**

- వెచ్చటి వాతావరణాన్ని కల్పించుకుని రాత్రీ, పగలు ఇంట్లోనే రెండు మూడు రోజుల పాటు రెస్టు తీసుకోవటం మంచిది.
- వేడి వేడి పానియాలు, పుష్కలంగా గాలి.

**డాక్టర్ని ఎప్పుడు కలవాలి?**

- శ్వాస పీల్చుకోవటం మరీ ఇబ్బందిగా వుండి, దగ్గుతున్నప్పుడు ఛాతిలో నొప్పిగా వుంటే
- పేషెంట్ మరీ వృద్ధుడు లేక మరీ చిన్న పిల్లవాడు అయివుంటే

**డాక్టరేం చేస్తారు?**

- శారీరక శ్రమ ఏమీ చేయకుండా విశ్రాంతి తీసుకొమ్మంటారు. దానివల్ల ఇన్‌ఫెక్షన్ ఊపిరితిత్తుల్లోకి జారకుండానూ, తద్వారా న్యూమోనియాలోకి దింపకుండానూ వుంటుంది.
- న్యూమోనియా ప్రమాదం వున్నదనుకుంటే యాంటీబయాటిక్స్‌ని ప్రిస్క్రైబ్ చేస్తారు.
- దగ్గు మందుల్ని రాసిస్తారు.

**నివారణ**

- పొగతాగటం మానేయాలి. పొగ వాతావరణంలోనూ వుండకూడదు.
- చిన్న పిల్లలు, వృద్ధులు, చల్లగా వుండే పడకగదుల్లో పడుకోకూడదు. వీళ్ళు జలుబు చేసిన వాళ్ళకు, ఛెస్ట్ ఇన్‌ఫెక్షన్ వున్నవాళ్ళకూ దూరంగా వుండాలి కూడా.
- అక్యూట్ బ్రాంకైటిస్ మూలంగా తర్వాత ఏర్పడే పరిణామాలంటూ ఏమీ వుండవనే చెప్పాలి.

### క్రానిక్ బ్రాంకైటిస్ (Chronic Bronchitis)

- శ్వాసనాళాలు చెడిపోవడం మూలంగా వరిస్తుంది. గాలి పోవటానికి ఏ ఆటంకమూ లేకుండా చూసే శ్వాసనాళాలను శుభ్రంగా వుంచే యంత్రాంగం దెబ్బతినటం మూలంగా వస్తుంది. దానితో శ్వాసనాళాలు పూర్తిగా ఇరుకయి పోతాయి.
- ఈ వ్యాధి ముదురుతున్న కొద్దీ ఊపిరితిత్తులలో మృదువుగా వుండే గాలితిత్తులు చెడిపోవటం ప్రారంభిస్తాయి. ఈ చెడిపోయిన గాలితిత్తుల అవసరాన్ని తీర్చటానికి మంచిగా వున్న గాలితిత్తులు తమ పరిణామాన్ని మించి వ్యాకోచించటం (Emphysema)తో అవి కూడా పనిచేయకుండా పోతాయి. ఈ మార్పులన్నిటి కలగలుపుతో ఊపిరితిత్తుల్లోకి వెళ్ళే రక్తానికి ఆటంకం ఏర్పడుతుంది. దానితో రక్త ప్రసరణ మీద భారం పడి హార్ట్ ఫెయిల్యూర్‌కి దారితీయవచ్చు.

**లక్షణాలు**

- తీవ్రమైన దగ్గు, కఫంతో కూడుకుని వుంటుంది.
- శ్వాస బరువుగా పిల్లి కూతలతో వెలువడుతుంది.
- మొదట్లో ఏదన్నా పని చేసినా కాస్త దూరం నడిచినా మాత్రమే

ఆయాసం వుంటుంది. కాని రానురానూ రెస్టు తీసుకుంటున్న సమయంలో కూడా ఆయాసం వస్తుంది.

– చెప్పటానికి వీలుకాని విధంగా ఛాతిలో నొప్పి, జబ్బు చేసిన ఫీలింగ్ వుంటాయి.

**కారణాలు**

– గాలి విషపూరితం కావటం. ముఖ్యంగా సల్ఫర్‌డయాక్సైడ్‌తో కర్మాగారాలకు సమీపంలో వుండే వాళ్ళకు ఎక్కువగా వస్తుంది.

– పొగతాగే అలవాటు ఈ ఇన్‌ఫెక్షన్‌ని మరింత పెంచుతుంది.

**కాంప్లికేషన్స్**

– బ్రాంకైటిస్ ముదిరిపోతే ఎంఫిసెమా (Emphysema), గుండె సక్రమంగా పని చేయలేకపోవటం (Heart Failure) న్యూమోనియాలలోకి దించవచ్చు.

**ఇంట్లో వైద్యం**

– వెచ్చటి గదిలో విశ్రాంతి తీసుకోవాలి.

– వేడి వాతావరణంలోంచి చల్లటి వాతావరణంలోకి వెళ్ళకూడదు.

**డాక్టర్ని ఎప్పుడు కలవాలి?**

– రెండు మూడు వారాలకు పైగా విడవకుండా దగ్గు వుంటే

– చలికాలం వచ్చినప్పుడల్లా దగ్గు వస్తోంటే

**డాక్టరేం చేస్తారు?**

– దగ్గుకి మందుల్ని రాసిస్తాడు. యాంటిబయాటిక్స్‌ని ప్రిస్క్రైబ్ చేస్తారు. ఆవిరిని పీల్చమంటారు.

**నివారణ**

– పొగ, దుమ్ము, ధూళి కల వాతావరణానికి దూరంగా వుండాలి.

– పొగతాగటం మానేయాలి.

### బ్రాంకైటిస్‌కి చిట్కాలు

**పొగమానాలి:** బ్రాంకైటిస్‌తో బాధపడే వాళ్ళు మొట్టమొదటిగా చేయాల్సిన పని పొగతాగే అలవాటుంటే దానిని మానివేయటం.

**పొగతాగేవాళ్ళకు దూరం:** పొగతాగే వాళ్ళకు దూరంగా వుండటమూ చేయాలి. ఒకవేళ వాళ్ళు కాలుస్తోంటే మీకు ఇబ్బందిగా వుంది ఆపేయమనాలి. లేదా మీరే అవతలకు వెళ్ళాలి.

**బాగా నీళ్ళు తాగాలి:** నీళ్ళు బాగా తాగుతుండాలి. దానివల్ల తెమడ పల్చబడి బయటికి రావటానికి అనువుగా వుంటుంది.

**కాఫీ, మద్యాలకు ఫుల్‌స్టాప్:** కాఫీ, ఆల్కహాలు తీసుకోవటాన్ని మానేయాలి. వాటిని తీసుకోవటం వల్ల మాటిమాటికీ మూత్రానికి వెళ్ళాల్సివచ్చి శరీరంలోంచి నీరు బాగా బయటికి పోతుంది. దానితో మీరు లోపలికి తీసుకున్న నీటికంటే బయటికి వెళ్ళిపోయిన నీరే ఎక్కువగా వుంటుంది.

**ఆవిరి పట్టాలి:** లోపలికి కఫం బాగా చిక్కబడిపోయినప్పుడు వేడి ఆవిరిని పీల్చటం వల్ల అది పల్చబడి బయటికి రావటానికి తేలికగా వుంటుంది. తల మీద దుప్పటిని కప్పుకుని మరుగుతున్న నీటి ఆవిరిని లోపలికి పీల్చుకోవటం ఒక పద్ధతి.

### కళ్ళు తిరిగి పడిపోవడం (Fainting)

తాత్కాలికంగా స్పృహ తప్పి పడిపోవటం ఏ వయస్సు వారికైనా ఎప్పుడైనా జరగటం సహజం. సడన్‌గా మెదడుకు రక్త సరఫరా ఆగిపోయినప్పుడు ఇలా జరుగుతుంది. ఉదాహరణకు అనుకోకుండా ఏదన్నా వినకూడని వార్తను విన్నప్పుడు, చాలాసేపు ఎటూ కదలకుండా నిలబడి వున్నప్పుడు లాంటి సందర్భాలలో ఇలా జరుగుతుంది.

స్పృహ తప్పి పడిపోవటం ఎక్కువ సందర్భాలలో తాత్కాలికంగానే అయి వుంటుంది. కొద్ది నిముషాలలోనే ఆ వ్యక్తి తిరిగి మామూలు స్థితికి వచ్చేస్తాడు.

**ముందు సూచనలు**

– ఎవరన్నా సడన్‌గా కళ్ళు తిరుగుతున్నాయనీ, కళ్ళ ముందు చుక్కలు కనిపిస్తున్నాయనీ, తెములుతున్నట్లుగా వుందనీ అన్నప్పుడూ,

– అతని చర్మం పాలిపోతుంటేనూ

– చెమటలు పోస్తుంటేనూ

ఈ లాంటి సందర్భాలలో ఆ వ్యక్తి స్పృహ తప్పి పడిపోతున్నాడని అర్థం చేసుకోవచ్చు.

**ఏం చేయాలి?**

**ఒక మనిషి స్పృహ తప్పి పడిపోతున్నాడని అనిపించినప్పుడు:**

– అతడిని పడిపోకుండా పట్టుకుని ఆపాలి.

– అతడిని వెల్లకిలా పడుకోబెట్టి అతని కాళ్ళకింద 8 లేక 12 అంగుళాల ఎత్తుగా దేనినన్నా వుంచాలి.

– అతను బిగుతైన దుస్తులు ధరించి వుంటే చొక్కా గుండీలను వదులు చేయాలి.

**ఇన్‌హేలర్స్ లాభం లేదు:** తెమడను పల్చబరిచే మందంటూ ఏమీ లేదు. అందుకని ఇన్‌హేలర్స్‌ని వాడటం వల్ల బ్రాంకైటిస్ ఇబ్బందికి అంత ఉపయోగమేమి వుండదు. అంతకంటే బాగా మంచి నీళ్ళను తాగటమే ఉత్తమం.

**దగ్గటం మంచిది:** లోపల కఫం వుండి ఒకటే దగ్గు వస్తున్నప్పుడు దానిని దాచుకోవటం కంటే దగ్గి దగ్గి ఆ కఫాన్ని బయటికి వదిలేయటమే మంచిది. దగ్గు ద్వారా ఎంత కఫాన్ని వీలయితే అంత కఫాన్ని బయటికి పంపేసి వీలయినంత శ్వాసకోశాల్ని శుభ్రం చేసుకోవాలి. కఫం లోపలే వుంటే శ్వాసకోశాలను Collapse చేస్తుంది. లేదా న్యుమోనియాలోకి దారి తీయవచ్చు.

**దగ్గు మందు:** మీరు ఒకటే దగ్గుతున్నారు గాని ఎంతకీ కఫం బయటికీ రావటం లేదనుకోండి, అప్పుడు దగ్గును అణచటానికి ఏదయినా దగ్గు మందును వాడటం మంచిది.

– మొత్తటి తడి గుడ్డను నుదుటి మీద వుంచాలి.

( మిగతాది 11వ పేజీలో)....

# జూలై 28 అమరవీరుల సంస్మరణ

# సభ రిపోర్టు




జులై 28 సందర్భంగా ఆగస్టు 3న దక్షిణ్ బస్తర్ డివిజన్‌లోని కోమటిలో కా. అక్కిరాజు హరగోపాల్ (కేంద్రకమిటీ పొలిట్ బ్యూరో సభ్యుడు) స్థూపావిష్కరణ, భారీ ర్యాలీ, బహిరంగ సభను విజయవంతం చేసిన ప్రజలు

మన పార్టీ, విప్లవ ప్రజలు ప్రతి యేడు జులై 28వ తేదీ నుండి ఆగస్టు 3 వరకు అమర వీరులను స్మరించుకోవడానికి వారం రోజుల పాటు సంస్మరణ సభలు జరుపుకుంటున్నాము. అందులో భాగంగా ఈ సంవత్సరం కూడా జులై 28 నుండి ఆగస్టు 3 వరకు గ్రామాల్లో, పట్టణాల్లో అమర వీరుల వారంగా పాటించాలని, సభలు, సమావేశాలు ఘనంగా జరుపాలని మన పార్టీ కేంద్ర కమిటీ పిలుపునిచ్చింది. ఈ పిలుపుతో కామ్రేడ్ అక్కిరాజు హరగోపాల్ స్థూపం నిర్మించి ఆ స్థలంలో ఒక పెద్ద బహిరంగ సభ జరుపాలని తెలంగాణ రాష్ట్ర కమిటీ నిర్ణయించింది. అనుకున్నట్లుగానే తెలంగాణ, దండకారణ్యం రెండు జోన్స్ కలిపి దక్షిణ్ బస్తర్ డివిజన్‌లోని కోమటి పంచాయితీలో సంస్మరణ వారంలో చివరి రోజైనా ఆగస్టు 3వ తేదీన ఘనంగా జరుపుకొని విజయవంతంగా ముగించాము. కా. అక్కిరాజు హరగోపాల్ స్థూపావిష్కరణ సందర్భంగా భారీ ర్యాలీ, బహిరంగ సభ భద్రత ఏర్పాట్ల నడుమ జరిగాయి. ముందుగా జులై 28న అన్ని గ్రామాలలో, పంచాయితీలలో సంస్మరణ సభలు ప్రజలు జరుపుకొని పార్టీ పిలుపుతో బహిరంగ సభకు వేలాదిగా ప్రజలు తరలి వచ్చారు. సభ సమయాన్ని తెలుసుకున్న ప్రజలు సభ స్థలానికి చుట్టు ప్రక్కల గ్రామాలకు ఆగస్టు రెండు తేదీన వచ్చి చేరుకున్నారు. తెల్లవారు జమునా లేచి వంటలు చేసుకొని తెల్లవారగానే కోమటి గ్రామంలోని ర్యాలీ స్థలానికి ప్రజలంతా చేరుకున్నారు. వారితో పాటు విలేకర్లు వచ్చారు. ఇక్కడి నుండి సభ స్థలం రెండు కిలో మీటర్లు వుంటుంది. 9.30నిమిషాలకు కోమటి గ్రామం నుండి సభ ప్రాంగణం వరకు రెండు కిలో మీటర్లు ర్యాలీ సాగింది. ర్యాలీ సాగే దారి పొడవునా బ్యానర్లు, పోస్టర్లు దర్శనమిచ్చాయి. పచ్చని అడవి ఎర్రని జెండాల రెపరెపలతో ఎరుపెక్కింది. చేతన్య నాట్య మంచ్ బృంధాలు పాటలు, నృత్యాలతో సాగగా, ప్రజలు ప్లేకార్డులు, బ్యానర్లు చేతబూని పేరు పేరునా అమర వీరులకు జోహార్లు తెలుపుతూ కదం తొక్కారు. అమర వీరుల ఆశయాలను కొనసాగిస్తాం అంటూ తమ సంకల్పాన్ని చాటారు. నూతన ప్రజాస్వామిక విప్లవం వర్ధిల్లాలి. భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) జిందాబాద్, ప్రపంచ సోషలిస్టు విప్లవం వర్ధిల్లాలి. బ్రాహ్మణీయ హిందూత్వ ఫాసిజం నశించాలి. సామ్రాజ్యవాదం నశించాలి. ప్రతీఘాతుక వ్యూహాత్మక సమాధాన్ ప్రహార్ దాడులను ఓడిద్దాం. అంటూ హోరెత్తే నినాదాలతో గ్రామాలు, అడవులు మారుమ్రోగాయి. 9.30 నిమిషాలకు మొదలైన ర్యాలీ 10.45 గంటలకు సభ ప్రాంగణానికి చేరుకుంది. అమరుల రక్తాశ్రువులన్ని తమ వారినే కాక ప్రజలనంతా నేడు ప్రవాహం చేసింది. అమరులైనా వారి చరిత్రను ఈ నేల నాలుగు దిక్కులా ప్రతి ధ్వనించేలా పలికింది. ర్యాలీ సాగుతున్న దృష్యాలను చిత్రీకరించడానికి మీడియా వాళ్ళు తమ తమ కెమోరాలతో పరుగులు పెడుతూ కనిపించారు.

ర్యాలీగా వచ్చిన జనమంతా సభ స్థలంలో జమాయ్యారు. ప్రోటోకాల్ కమాండర్ డ్రెస్‌అప్ అని ఆదేశించడంతో ప్రజలు, పిఎల్‌జీఏ ఒక క్రమపద్దతిలో సావధాన్‌లో నిలుచున్నారు. ఆ తరువాత ఫాలోఅవుట్ అని కమాండర్ కాషన్‌తో కా. నంగీ ముందుకు వెళ్ళి సిద్దంగా వున్నా ఎర్ర జెండాను ఎత్తడంతో అప్పటికే కమాండర్ కాషన్‌తో పిడికిలెత్తి రెడ్ సెల్యూట్ చేసి వున్న ప్రజలు, పిఎల్‌జీఏ, సిఎన్ఎం సమూహికంగా అంతర్జాతీయ గీతాలాపన చేశారు. దీనితో పతాకావిష్కరణ కార్యక్రమం పూర్తి అయింది. కా. నంగీ తండ్రి కా. వినోద్. దండకారణ్యం ఉ ద్యమంతో పెనవేసుకున్నాడు. పార్టీ ప్రవేశించిన మొదట్లో దళంలో చేరి తన 35 సంవత్సరాల విప్లవ జీవతంలో విరామమెరగక పని చేశాడు. దండకారణ్యం విప్లవోద్యమ పురోగమనంలోని ప్రతి మలుపులోనూ తనపాత్ర వుంది. ఉద్యమానికి పూర్తిగా అంకితమైన కా. వినోద్ దాదా 2021లో అనారోగ్యంతో తుదిశ్వాస విడిచాడు. ఎంతో గొప్పవాడైనా కా. వినోద్‌కు స్వయాన కూతురైన కా. నంగీకి అమరులకు చిహ్నంగా వున్నా రగల్ జెండాను ఎత్తే గొప్ప అవకాశం లభించింది. జెండావిష్కరణ పూర్తి కావడంతో ప్రోటోకాల్ కమాండర్ స్థూపావిష్కరణకు అహ్వానం పలికాడు. కా. దామోదర్‌ను ఫాలోఅవుట్ చేయడంతో స్థూపం వద్దకు చేరుకొని శిలా పలకంపై కప్పబడి వున్నా ఎర్రటి గుడ్డను తొలిగించడంతో జోహార్లూ..జోహార్లు అంటూ మరొక గీతం అందుకున్నారు. ఈ గీతం పూర్తి అవ్వడంతో స్థూపావిష్కరణ కార్యక్రమం కూడా పూర్తి అయింది. అనంతరం ప్రజా యుద్ధంలో అమరులైనా వారి త్యాగాలను ఎత్తిపడుతూ కా. నంగీ ఉపన్యాసం సాగింది. తన తండ్రితో వున్న జ్ఞాపకాలను గుర్తు చేసుకొని చివరిగా అమర వీరుల ఆశయాలను తుద వరకు తీసుకెళ్దామని పిలుపునిచ్చి తన ఉపన్యాసాన్ని ముగించింది. ఆ తర్వాత స్థూపావిష్కరణ చేసిన రాష్ట్ర కమిటీ సభ్యుడు కా. అక్కిరాజు హరగోపాల్ విప్లవోద్యమ జీవిత చరిత్రలోని ముఖ్య సంఘటనలను వివరిస్తుండగానే ఎర్రటి సూర్యుడి ఎండ తాపానికి తట్టుకోలేక పడిపోతున్న జనాలను చూసి కొనసాగుతున్న ఉపన్యాసాన్ని అర్థాంతరంగా ముగించారు. అనంతరం నగ్జల్బరీ పోరాటాల నుండి మొదలు జులై. 29. 2022న దంతెవాడ జిల్లాలో పోలీసులు పట్టుకొని హత్య గావించబడిన కా..వరకు తలవంచి రెండు నిమిషాలు మౌనం పాటించి అమరులకు శ్రద్ధాంజలి ఘటించడం జరిగింది. ఆ తర్వాత సభ కార్యక్రమాలు మొదలయ్యాయి. ఈ సభకు అధ్యక్షత కా. నిర్మల వహించింది. సభ నియమాలను అనుసరించి అమరుల కుటుంబాలను, వక్తలను పేరు పేరునా సభలోకి అహ్వానం పలకింది. ఉపన్యాసాల మధ్యలో వేధికపై చేతన్య నాట్య మంచ్‌ల (సీఎన్ఎం) అమరుల పాటలను ఆలపిస్తూ నృత్యాలు చేశారు. పాటలు, నృత్యాలు ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నాయి. మొత్తంగా సభ కార్యక్రమాలన్నీ సజావుగా జరిగి పోయాయి.

అమరుల సంస్మరణ సభ ఆగస్టు 3వ తేదీన జరుగుతుందనే సమాచారం తెలుసుకున్న ప్రజలు వ్యవసాయ పనులు పక్కన బెట్టి 2వ తేదీన సద్దులు సర్దుకొని 12 వేల మందికి పైగా ప్రజలు పామేడు, జగురుగొండ, చర్ల-శబరి ఏరియాల నుండి నిర్బంధాన్ని లెక్క చేయకుండా ప్రజలు తండోపతండాలుగా కదలి వచ్చారు. పోలీస్ క్యాంపులున్న గ్రామాలను నుండి కూడా సభకు హాజరయ్యారు. సంస్మరణ సభలు, సమావేశాలను విఫలం చేయాలకున్న శత్రువు కండ్లు కప్పి ప్రజలు తరలిరావడం అమరుల త్యాగాల పట్ల వారికున్న అమితమైన నమ్మకం, ప్రేమ, గౌరవాన్ని తెలియజేస్తుంది.

ఈ సభలో అమర వీరుల కుటుంబాలకు తగిన గౌరవం లభించింది. విప్లవోద్యమంలో అసువులు బాసిన వీరయోధుల కుటుంబాలు పాల్గొన్నాయి. వారితో వున్న మధరమైన జ్ఞాపకాలను, స్మృతులను, అనుబంధాలను వేదిక పైనుండి గుర్తు చేసుకుంటూ వారి త్యాగాలను గొప్పగా చెప్పుతు గర్వంగా ఫీలయ్యారు. అమర వీరుల కుటుంబాల పరిచయంతో పాటు త్యాగం చేసినా అమరుల ఫోటోలను సభలో పైకెత్తి ప్రదర్శించారు. ఈ కార్యక్రమమంతా అమరుల కుటుంబాల్లో, ప్రజల్లో ఉద్విగ్న భరిత క్షణాలు చోటు చేసుకున్నాయి. వారిలో మరింత సంకల్పం పెంచడానికి ఈ కార్యక్రమం తోడ్పడింది. మరణం తరువాత కూడా జీవించే వారి చరిత్ర పోరాడే శక్తులకే కాదు దోపిడి పీడనకు గురవుతున్న ప్రజలందరికి ఉత్తేజం, ఒక ప్రేరణ అంటాడు గోర్కి. తమ కోసం ప్రాణాలర్పించిన వారిని గుర్తు చేసుకోవడానికి ఈ సభకు తరలి వచ్చిన ప్రజలని చూస్తే గోర్కి చెప్పిన మాటలు అక్షరాల నిజమని భోదపడుతుంది.

ప్రజలు, అమరుల కుటుంబాలతో పాటు 200 మంది పిఎల్‌జీఏ, 57 మంది చేతన్య నాట్య మంచ్ నుండి కూడా ఈ సభకు హాజరయ్యారు. రాష్ట్ర కమిటీ, డివిజన్ కమిటీ, ఏరియా కమిటీ, ఆర్‌పీసీల నాయకత్వం వక్తలుగా వచ్చి ఉపన్యాసించారు. వక్తలు అక్కిరాజు హరగోపాల్ త్యాగం, తను నిర్మించిన విప్లవోద్యమం గురించి వివరించారు. భారతదేశ సంపదను మన దోపిడి పాలక వర్గాలు కార్పోరేట్ కంపెనీలకు, సామ్రాజ్యవాదులకు ఎలా దోచి పెడుతున్నాయో వివరించారు. భూస్వామ్య, సామ్రాజ్యవాదానికి, దళారీ నిరంకుశ బూర్జువా వర్గానికి, భూస్వామ్యానికి వ్యతిరేకంగా పోరాడుతున్న ప్రజలపై, వారి పోరాటాలకు నాయకత్వం వహిస్తున్న సిపిఐ (మావోయిస్టు)పై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొనసాగిస్తున్న ప్రతిఘాతుక "వ్యూహాత్మక సమాధాన్" పేరుతో కోనసాగుతున్న "ప్రహార్" దాడులను ఓడించాలని పిలుపు నిచ్చారు. అమరుల ఆశయాలను తుది వరకు తీసుకెళ్తామని శపథం చేశారు.

అమరుడు కామ్రేడ్ అక్కిరాజు హరగోపాల్ (రామకృష్ణ, సాకెత్‌దాదా) కేంద్ర కమిటి పొలిట్ బ్యూరో సభ్యుడు స్మారకస్థూపం నిర్మించాలని దండకారణ్యంలోని దక్షిణ్ బస్తర్ డివిజన్ సమన్వయం, సహకారంతో పెద్ద సభ నిర్వహించి అవిష్కరించాలని తెలంగాణ రాష్ట్ర కమిటీ నిర్ణయించింది. నిర్ణయించినట్లుగానే జూన్ 19న కోమటి, కొండం రెండు ఆర్‌పీసీలను సమావేశ పరిచి ప్రియతమ నేత అక్కిరాజు హరగోపాల్ స్థూప నిర్మాణం గురించి వివరించాము. స్థూపం నిర్మించుకోవడానికి రెండు కమిటీలు అంగీకరించాయి. నిర్ణీత సమయంలో పనులు పూర్తి కావడానికి చర్చ జరిగి ప్రతి గ్రామం నుండి అంటె రెండు ఆర్‌పిసిలలో ఎనిమిది గ్రామాలున్నాయి. కోమటి పంచాయితిలోని మల్లంపేట గ్రామంలో అప్పటికే స్థూపం నిర్మాణం జరుగుతుంది. కాబట్టి ఆగ్రామాన్ని మినహాంచి మిగిలినా ఏడు గ్రామాల ప్రజలు ఈ నిర్మాణంలో పాల్గొనాలని నిర్ణయించారు. ప్రతి గ్రామానికి పది టీములు ఏర్పర్చాలి. టీముకు 10 మంది చొప్పున వుండాలి. ప్రతి టీమ్ మూడు రోజులు పనులలో పాల్గొనాలి. మూడు రోజుల తర్వాత నిర్ణయించిన మరో టీమ్ పని స్థలం వద్దకు చేరుకోగానే పనులు చేస్తున్న టీము వెళ్ళి పోతుంది. ప్రతి టీముకు ఒక కమాండర్ వుంటాడు. అతనే టీముకు బాధ్యత వహిస్తాడు. టీములన్నింటికీ ఆర్‌పీసిలు బాధ్యత వహించాలని నిర్ణయించారు. దీనికి అనుగునంగా ప్రజలను మోట్‌వేట్ చేయాలని నిర్ణయించారు. అనుకున్నట్లుగానే 20వ తేదీన రెండు ఆర్‌పీసిల ప్రజలందరిని పని స్థలం వద్దనే జమ చేసి మోట్‌వేట్ చేయడం జరిగింది. ప్రజలంతా తమ సంసిద్ధతను వ్యక్తపరిచారు. దీనితో జూన్ 19 తేదీన నిర్మాణ పనులు ప్రారంభించినప్పటికీ, 20వ తేదీ నుండి ప్రజలు స్థూప నిర్మాణంలో పాల్గొంటూ వచ్చారు. జూన్ 20 నుండి జులై 05 వరకు ప్రతి రోజు 70 మంది ప్రజలు పాల్గొన్నారు. జులై 06 నుండి కొండం ఆర్‌పీసి ప్రజలు ఇతర ప్రజా కార్యక్రమాల రీత్యా రాకపోవడంతో కోమటి ఆర్‌పీసి గ్రామాలు కోమటి, కావురు, దామారం, తుమ్మిడం ప్రజలు, కొద్ది రోజులు మల్లెంపేట ప్రజలు కూడా పనులల్లో పాల్గొన్నారు. మొత్తంగా స్థూప నిర్మాణం 45 రోజుల్లో పూర్తి అయింది. ఈ నిర్మాణ పనులల్లో ప్రజలతో పాటు మొత్తం ఎడుగురు మేస్త్రీలు, కలర్స్ వేసే ఆర్టిస్టులు, సెడ్ వేసే వాళ్ళు పాల్గొనడంతో పనుల వేగం పెరిగి నిర్ణీత సమయానికి పనులన్నీ పూర్తి చేయగలిగాము. చివరి రెండు రోజులు మాత్రం రెండు ఆర్‌పీసీల ప్రజలు ఇంటికి ఒక్కరి చొప్పున పాల్గొన్నారు. అమరులు ఇచ్చిన స్ఫూర్తి, సంకల్పమే కావచ్చు రైతులు వ్యవసాయ పనులను కూడా వదులుకొని విప్లవ ఉత్సాహాంతో వర్షాలను సైతం లెక్క చేయకుండా స్థూప నిర్మాణంలో పాల్గొనేలా గొప్ప చైతన్యవంతులను చేసింది. అలా అని వ్యవసాయ పనులకు కూడా ఎలాంటి ఆటంకాలు కలుగలేదు. పిఎల్‌జీఏ నుండి కూడా రోజుకు 10 మంది చొప్పున మధ్యలో 15 రోజులు మినహాయిస్తే మిగతా రోజులన్నీ పాల్గొన్నారు. చివరి మూడు రోజులు దక్షిణ్ బస్తర్ బలగాలను భాగస్వామ్యం చేయడంతో మంచి సమన్వయం ఏర్పడి ఫిన్సింగ్ టచ్ పనులన్నీ చక చక జరిగిపోయాయి. ఎవరి పనులు వారు తమ వంతు బాధ్యతగా చేశారు. ఫలితంగా ఆగస్టు 3వ తేదీన జరిగిన సంస్మరణ సభ, కామ్రేడ్ సాకెత్‌దాదా స్థూపావిష్కరణ సక్సెస్ అయింది. కామ్రేడ్ సాకెత్ దాదా కడసారి అంత్యక్రియలు జరిగిన చోటే స్మారక చిహ్నం నిర్మాణం జరగడం విశేషం. ఇందులో పాల్గొన్న కొద్ది మంది ఇంత పెద్ద నేత స్థూపం నిర్మాణంలో పాల్గొన్న మాకు జన్మ ధన్యమైందని చెప్పుకొచ్చారు. ఈ పనులు సాగుతున్నంతా కాలం స్థూపం వద్దకు చేరుకునే మూడు రూట్లలో మూడు సెంట్రీలు పెట్టుకున్నారు. బయటి నుండి ప్రయాణికులు రాకుండా ఈ స్థూపం దగ్గరుకు వచ్చే దారులను పూర్తిగా మూసి వేశారు.

స్థూప నిర్మాణం ఎత్తు 55 అడుగులు కాని 10 అడుగుల ఎత్తు గుట్ట బోడుపై నిర్మించడంతో నేల నుండి 65 అడుగుల ఎత్తులో కనబడుతుంది. ముందు రెండు సెడ్లు, ఒక విశాలమైన స్టేజ్, స్టేజ్ ముందు 5 స్టెప్పుల గద్దె, దీని ముందు 10 వేల మంది ప్రజలు విశాలంగా కూర్చోవడానికి గ్రౌండ్ ఏర్పాటు జరిగింది. సభ వేదికకు అన్ని వైపుల రాజకీయ నినాదాలు రాసి వున్నా ఎర్రని బ్యానర్లు, ఎర్రని

**( మిగతాది 48వ పేజీలో)....**

# భద్రాద్రి కొత్తగూడెం-అల్లూరి సీతారామరాజు డివిజన్

## జులై 28 నుండి ఆగస్టు 3 వరకు అమరవీరుల వారోత్సవాలు జరుపుకున్న ప్రజలు

**పూజారి కాంకేర్ పంచాయితీ :** జులై 28న అమర వీరుల పోరాట పటిమను, ధృడసంకల్పాన్ని, ఆదర్శాలను ఎత్తిపడుతూ విప్లవ నినాదాలతో, జేఎన్‌యమ్ కళాకారుల పాటలతో 340 మంది ప్రజలతో ర్యాలీ జరిగింది. పోస్టర్స్, బ్యానర్స్, పత్రిక ప్రకటన ద్వారా ప్రచారం చేయడం జరిగింది.

అశేష పీడిత ప్రజల విముక్తికై అశువులు బాసిన అమర వీరులందరికీ పేరు పేరున జోహార్లు తెలుపుతూ మౌనం పాటించడంతో సభ ప్రారంభమైంది.



ఈ సభలో 2022, జనవరి 18న కాంగ్‌తోంగ్ ఎన్‌కౌంటర్‌లో అమరులైన కామ్రేడ్ శాంత, కామ్రేడ్ బుచ్చన్న, కామ్రేడ్ కైలాస్‌ల జీవిత చరిత్ర పుస్తకాన్ని ఆవిష్కరించారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ దోపిడీ ప్రయోజనాల కోసం అమలు చేస్తున్న సమాధాన్-ప్రహార్ దాడిని ఎదుర్కొంటూ ఎంతో మంది పీఎల్‌జీఏ కామ్రేడ్స్, ప్రజాస్వామిక వాదులు, విద్యార్థులు, అమాయక ఆదివాసీ ప్రజలు ప్రాణాలు విడిచారు. ప్రజలపై అక్రమ కేసులు బనాయిస్తూ జైళ్ళో బంధించి చిత్రహింసలు పెట్టి హత్య చేస్తున్నారు. విప్లవోద్యమంలో అనారోగ్యంతో తుదిశ్వాస విడిచారు. ఈ విధంగా రకరకాల కారణాలతో అమరులైన వారందరి ఆశయాలను ఇప్పుడు యువతరం అందుకొని పోరాటంలో ముందుకు రావాలని వక్తలు మాట్లాడారు.



శత్రువు చేసే దాడులకు బెదరకుండా జల్-జంగల్-జమీన్-ఇజ్జత్-అధికారంకై పోరాడుతూ వర్గ పోరాటాన్ని తీవ్రతరం చేయాలని మాట్లాడుతూ జనతన సర్కార్ నిర్మాణాలను బలోపేతం చేస్తూ విస్తృతం చేయాలని వక్తలు మాట్లాడారు. ఈ సభలో జేఎన్‌యమ్ కళాకారుల పాటలతో, నాటికలను, నృత్యాలను ప్రదర్శించారు.

**చెన్నాపురం పంచాయితీ :** ఆగస్టు 1వ తేదిన అమర వీరుల త్యాగాలను, అలుపెరుగని పని శైలినీ, ఆదర్శంగా తీసుకోవాలి విప్లవ నినాదాలు ఇస్తూ అమర వీరుల దినాన్ని ప్రజలు జరుపుకున్నారు. 4000 మంది ప్రజలతో, సీఎన్‌యమ్ కళాకారులతో విప్లవోత్తేజంతో ఘనంగా ర్యాలీగా సభ ప్రాంగణానికి చేరుకున్నారు. పోస్టర్స్, బ్యానర్స్, పత్రిక ప్రకటన ద్వారా ప్రచారం చేయడం జరిగింది.

దేశంలో నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని, అంతిమంగా సోషలిజం, కమ్యూనిజాన్ని స్థాపించే లక్ష్యంతో పోరాటంలో అసువులు బాసిన అమర వీరులకు జోహార్లు తెలుపుతూ మౌనం పాటించడం జరిగింది. 2021, డిసెంబర్ 27న తెలంగాణ-ఛత్తీస్‌గడ్ సంయుక్త కమాండ్‌తో చేసిన ఎన్‌కౌంటర్‌లో కామ్రేడ్ వెన్నెల, కామ్రేడ్ పొజ్జాల్, కామ్రేడ్ సన్నాల్, కామ్రేడ్ కోసి, కామ్రేడ్ ఇడిమే, కామ్రేడ్ కోసిలు అమరులైనారు. వీరి త్యాగాల స్మృతిలో నిర్మాణం చేసిన స్థూపాన్ని జోగాల్ ఆవిష్కరించాడు. ఆ తదుపరి అమరుల ఆదర్శాలను, ప్రజల పట్ల వారి నమ్మకాన్ని, త్యాగాన్ని చాటిచెబుతూ వారి జీవిత చరిత్రలను "అమరులు సూర్యులై ఉదయిస్తారు" అనే పుస్తకాన్ని విడుదల చేయడం జరిగింది. మనంపై ప్రభుత్వాలు చేసే దాడిని తిప్పికొడుతూ ప్రతిఘటన దాడిని పెంచాలని, అమరుల ఆశయాలను, బాధ్యతలను నెరవేర్చే బాధ్యత మనందరి పై ఉందని వక్తలు మాట్లాడారు.

మన పార్టీ సంస్థాపకులు, ఉపాధ్యాయులు, కామ్రేడ్ చారుమజుందార్, కామ్రేడ్ కన్హాయ్ చటర్జీల జీవిత చరిత్రల పుస్తకాలను ఆవిష్కరిస్తూ వారి విప్లవ పోరాట స్ఫూర్తిని, వారి సిద్ధాంతాలను నేర్చుకుంటూ భారత దేశంలో విప్లవోద్యమాన్ని ముందుకు తీసుకుపోతూ, సాయుధ పోరాటంలో అందరూ పాల్గొనాలని,

అంతిమంగా దేశవ్యాప్తంగా గెరిల్లా బేస్ ఏరియాలను పెంచుకుంటూ సమాధాన్-ప్రహార్ దాడికి వ్యతిరేకంగా, డ్రోన్ దాడులకు వ్యతిరేకంగా పోరాడాలని, జనతన సర్కార్ నిర్మాణాలను విస్తృతం చేయాలని వక్తలు మాట్లాడారు.

**శబరి మండలం :** జులై 28న అమర వీరులకు జోహార్లు తెలుపుతూ 100 మంది ప్రజలతో ర్యాలీగా సభకు చేరుకున్నారు. ఈ సంవత్సర కాలంలో అనేక మంది అమాయక ఆదివాసీ ప్రజలను పట్టుకొని బూటకపు ఎన్‌కౌంటర్స్, ఎన్‌కౌంటర్స్, అనారోగ్య కారణాలతో, ప్రమాదవశాస్తు అమరులైన వారందరికీ పేరు పేరునా విప్లవ జోహార్లు తెలిపారు. పోస్టర్స్, బ్యానర్స్, పత్రిక ప్రకటనల ద్వారా ప్రచారం చేయడం జరిగింది.

మండలంలో పోలీసుల దాడులకు, దౌర్జన్యాలకు లెక్కలేకుండా పోతుంది. నిరంతరం కూంబింగ్ పేరుతో గ్రామాలను చుట్టిముట్టి ప్రజలను పట్టుకొని చిత్రహింసలు పెడుతూ చంపివేస్తున్నారు. ఈ విధంగా అనేక రకాల పథకాల ద్వారా పార్టీని నిర్మూలించే ప్రయత్నాలు చేస్తున్నారు. దోపిడీ ప్రభుత్వాల జిత్తుల మారి ఎత్తుగడలను ప్రజలు ఎండగడుతూ అమరులు కలలు కన్న రాజ్యం కోసం ప్రజా పోరాటంలో ముందుకు రావాలని వక్తలు మాట్లాడారు.

## అంతర్జాతీయ ఆదివాసీ దినాన్ని జరుపుకున్న ప్రజలు

**చెన్నాపురం పంచాయితీ :** 2022, ఆగస్టు 9న విశ్వ ఆదివాసీ దినం సందర్భంగా అటవీ, వాతావరణ, పర్యావరణ మార్పు మంత్రిత్వ



శాఖ ప్రవేశ పెట్టిన నూతన అటవీ సంరక్షణ నియమాలను వ్యతిరేకిస్తూ మోడీ, కేసీఆర్ దిష్టి బొమ్మలను దగ్ధం చేశారు. ఈ సభలో 150 మంది ప్రజలు పాల్గొన్నారు. పోస్టర్స్, బ్యానర్స్, పత్రిక ప్రకటనల ద్వారా ప్రచారం చేయడం జరిగింది.

ఆదివాసులు ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న పెసా 5వ, 6వ షెడ్యూల్డ్, 2006 అటవీ హక్కుల చట్టాన్ని, **1/70** చట్టాన్ని బీజేపీ ప్రభుత్వం కుట్ర పూరితంగానే చట్టాలను కాలరాస్తున్నారు. తరతరాలుగా అడవిలోనే నివసిస్తూ అటవీ ఉత్పత్తులపై ఆధారపడి బ్రతికే ప్రజలను అడవుల నుండి గెంటివేయాలనే ఉద్దేశంతో ఈ నూతన అటవీ సంరక్షణ నియమాలను ప్రవేశ పెట్టారు. పులుల సంరక్షణ పేరుతో, హరితహారం పేరుతో, అటవీ రక్షణ పేరుతో, పోడు భూములకు పట్టాలు లేవనే కారణాలు చూపుతూ తమ దోపిడీ ప్రయోజనాల కోసం అంబానీ, అదానీ లాంటి సామ్రాజ్యవాదులకు, పెట్టుబడిదారులకు అటవీ సంపదనంత ఎర్ర తివాచీలు పరిచి ధారదత్తం చేయడానికి కుట్రలు పన్నుతున్నారు.

మావోయిస్టు పార్టీ నిర్మూలన పేరుతో సమాధాన్-ప్రహార్ దాడిలో భాగంగగా గ్రామ గ్రామాన కూంబింగ్ చేస్తూ ప్రజలను చిత్రహింసలు పెడుతున్నారు. ఆదివాసీ ప్రజలపై ఫారెస్టు అధికారుల, పోలీసుల దౌర్జన్యం రోజు రోజుకు పెరుగుతూనే ఉంది దీనికి వ్యతిరేకంగా ప్రజలంతా పోరాడాలని వక్తలు మాట్లాడారు. పాలక వర్గాలు కొనసాగిస్తున్న మారణకాండకు వ్యతిరేకంగా. నూతన సంరక్షణ చట్టాల రద్దుకై ఐక్య పోరాటాలు నిర్వహిస్తూ పోరాడాలని వక్తలు మాట్లాడారు.

**పూజారికాంకేర్ పంచాయితీ :** 2022, ఆగస్టు 9న విశ్వ ఆదివాసీ దినం సందర్భంగా ఆదివాసీ హక్కులకై, గ్రామ సభల అధికారానికై నినాదాలు ఇస్తూ 1500 మంది ప్రజలతో ర్యాలీ జరిగింది. ఆదివాసీ చట్టాలైన పెసా చట్టం, 5వ, 6వ షెడ్యూల్ చట్టాలను కాలరాస్తూ గ్రామ సభల అనుమతి లేకుండా ప్రభుత్వ ప్రయోజనాల కోసం అడవినంత ఫారెస్టు అధికారుల చేతిలో ఉండే విధంగా చట్టాలను సవరించడాన్ని వ్యతిరేకించాలని, అలాగే గ్రామ సభలు వ్యతిరేకిస్తున్నప్పటికీ బలవంతంగా పోలీస్ క్యాంపులను నిర్మాణం చేస్తూ ఆదివాసీ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. ఆదివాసులు పోడు చేసుకున్న భూముల నుండి ఆదివాసులను గెంటివేసి కేసులు పెడుతున్నారు.

అడవుల నుండి ఆదివాసులను తరిమివేయాలనే లక్ష్యంతో సమాధాన్ పేరిట ప్రజలపై డ్రోన్ దాడులు, అనేక రకాల దాడులను కొనసాగిస్తున్నారు. జల్-జంగల్-జమీన్-ఇజ్జత్-అదికారంకై పోరాడాలంటూ వక్తలు మాట్లాడారు. అక్రమంగా అరెస్టు చేసిన ఆదివాసీ ప్రజలను విడుదల చేయాలని, నూతన అటవీ సంరక్షణ నియమాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

## బూటకపు స్వతంత్రాన్ని, ఆజాదికా అమృత్ మహోత్సవాలను బహిష్కరించిన ప్రజలు

**పూజారికాంకేర్ పంచాయితీ :** 1947, ఆగస్టు 15న అధికార మార్పిడి జరిగింది. తెల్ల దొరలకు దాస్యంగా నల్ల దొరల పాలనను స్వతంత్ర్యం అంటూ ప్రకటించారు. ప్రజలు కోరుకున్న స్వేచ్ఛ, సమానత్వం, అసమానతలు, దోపిడీ లేని నిజమైన సమాజం ప్రజలకు రాలేదు. స్వతంత్ర్యం వచ్చిందంటూ దేశ సంపదనంత అధికారికంగా సామ్రాజ్యవాదులకు అప్పగిస్తూ ప్రజలపై పన్నుల భారం పెంచుతూ దేశాన్ని అప్పుల ఊబిలోకి నెడుతూ ప్రపంచ బ్యాంకు విధానాలను ప్రభుత్వాలు అమలు చేస్తున్నాయి. ప్రజాస్వామిక విలువలను కాలరాస్తూ ప్రభుత్వ పాలనను కొనసాగిస్తున్నారని వక్తలు మాట్లాడారు.

బ్రిటీష్ వలస పాలన నుండి విముక్తి కొరకు సమరశీలంగా

పోరాడిన భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్, అల్లూరి సీతారామరాజు, కొమరంభీం లాంటి ఎంతో మంది పోరాట యోధుల రక్తాన్ని, పోరాట చరిత్రను మరుగున పరిచి దేశ బూర్జువా వర్గం నేడు పరిపాలనను కొనసాగించింది. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ హర్ ఘర్ తిరంగా జెండా ఎరగవేయాలనే దానికి వ్యతిరేకంగా ప్రతి మనిషి నల్ల జెండాను పట్టుకొని ర్యాలీ చేసి, సభను జరుపుకుంటూ ప్రజలు నిరసనను తెలియజేశారు. ఈ సభలో 230 మంది ప్రజలు పాల్గొని విజయవంతం చేశారు. ఈ బూటకపు స్వతంత్ర్యాన్ని బట్టబయలు చేస్తూ పత్రిక ప్రకటన ద్వారా ప్రచారం చేయడం జరిగింది.

## రాజకీయ ఖైదీల విడుదలకై సెప్టెంబర్ 15న సభను జరుపుకున్న ప్రజలు

**పూజారికాంకేర్ పంచాయితీ :** రాజకీయ ఖైదీల విడుదలకై సెప్టెంబర్ 13 నుండి 19 వరకు రాజకీయ ఖైదీల విడుదలకై, ఆదివాసీ



ప్రజలపై డ్రోన్ దాడులను ఆపివేయాలని ప్రచారం చేస్తూ సెప్టెంబర్ 15న 180 మంది ప్రజలతో సభ జరిగింది.

సెప్టెంబర్ 13న కామ్రేడ్ జతీన్‌దాస్ 92 ఏళ్ల క్రితం బ్రిటీష్ దౌర్జన్యాలకు మొక్కవోని ధైర్యంతో ఎదుర్కొంటూ రాజకీయ ఖైదీల కోసం లాహోర్ జైలులో 64 రోజులు నిరవధిక నిరాహార దీక్ష చేసి అసువులు బాసిన జాతీయ విప్లవకారుడు. జతీన్‌దాస్ పోరాట చరిత్ర, త్యాగాన్ని స్మరించుకుంటూ నేటి సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటంలో, సంవత్సరాల తరబడి జైల్లో మగ్గుతున్న కామ్రేడ్స్‌ను బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ప్రజలంతా ఉద్యమించాలని వక్తలు మాట్లాడారు.

దేశంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజాస్వామిక హక్కులను కాలరాస్తూ ప్రభుత్వాలు తమ ప్రయోజనాలను నెరవేర్చుకుంటున్నారు. వాటిని ప్రశ్నించిన మేధావులపై అర్బన్ నక్సల్స్ పేరుతో తప్పుడు సాక్షాలు సృష్టించి అరెస్టు చేస్తున్నారు. ఆదివాసీ చట్టాల అమలుకై జల్-జంగల్-జమీన్-ఇజ్జత్-అధికారంకై పోరాడుతున్న ఆదివాసీ ప్రజలపై ఫారెస్టు అధికారుల దాడులు, అరెస్టులు చేస్తున్నారు. అంతేకాకుండా నక్సల్స్ పేరుతో అనేక మంది ఆదివాసీ ప్రజలపై లెక్క లేనన్ని కేసులు పెట్టి అరెస్టు చేసి జైల్లో బంధిస్తున్నారు. ఈ సంఖ్య రోజు రోజుకు పెంచుతూ దేశాన్నే జైలుగా మార్చుతున్నారు.

జైల్లో ఖైదీల హక్కులను కాలరాస్తూ కనీస వసతులను ఆహారంతో పాటు మంచి నీరు, అనారోగ్యంగా ఉన్న ఖైదీలను పట్టించుకోకుండా హత్య చేస్తున్నారు. మహిళా ఖైదీల పరిస్థితి మరింత దారుణంగా ఉంది. చిత్రహింసలకు గురి చేస్తూ అత్యాచారాలు చేస్తున్నారు. వారి హక్కుల గురించి మాట్లాడిన ఖైదీలకు చిత్రహింసలు పెట్టి, జైల్లోనే హత్య చేయడం సర్వ సాధారణంగా మారిపోయిందని వక్తలు మాట్లాడారు. ఇంత క్రూర సామ్రాజ్యవాదానికీ, ప్రభుత్వ పాలనకు వ్యతిరేక ప్రజలంతా ఐక్య పోరాటాలు నిర్వహించాలని పిలుపునిస్తూ పత్రిక ప్రకటనలు, పోస్టర్స్, బ్యానర్స్ ద్వారా ప్రచారం చేయటం జరిగింది.

## పార్టీ 18వ వార్షికోత్సవాలను ఘనంగా జరుపుకున్న విప్లవ ప్రజలు ప్రజలు

**పూజారికాంకేర్ పంచాయితీ :** పార్టీ 18వ వార్షికోవాలను విప్లవోత్తేజంతో, జేఎన్‌యమ్ కళాకారుల పాటలతో, డప్పుల దరువులతో 250 మంది ప్రజలతో ర్యాలీతో ప్రారంభమైన సభ ఘనంగా జరిగింది.

మార్క్సిజం-లెనినిం-మావోయిజం సిద్ధాంతం వెలుగులో పీపుల్స్‌వార్, యమ్‌సీసీ పార్టీలు రెండు 2004, సెప్టెంబర్ 21వ తేదిన కలిసి భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు)గా ఏర్పాటయింది. ఇప్పటికీ 18 సంవత్సరాలు పూర్తి చేసుకుంది. సామ్రాజ్యవాదుల, పెట్టుబడిదారుల, దళారీ బూర్జువా పాలక వర్గాల ప్రజా దోపిడీ విధానాలను ఎప్పటికప్పుడు ఖండిస్తూ దేశంలో దోపిడీ, పీడన, అణచివేత, వివక్ష లేని ఒక నూతన ప్రజాస్వామిక వ్యవస్థను అంతిమంగా సోషలిజం, కమ్యూనిజం స్థాపనకై అలుపెరుగని సాయుధ పోరాటాన్ని నడుపుతుంది. ఈ పోరాటంలో ఎందరో వీరులు ప్రాణ త్యాగాలు చేశారు వారందరిని స్మరించుకొని జోహార్లు తెలుపుతూ





సభ ప్రారంభమైంది.

సామ్రాజ్యవాదుల, దళారీ పాలక వర్గాల లాభాల కోసమే నరేంద్ర మోడీ 2022 నాటికి దేశంలో మావోయిస్టు పార్టీని నిర్మూలిస్తానని సమాధాన్ దాడిని ప్రారంభించాడు. ప్రజల పక్షాన నిలబడి ప్రజా శ్రేయస్సుకై పోరాడుతున్న పార్టీపై తప్పుడు ప్రచారం చేస్తూ, అమాయక ఆదివాసీ ప్రజలకు డబ్బులు ఆశ చూపించి ఇన్‌ఫార్మర్స్‌గా తయారు చేసినప్పటికీ పార్టీ వెనకడుగు వేయకుండా ప్రజల పక్షాన నిలబడి గెరిల్లా ఎత్తుగడలతో సాయుధ పోరాటాన్ని నడిపిస్తుంది. ప్రజా ప్రభుత్వాలను ఏర్పాటు చేసి దేశానికి ఒక దిక్సూచిని చూపిస్తుందని వక్తలు మాట్లాడారు.

ప్రజా ప్రభుత్వాలను ధ్వంసం చేయడానికి ఆదివాసీ ప్రాంతాలలో

రోడ్లు, టెలిఫోన్ వ్యవస్థను ఏర్పాటు చేస్తూ దండకారణ్యంలో డ్రోన్ దాడిని ప్రారంభించి ప్రజల జీవితాలను, అడవులను బొందల గడ్డగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మారుస్తున్నాయి. ప్రజలపై పాలక వర్గాల అమలు చేస్తున్న దుర్మార్గమైన చర్యలకు, దోపిడీకి వ్యతిరేకంగా ప్రజలంతా ఐక్య పోరాటాలు చేయాలని వక్తలు మాట్లాడారు. సమాధాన్ ప్రహార్ దాడిని ఓడిస్తూ పీఎల్‌జీఏను, అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమాన్ని బలోపేతం చేస్తూ సామ్రాజ్యవాద, దళారీ నిరంకుశ పెట్టుబడిదారీ, భూస్వామ్య వ్యతిరేక పోరాటాలను తీవ్రతరం చేస్తూ దేశంలో బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిజానికి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిస్తూ పత్రిక ప్రకటనలు, పోస్టర్స్, బ్యానర్స్ ద్వారా ప్రచారం చేయడం జరిగింది.

**చెన్నాపురం పంచాయితీ :** నిత్యం శత్రువు నిర్బంధం లోనే పార్టీ 18వ వార్షికోత్సవాలను సెప్టెంబర్ 24వ తేదిన విప్లవోత్తేజంతో 313 మంది ప్రజలతో ర్యాలీగా సభ జరిగింది.

రెండు విప్లవ స్రవంతులు కలిసి సీపీఐ (మావోయిస్టు) పార్టీగా ఆవిర్భవించింది. భారత కమ్యూనిస్టు ఉద్యమంలో నిజమైన కార్మికవర్గ పార్టీగా ప్రజలకు నాయకత్వం అందిస్తుంది. భారత దోపిడీ పాలక వర్గాలు మన పార్టీ నాయకత్వంలోని ఉద్యమాన్ని తుడిచిపెడతానని సమాధాన్-ప్రహార్ దాడిని ప్రారంభించాడు. ప్రభుత్వాలు ఎన్ని దాడులకు పన్నాగాలు పన్నినా పార్టీ, పీఎల్‌జీఏ, ప్రజలు ఎప్పటికప్పుడు ఓడిస్తూనే ఉన్నారు. గెరిల్లా జోన్లలో ప్రజా ప్రభుత్వాలు నడుస్తున్నాయి. కార్మిక, కర్షక, మహిళలు, విద్యార్థులు, యువజనులు, మేధావులు, మధ్యతరగతి తదితర పీడిత వర్గాల, సెక్షన్ల, పీడిత జాతులు ఆందోళనలు చేస్తున్నారు. ప్రభుత్వాలు తీసుకొచ్చే ప్రజా వ్యతిరేక విధానాలను పార్టీ ఎప్పటికప్పుడు వ్యతిరేకిస్తూ ప్రజలను పోరాటంలో నడవాలని పిలునిస్తుంది. ప్రజలు మన పార్టీ నాయకత్వాన్ని కోరుకుంటున్నారు. అందుకే ప్రజలంతా మరింత విప్లవోత్తేజంతో గెరిల్లా యుద్ధంలో పాల్గొంటూ వర్గ పోరాటాన్ని తీవ్రతరం చేయాలని వక్తలు మాట్లాడారు.

**శబరి మండలంలో :** చుట్టూ పోలీసు క్యాంపుల మధ్య, శత్రువు నిర్బంధం లో పార్టీ 18వ వార్షికోత్సవాలను సెప్టెంబర్ 22వ తేదిన విప్లవోత్తేజంతో 191 మంది ప్రజలతో సభ జరిగింది.

దేశంలో హిందుత్వ ఫాసిస్టు ప్రభుత్వం బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి ప్రజలపై అత్యంత దారుణమైన దాడులకు పాల్పడుతుంది. బూటకపు పోలీసుల ప్రలోభాలకు, సంక్షేమ పథకాలకు ప్రజలు వెనకడుగు వేయకుండా పార్టీని, ప్రజాసేనను బలోపేతం చేయడానికి యువతి, యువకులు భర్తీ కావాలని వక్తలు మాట్లాడారు. అలాగే ప్రజా యుద్ధంలో ప్రజలంతా పాల్గొని యుద్ధాన్ని తీవ్రతరం చేయాలని, శత్రు వ్యూహాత్మక 'సమాధాన్' దాడిని ఓడించాలని వక్తలు మాట్లాడటం జరిగింది.

## ప్రజా ద్రోహి, పోలీస్ ఇన్ఫార్మర్ ఇర్ప రాముడు ఖతం

దేశ వ్యాప్తంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విప్లవోద్యమాన్ని నిర్మూలించే లక్ష్యంతో విశ్వ ప్రయత్నాలు చేస్తున్నాడు. అందులో భాగంగానే సమాచార యంత్రంగాన్ని తయారు చేసుకుంటూ, బలోపేతం చేస్తున్నాడు.

బీకేఏఎస్ఆర్ డివిజన్, చర్ల-శబరి ఏరియాలో పోలీసులు డబ్బులు ఆశ చూపడం, సివిక్ యాక్షన్ ప్రోగ్రామ్, సెల్‌ఫోన్ ఇస్తానని ఇలా రకరకాల ఆశలు కల్పిస్తూ జిత్తుల మారి ఎత్తుగడలు వేస్తూ ప్రజలను ఇన్ఫార్మర్స్‌గా తయారు చేసుకుంటున్నాడు. ఈ విధంగా విప్లవోద్యమ పురోగమనాన్ని అడ్డుకుంటూ ప్రజల చావులకు ప్రభుత్వాలు, పోలీసులు కారణమవుతున్నారు.

చర్ల మండలం కుర్నపల్లి పంచాయితీ గ్రామంలో ఆర్థిక పరిస్థితులను, వైరుధ్యాలను ఉపయోగించుకొని ఇర్ప రాముడు అనే వ్యక్తికి డబ్బులు ఆశ చూపించి ఇన్ఫార్మర్‌గా మార్చుకున్నాడు. పోలీసులు ఇచ్చిన రెండు నెలల ఏఎస్‌పీఓగా ట్రైనింగ్‌లో పాల్గొని ప్రజా ద్రోహిగా తయారైనాడు.

గత మూడు సంవత్సరాలుగా పోలీసు ఇన్ఫార్మర్‌గా పని చేస్తూ పార్టీ రహస్యాలను, గ్రామాలలో సంఘ నాయకుల సమాచారం తెలియజేస్తున్నాడు. అంతేకాకుండా గ్రామ రహదారులపై ఉంటూ వచ్చి పోయే వారిని గమనిస్తూ సమాచారం తెలియజేస్తున్నాడు.

ఇర్ప రాముడు ప్రజలకు అనుమానం రాకుండా తన గ్రామంలోనే ఉంటూ రహస్యంగా చర్ల పోలీసులకు సెల్‌ఫోన్ ద్వారా సమాచారం చెప్పేవాడు. రకరకాల పద్ధతుల ద్వారా పార్టీ రహస్య పనులను తెలుసుకుంటూ ఏరియాలో మిలీషియాను నిర్మూలించడానికి పోలీసులకు సహకరిస్తూ వారిపై దాడి చేయడానికి పాల్పడ్డాడు. పార్టీకి సహకరించే సానుభూతిపరుల వివరాలను చెప్పాడు. కమిటీలో ఉండే నాయకత్వ కామ్రేడ్స్‌ను సరెండర్లకు ప్రోత్సాహిస్తూ, పార్టీకి సహకరించకండి అంటూ ప్రచారం చేస్తూ బెదిరించడం లాంటివి చేశాడు.

ఈ విధంగా పోలీసు ఇన్ఫార్మర్‌గా పని చేస్తూ ప్రజలకు, పార్టీకి ద్రోహం చేస్తున్న ఇర్ప రాముడును పీఎల్‌జీఏ పట్టుకొచ్చి విచారించి శిక్షించడం (ఖతం) జరిగింది.

## ప్రజా ద్రోహి, పోలీస్ ఇన్ఫార్మర్ జాడి బసంత్ ప్రజా కోర్టు అభిప్రాయంతో ఖతం

తెలంగాణలో మావోయిస్టు పార్టీని నిర్మూలించే పథకంలో భాగంగా తెలంగాణ-ఛత్తీస్‌గడ్ బార్డర్ గ్రామాలపై కేంద్రీకరించి మా ఊసూర్ బ్లాక్, పూజారి కాంకేర్ పంచాయితీలో కొత్తపల్లి గ్రామంలోని నిరుద్యోగ యువకులకు డబ్బులు ఆశ చూపించి, మాయ మాటలు చెప్పి పోలీసు ఇన్ఫార్మర్‌గా తయారు చేసుకున్నాడు. జాడి బసంత్ గత రెండు సంవత్సరాలుగా రహస్య పోలీస్ ఇన్ఫార్మర్‌గా పనిచేశాడు. ప్రతి నెల పోలీసుల నుండి డబ్బులు తీసుకుంటూ గ్రామంలోని యువకులను ఇన్ఫార్మర్ టీంగా తయారు చేసుకున్నాడు. పార్టీ, సంఘాల, పార్టీ సానుభూతిపరుల సమాచారం పోలీసులకు చేరవేస్తున్నాడని తెలియడంతో ప్రజలు, కమిటీ, పార్టీ బసంత్‌కు రెండు, మూడు సార్లు హెచ్చరిక చేసినప్పటికీ ఎలాంటి మార్పు కనిపించలేదు.

బసంత్ వెంకటాపురం, చర్ల ఎస్ఐ కంట్రోల్‌లో ఉంటూ పార్టీ మీటింగ్‌లలో పాల్గొంటూ గ్రామాల సంఘనాయకులను పట్టించడానికి ప్రయత్నాలు చేసాడు. తెలంగాణ పోలీసులను గ్రామాలలోకి తీసుకుపోవడానికి రూటర్‌గా ఉంటూ సంఘ నాయకుల ఇండ్లు చూపించడం చేశాడు. గ్రామ ప్రజలపై నిఘా పెట్టి ఎటు వెళ్ళినారని ఆరా తీస్తున్నాడు. దళంపై దాడి చేయిస్తే 10 లక్షలు ఇస్తామని ఎస్ఐ చెప్పడంతో దళం సమాచారం కోసం అనేక ప్రయత్నాలు చేసారు.

ప్రజా ద్రోహులైన జాడి బసంత్‌తో పాటు ఇద్దర్ని పట్టుకొచ్చి విచారించడం జరిగింది. ప్రజా కోర్టులో ప్రజల ఎదుట వారి తప్పులను ఒప్పుకున్నారు. ప్రజల తీర్పు మేరకు ఇద్దర్ని హెచ్చరిక చేసి వొదలటం జరిగింది. జాడి బసంత్‌ను ప్రజల తీర్పు మేరకు ఖతం చేయడం జరిగింది.

### శత్రువుపై ప్రతిఘటన దాడి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, ఫారెస్టు అధికారులు, పోలీసులు అటవీ ఆదివాసీ గ్రామాలలో ఆదివాసీ చట్టాలను తుంగలో తొక్కి అటవీ సంపదను దోచుకోవడానికీ అనేక ప్రయత్నాలు చేస్తున్నాయి. అందులో భాగంగా గ్రామ సభ అనుమతి లేకుండా పోలీసు క్యాంపులు నిర్మాణం చేస్తున్నాయి. పోలీసులు గ్రామాలలో రోజు కూంబింగ్స్ చేస్తూ ప్రజలను చిత్రహింసలకు గురిచేసి సంఘాలలో, మిలీషియాలో పని చేస్తున్నారనే కారణాలు చూపుతూ అక్రమ కేసులు బనాయిస్తున్నారు. ప్రజలు వేసిన పంట పొలాలను నాశనం చేస్తున్నారు. దళాలపై దాడులు చేస్తూ ఎన్‌కౌంటర్, బూటకపు ఎన్‌కౌంటర్ చేస్తున్నాడు.

ఈ శత్రువు దాడిని ఎదుర్కొంటూ పూసుగుప్ప క్యాంపు దగ్గర మిలీషియా, దళం పెట్టిన బూబీట్రాప్ పేలి ఒక పోలీస్ చనిపోయాడు.

## జేఎమ్‌డబ్ల్యూపీ డివిజన్

### పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని ధర్నా రాస్తారోకోలు చేసి సాధించుకున్న రైతులు

వెంకటాపురం మండలంలో ఉన్న గ్రామాల ఆదివాసి రైతులు కొన్ని తరాలుగా పోడు కొట్టి వ్యవసాయం చేస్తున్నారు. ఆ భూములను ఫారెస్టు వాళ్లు గుంజుకుని మొక్కలు నాటడానికి ప్రయత్నం చేస్తున్నారు. ఆ భూములకు పట్టాలు ఇవ్వాలని ప్రజలు ధర్నాలు, రాస్తారోకోలు చేసి సాధించుకున్నారు. పెంకవాగు, తిప్పపురం, కొత్తగుంపు గ్రామాల మధ్య ఉన్న భూములను గుంజుకుని అక్రమంగా ఆక్రమించి పార్క్ ఏర్పాటు చేశారు.

### ఇసుక ర్యాంపుల్లో కూలీ పనులు ఇవ్వాలని ఆదివాసులు పోరాడి సాధించుకున్నారు

వాజేడు మండలం చింతూరు, లక్ష్మీపురం, అర్లగూడెం గ్రామాల ఆదివాసి ప్రజలకు సొసైటీల పేరిట వారికి కూలి పనులు కల్పించారు. కాంట్రాక్టర్లు ఆదివాసీలకు మాత్రమే కూలి పనులు కల్పిస్తూ స్థానిక గిరిజనేతరులకు కూలీ పనికి వారికి హక్కు లేదు. కాబట్టి మా ప్రాంతంలో ఇసుక ర్యాంపుల్లో కూలి పనులు ఇవ్వాలనే డిమాండ్‌తో పోరాడి సాధించుకున్నారు.

### జూలై 28 అమరవీరుల దినోత్సవం

వెంకటాపురం-వాజేడు ఏరియాలో వెంకటాపురం మండలంలో టీఎస్‌సీ, జేఎమ్‌డబ్ల్యూపీ డివిజన్, వెంకటాపురం-వాజేడు ఏరియా పేరుతో ఉన్న కరపత్రాలు, పోస్టర్లు ఉప్పెడు, వీరాపురం, వెంకటాపురం, గొల్లగూడెం, వాజేడు మెయిన్‌రోడ్డులో వేయడంతో ప్రచారం జరిగి ప్రజలపై మంచి ప్రభావం వేసింది.

### సెప్టెంబర్ 21 పార్టీ విలీన దినోత్సవం

సెప్టెంబర్ 21 పార్టీ విలీన దినోత్సవం సందర్భంగా పాలెం, టేకులబోర్, కాలనీ, తిప్పపురం, కొండపురం, ముత్తారం, కుక్క తొర్రె, పాత్రపురం వెంకటాపురం-వాజేడు రహదారిలో కరపత్రాలు, పోస్టర్లు మధ్య మధ్య వేయడంతో ప్రజల్లో మంచి ప్రభావాన్ని వేసింది.

### ఆదివాసుల పోడు భూములు లాక్కొని కూలీలుగా మారుస్తున్న ఫారెస్టు అధికారులు

వెంకటాపురం-వాజేడు ఏరియాలో ఎన్నో యేండ్లుగా పోడుకొట్టి పోడు వ్యవసాయం చేస్తున్నారు. ఆ భూములను ఫారెస్టు డిపార్ట్‌మెంట్ వాళ్లు వచ్చి భూములను సాగుచేయ వద్దని మీరు ఎప్పుడైనా ఇక్కడి నుండి వెళ్లిపోయేవారని వారిని విత్తనాలు వేయకుండా అడ్డుకుని కేసులు పెడతామని బెదిరిస్తూ బలవంతంగా భూములను లాక్కొని మొక్కలు నాటుతున్నారు. గతంలో సాగుచేసుకుంటున్న పంట భూములకు అడవిలో నుండి వచ్చే ఒర్రెల ద్వారా చెరువులు నిండి పంటలు పండేవి. అలాంటి చెరువులకు నీళ్లు రాకుండా ఫారెస్టు వాళ్లు జంతువులకు త్రాగడానికి నీళ్లు లేవనే పేరుతో కొత్త చెరువులు పోసి ఆ నీటిని మళ్లిస్తున్నారు. దానితో ఆదివాసి ప్రజలంతా చెరువులలో నీళ్లు నిండక పంటలు పండక కూలీ పనులు చేసుకుంటూ బ్రతుకుతున్నారు.

### పోలీసు ఇన్‌ఫార్మర్ సప్కా గోపాల్ ఖతం

ములుగు జిల్లా వెంకటాపురం మండలం సూరవేడు పంచాయితీ కొండపురం గ్రామం సప్కా గోపాల్ 2007 నుండి పోలీసు ఇన్‌ఫార్మర్‌గా మారినాడు. ఇతను 20 సంవత్సరాల క్రితం ఛత్తీస్‌గఢ్ నుండి వలసవచ్చి కొండపురం (బస్తర్ గుంపు) గ్రామంలో బ్రతుకుతున్నాడు. ఇతను గ్రామపెద్ద. గ్రామ పెద్దగా ఉంటూ ప్రజలపై పెత్తనం చెలాయిస్తూ ఉండేవాడు. గ్రామస్తులందరు కలిసి పోడు నరికి వ్యవసాయం చేస్తున్న భూమిని ఫారెస్టు వాళ్లు బలవంతంగా ఆపి మొక్కలు నాటినారు. గ్రామపెద్ద మాత్రం ఫారెస్టు పోలీస్, ప్రభుత్వంతో కుమ్మక్కయి ఇతను ఒక్కడు 9 ఎకరాలు భూమిని పట్టా చేసుకున్నాడు.

సప్కా గోపాల్ 2007 లో పోలీస్ ఇన్‌ఫార్మర్‌గా మారినాడు. గ్రామంలోకి ఎవరి బంధువులు వచ్చినా, కొత్తవాళ్లు కనబడినా, వారు బంధువుల వద్దకు, పనులకోసం ఎక్కడికి వెళ్లినా పార్టీని కలిసి వచ్చారని పోలీసులకు చెప్పి, అరెస్టులు చేయించి కేసులు పెట్టించేవాడు. ఇతనికి చాలాసార్లు పద్ధతులు మార్చుకోవాలని చెప్పడం, ఇతనిపై హెచ్చరిస్తూ

పోస్టర్లు వేయడం, లెటర్లు రాయడం జరిగింది. అయినప్పటికి పద్ధతులు మార్చుకోకపోవడంతో 9 నవంబర్ 2022 నాడు సప్కా గోపాల్‌ను ప్రజల అభిప్రాయం ప్రకారం ఖతం చేయడం జరిగింది.

## జేఎమ్‌డబ్ల్యూపీ డివిజన్‌లో శత్రు నిర్బంధం రిపోర్టు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొనసాగిస్తున్న 'సమాధాన్' ప్రహార్ దాడిలో భాగంగా డివిజన్ ఉద్యమాన్ని నిర్మూలనకు శత్రువు వివిధ రకాల నిర్బంధ పద్ధతులను అమలు చేస్తున్నాడు. సామ్రాజ్యవాదుల, పెట్టుబడుదారుల, భూస్వాముల ప్రయోజనాలను నెరవేర్చడానికి అనేక రకాల పథకాలను రూపొందించి చేసుకున్న ఒప్పందాలను అమలు పరచడానికి ఫాసిస్టు పాలన కొనసాగిస్తున్నాయి.

డివిజన్ ఉద్యమాన్ని నిర్మూలించాలనే పథకంతో అణిచివేత చర్యలపై కేంద్రీకరించి పోలీస్ డిపార్ట్‌మెంట్‌కు అధిక నిధులు కెటాయించి ఆయుధాలు, శిక్షణనిస్తూ పోలీస్ బలగాలను ఆధునీకరిస్తున్నది. మారుమూల గ్రామాలలో ఒక గ్రామం ఉన్నకూడా రోడ్డు వేయడం, మొబైల్ టవర్స్ వేయడం చేస్తూ లంపెన్ యువతను ఇన్‌ఫార్మర్స్‌గా విస్తృతంగా తయారు చేసుకొని సమాచార ఆధారిత దాడులు చేయడానికి ప్రయత్నాలు తీవ్రంగా చేస్తున్నాయి. ఏజెన్సీ ప్రాంతాల్లో ఉన్న ప్రతి గ్రామానికి ప్రతి గూడెంకు ప్రధానంగా ఛత్తీస్‌గడ్ నుండి తెలంగాణకు వలస వచ్చి బతుకుతున్న ఆదివాసీ గూడెంలకు డీఎస్‌పీ, ఎస్‌ఐలు స్వయంగా పోయి చాలాసార్లు మీటింగ్‌లు పెడుతూ సివిక్ యాక్షన్ ప్రోగ్రాములు చేస్తూ మావోయిస్టులు అభివృద్ధి నిరోధకులని, వారిని మీ వద్దకు రానివ్వద్దని, వారికి సహకరించవద్దని, వస్తే చెప్పాలని, కొత్తవ్యక్తులు కనబడితే చెప్పాలని నిద్రలో ఉన్న ప్రజలను కూడా లేపి జమచేసి మీటింగ్ పెట్టి చెప్పడం, ఒకవేళ సహకరిస్తే కఠిన చర్యలు ఉంటాయని బెదిరిస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారు.

పోలీసులు చాలా గ్రామాల్లో కార్టెన్ సెర్చ్ పెట్టి పార్టీకి సహకరించవద్దని వారు అభివృద్ధి నిరోధకులని మీటింగ్ పెట్టి చెప్పుతున్నారు. ప్రజలకు రకరకాల వస్తువులు ఇస్తూ ఆశలు కల్పిస్తూ కొంతమందిని లోబర్చుకొని నెట్‌వర్క్‌గా తయారు చేసుకుంటున్నాడు. దళం వస్తే సమయం ఇవ్వాలని ఫోన్ నెంబర్స్ ఇస్తున్నారు.

మన పార్టీ వార్షికోత్సవాలు సందర్భంగా జూలై 28, సెప్టెంబర్ 21, డిసెంబర్ 2న పోస్టర్లు వేస్తారని ఒకవేల పడితే మీదే బాధ్యత అని మాజీలను బాధ్యులను చేస్తున్నారు. ఒకవేల ఎవరు వేసినా సాధారణ ప్రజలను కూడా అరెస్టు చేసి మిలిషియా సభ్యులని, సంఘ నాయకులని, సానుభూతిపరులని మీడియా ముందు ప్రవేశపెట్టి పార్టీ సంబంధాలు ఉన్నాయంటూ తప్పుడు కేసులు పెట్టి, జైలుకు పంపుతున్నారు. పోలీసులు వ్యాపారస్తులను, వాహనదారులను బెదిరిస్తూ సర్పంచ్‌లు, ఎంపీటీసీల ద్వారా టీఆర్ఎస్ ప్రభుత్వం డబ్బులు జమచేసి సీసీ కెమెరాలు పెట్టిస్తున్నారు.

మాజీలను నిరంతరం నిఘాలో ఉంచుతూ వారిని వారానికి ఒకసారి వచ్చి సంతకం పెట్టి పోవాలని కండీషన్ పెడుతున్నారు.

ఛత్తీస్‌గడ్ నుండి వలస వచ్చిన ఆదివాసీ గూడాలను నిరంతరం ఒక బ్యాచ్ వచ్చి సంతకం పెట్టాలని కండీషన్ పెడుతూ వారితో పోలీస్‌స్టేషన్ చుట్టూత పనులు చేయిస్తూనే మీరు పార్టీకి కలిసి సహకరిస్తున్నారని నిరంతరం వేధిస్తూ వారిని చాలా ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ఆదివాసులు ఎటుపోయిన ఎస్‌ఐకి చెప్పిపోవాలని కండీషన్ పెడుతూ మానసికంగా కృంగదీస్తున్నారు. ఈ కారణంగా వారు ఆర్థికంగా చాలా నష్టపోతున్నారు.

డివిజన్‌లో దళాలు తిరగగూడదనే ఉద్దేశ్యంతో గోదావరి నది ఇరుపక్కల, ఒడ్డుపై నిఘాపెడుతూ నిరంతరం పెట్రోలింగ్ చేస్తూ ఆంబుష్‌లు పెడుతున్నాడు. గోదావరి రేవులపై నిఘాపెడుతున్నాడు. టీజీలో 100 మంది ఎన్ఎస్‌జీ కమాండోలను గోదావరి తీరంవెంట దించి కూంబింగ్ చేపట్టారు.

ఆగస్టు నెలలో ఏటూరునాగారం-మహదేవపూర్ ఏరియా తాడ్వాయి మండలంలో పోలీసులు దళం సమాచారంతో వచ్చినారు. శత్రువుదాడి నుండి చాకచక్యంతో దళం తప్పుకుంది వాడి దాడి విఫలం కావడంతో పోలీస్‌లు మాత్రం ఫైరింగ్ అయిందని ప్రజలను గందరగోళపరిచి భయభ్రాంతులకు గురిచేసినాడు. మావోయిస్టులకు సహకరించవద్దని, కొత్త వ్యక్తులు వస్తే చెప్పాలని, వారికి సహకరిస్తే కఠిన చర్యలు ఉంటాయని ప్రచారం చేసి భయభ్రాంతులకు గురిచేశాడు. రోడ్డుపై వాహనాలు చెక్‌చేసి, ప్రతీ వ్యక్తిని బట్టలు విప్పి చెక్ చేయడం, ఆధార్ కార్డులు అడగడం, ఎక్కడకి ఎందుకు పోతున్నారని, ఎప్పుడు వస్తారని అడిగి ప్రజలను చాలా ఇబ్బందులకు గురిచేసారు.

దళాలపై ఎన్‌కౌంటర్ చేస్తే ప్రమోషన్స్, రివార్డ్, అవార్డ్స్ వస్తాయని ఆశతో డీఎస్‌పీ, సీఐ, ఎస్‌ఐలు మాజీలను, వలస ఆదివాసీలను ఇన్‌ఫార్మర్‌గా మార్చుకుని సమాచారం తెలుసుకుని స్వయంగా బ్యాచీల వెంట ఉంటూ చిన్న చిన్న బ్యాచీలుగా కూంబింగ్స్ నిర్వహిస్తున్నారు.

ఏటూరునాగారం-మాహదేవపూర్ ఏరియాలో జూలై 28 అమరవీరుల వారోత్సవాలు సందర్భంగా రెండు గ్రామాలలో పోస్టర్స్ వేసారు. వాటిని ప్రచారం కాకుండానే తెల్లవారక ముందే వాటిని తీసి కాలబెట్టారు. ఎలాంటి ప్రచారాన్ని కూడ భరించే పరిస్థితిలో శత్రువు లేదని అర్థమవుతుంది.

వెంకటాపురం-వాజేడు ఏరియాలో గుట్టపైన ఉన్న గ్రామస్తులను పోలీసులు వారానికి ఒకసారి రావాలని కండీషన్ పెడుతూనే వారోత్సవాల సందర్భంగా వారు వచ్చి మీటింగ్ పెడతారని 10-15 రోజుల వరకు పోలీస్‌స్టేషన్స్‌లోనే ఉంచుకుని పంపిస్తున్నారు. కర్రెగుట్ట క్రింది గ్రామాల ప్రజలందరు ప్రతిరోజు వంతుల వారిగా కండీషన్‌కు వచ్చి సంతకం పెట్టిపోవాలని ఒత్తిడి చేస్తున్నారు. ఒకవేల వ్యవసాయ పనులుండి పోకపోతే వారిని వచ్చి అరెస్టు చేసి పట్టుకొని పోయి బెదిరించడం, కొట్టడం చేస్తున్నారు. మావోయిస్టులకు సహకరించవద్దని సహకరిస్తే కఠిన చర్యలు ఉంటాయని కొత్తవాళ్లు వస్తే చెప్పాలని బెదిరిస్తున్నారు. చాలా మందిని పోస్టర్స్ వేశారని, బాంబులు పెట్టారని వారిని అరెస్టులు చేసి కేసులు పెట్టి జైలుకు పంపుతున్నారు.

టీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలు అమలు చేస్తూ పోరాడుతున్న ప్రజలపై తీవ్రమైన నిర్బంధాన్ని కొనసాగిస్తున్నది. అయినప్పటికి ఈ నిర్బంధానికి వ్యతిరేకంగా పీడిత ప్రజలు అన్ని వర్గాల ప్రజలు వివిధ రకాల సమస్యలపై పోరాడుతున్నారు. శత్రువు అవలంభిస్తున్న కొత్త కొత్త పద్ధతులను అధ్యయనం చేస్తూ ప్రజలు ప్రతిఘటించవలసిన అవసరం ఉంది.

## ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా, కాంట్రాక్టు విధానాన్ని రద్దు చేయాలని, కార్మికుల హక్కులన్ని పునరుద్ధరించాలని సింగరేణి కార్మికుల నిరసన జ్వాలలు

### సింగరేణి ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కార్మికుల ధర్నా

**రుద్రంపూర్:** కేంద్ర ప్రభుత్వం సింగరేణి సంస్థను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టేందుకు కుట్ర పన్నుతోందని ఆరోపిస్తూ, సింగరేణి బొగ్గు బ్లాకుల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సింగరేణి కార్మికులు సింగరేణి కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ప్రైవేటీకరణ వైపు పరుగులు పెడుతున్న కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వరంగ సంస్థలను కార్పొరేట్ వ్యక్తులకు ధారదత్తం చేస్తుందని విమర్శించారు. 131 సంవత్సరాల చరిత్ర కల్గిన సింగరేణిని ప్రైవేటీకరణ చేస్తే సహించేది లేదని, ప్రైవేటీకరణ ఆపకపోతే సమ్మె సైరన్ ఊది కేంద్ర ప్రభుత్వం మెడలు వంచుతామని హెచ్చరించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని జనరల్ మేనేజర్‌కు అందజేశారు.

**కొత్తగూడెం:** సింగరేణి బొగ్గుగని కార్మికులు కొత్తగూడెం మేనేజరు కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తూ, కేంద్ర ప్రభుత్వం సింగరేణిలోని బొగ్గు బ్లాకుల ప్రైవేటీకరణకు కుట్ర పన్నుతోందని ఆరోపించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమ విధానాలను మార్చుకోవాలని సింగరేణి కార్మికులు డిమాండ్ చేశారు. బొగ్గు బ్లాకుల ప్రవేటీకరణను వెంటనే నిలుపుదల చేయాలని, లేని పక్షంలో ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం సమస్యల వినతి పత్రాన్ని జీఎంకు అందజేశారు.

**మందమర్రి:** సింగరేణిలో బొగ్గు గనుల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా జాతీయ రహదారి నుంచి జీఎం కార్యాలయం వరకు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. జీఎం కార్యాలయం ఎదుట ధర్నా చేస్తూ బొగ్గు బ్లాకుల ప్రైవేటీకరణను విరమించుకోకపోతే సమ్మెసైరన్‌తో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మెడలు వంచి కార్మిక శక్తిని చాటుతామని హెచ్చరించారు. అనంతరం జీఎంకు వినతి పత్రాన్ని అందజేశారు.

**రెబ్బెన:** బెల్లంపల్లి ఏరియా సింగరేణిలో ప్రైవేటీకరణ, కాంట్రాక్టీకరణను వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ జీఎం కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని జీఎంకు అందజేశారు.

### కోల్ ఇండియా జీవో అమలు చేయాలని కాంట్రాక్టు కార్మికుల నిరసన

**భద్రాద్రి కొత్తగూడెం:** సింగరేణి వ్యాప్తంగా 30 వేల మంది కాంట్రాక్టు కార్మికులు పని చేస్తున్నారు. కార్మికులతో వెట్టి చాకిరి చేయిస్తూ సింగరేణి అధికారులు, బడా కాంట్రాక్టర్లు లబ్దిపొందుతున్నారు. వేతనాలు అందకపోవడంతో బానిస శ్రామికుల్లాగా పని చేస్తున్నారు. సింగరేణిలో డిపార్టుమెంట్ల వారిగా అధికారులు, కాంట్రాక్టర్లు ఇష్టా రాజ్యంగా కాంట్రాక్టు కార్మికులతో పనులు చేయించుకుంటున్నారు. హక్కుల కోసం, వేతనాల పెంపుకోసం కాంట్రాక్టు కార్మికులు పోరాడుతున్న సింగరేణి యాజమాన్యం, కాంట్రాక్టర్లు పట్టించుకోవడం లేదు. ఇప్పటికైనా కోల్ ఇండియా తరహాలో కాంట్రాక్టు కార్మికులకు జీతాలు ఇవ్వాలని, డిమాండ్ చేస్తూ కాంట్రాక్టు కార్మికులు నిరసనలు చేస్తూ కార్మిక హక్కులు నెరవేర కుంటే ఉద్యమాలు తీవ్రం చేస్తామని కాంట్రాక్టు కార్మికులు సింగరేణి యాజమాన్యాన్ని, కాంట్రాక్టర్లను హెచ్చరించారు.

### కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని కాంట్రాక్టు కార్మికుల డిమాండ్

**రుద్రంపూర్:** సింగరేణిలో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని సింగరేణి కాంట్రాక్టు కార్మికులు



కాంట్రాక్టు కార్మికుల నిరసనలు

డిమాండ్ చేశారు. కోల్ ఇండియా వేతనాలను సింగరేణిలో అమలు చేయకుండా యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. సింగరేణి వ్యాప్తంగా 11 ఏరియాల్లో 30 వేల మంది కాంట్రాక్టు కార్మికులు వివిధ విధులు నిర్వహిస్తున్నారని, వారికి ఉద్యోగ భద్రత కల్పించడంలో యాజమాన్యం విఫలమైందన్నారు. కనీస వేతన చట్టాన్ని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

### దళారులను శిక్షించాలని సింగరేణి కార్మికుల డిమాండ్

**గోదావరిఖని:** సింగరేణిలో జూనియర్ అసిస్టెంట్ ఉద్యోగాలు కల్పిస్తామని నిరుద్యోగులను మోసం చేస్తున్న దళారులను కఠినంగా శిక్షించాలని సింగరేణి కార్మికులు డిమాండ్ చేశారు. ఆర్ఎఫ్‌సిఎల్ ఉద్యోగాల వ్యవహారం మరవక ముందే సింగరేణి యాజమాన్యం తలపెట్టిన జూనియర్ అసిస్టెంట్ పోస్టులు ఇప్పిస్తామని దళారులు ముందుకు రావడం, సింగరేణి జూనియర్ అసిస్టెంట్ పోస్టుల ఉత్తీర్ణత కోసం కోచింగ్ సెంటర్‌లను ఏర్పాటు చేసి కొంత మంది దళారులు ఒక్కొక్క నిరుద్యోగి నుండి రెండు లక్షల నుండి ఇరవై లక్షల వరకు వసూళ్లు చేస్తున్నారని ఆరోపించారు. సింగరేణి యాజమాన్యం దళారులపై కఠిన చర్యలు తీసుకోవాలని, నిరుద్యోగులకు న్యాయం జరిగేలా చూడాలని సింగరేణి యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు.

## కాంట్రాక్టు లెక్చరర్ల ధర్నా

**హైదరాబాద్:** రాష్ట్రంలోని 11 యూనివర్సిటీల్లో పని చేస్తున్న కాంట్రాక్టు లెక్చరర్ల (అసిస్టెంట్ ప్రొఫెసర్లు)ను రెగ్యులైజ్ చేయాలని ఉన్నత విద్యా మండలి ఎదుట ఆందోళన చేశారు. వర్షాన్ని కూడా లెక్క చేయకుండా కాంట్రాక్టు లెక్చరర్లు గొడుగులతో నిరసన తెలిపారు. సాంక్షన్డ్ పోస్టులల్లోనే పని చేస్తున్నామని, ఎన్నో ఏండ్లుగా యూజీసీ రూల్స్ ప్రకారం అన్ని అర్హతలతో యూనివర్సిటీల్లో పాఠాలు చెప్తున్నామని అన్నారు. కాంట్రాక్టు అసిస్టెంట్ రెగ్యులైజ్ చేసిన తర్వాతే మిగిలిన పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. కామన్ రిక్రూట్‌మెంట్ బోర్డు ద్వారా పోస్టులను భర్తీ చేస్తే, ఎన్నో ఏండ్లుగా పని చేస్తున్న కుటుంబాలు రోడ్డుపై పడతాయని ఆందోళన వ్యక్తం చేశారు. అనంతరం హయ్యర్ ఎడ్యుకేషన్ కౌన్సిల్ చైర్మన్‌కు వినతి పత్రం అందజేశారు.

## ఓసీ వద్ద గ్రామస్థుల ధర్నా

**కృష్ణ కాలనీ (భూపాలపల్లి):** రాంనాయక్ తండాలోని ఓపెన్‌కాస్టు-3 వద్ద గుర్రంపేట, పెద్దాపూర్, మాధవరావుపల్లి గ్రామస్థులు ఓసీ పనులు ఆపాలని ధర్నాకు దిగారు. ఓసీ-3లో చేపడుతున్న బాంబు బ్లాస్టింగ్‌లతో భూమి కదులుతూ నివాస గృహాలు



ఓసీ వద్ద ఆందోళన చేస్తున్న గ్రామస్థులు

పగుళ్లు పట్టి ఎప్పుడు కూలుతాయో తెలియని పరిస్థితుల్లో బిక్కుబిక్కుమంటూ జీవిస్తున్నాము. బాంబు బ్లాస్టింగ్‌ల వల్ల చెలరేగుతున్న దుమ్ము, దూళితో శ్వాసకోశ వ్యాధులు వస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. సింగరేణి యాజమాన్యం ఓపెన్‌కాస్టు భూనిర్వాసితులకు నష్టపరిహారంతో పాటు పునరావాసం కల్పించి సింగరేణిలో ఉద్యోగాలు ఇస్తామని నమ్మించి ఓసీ-3 పనులు ప్రారంభించింది. ఇప్పటి వరకు ఎలాంటి నష్ట పరిహారం ఇవ్వకుండా, పునరావాసం కల్పించకుండా, ఉద్యోగాలు కూడా ఇవ్వకుండా మోసం చేసింది. ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం గుర్రంపేట, పెద్దాపూర్, మాదవరావుపల్లి గ్రామస్థులకు నష్ట పరిహారం, పునరావాసం, ఉద్యోగాలు ఇవ్వకపోతే ఓసీ-3 పనులను అడ్డుకుంటామని ధర్నా నిర్వహించి సింగరేణి యాజమాన్యాన్ని హెచ్చరించారు.

## ప్రైవేట్ లారీల్లో బొగ్గు రావాణా నిలిపివేయాలి.

**గోదావరిఖని:** ప్రైవేట్ లారీల్లో బొగ్గు రవాణా నిలిపివేయాలని సింగరేణి కార్మికులు డిమాండ్ చేస్తూ ఆర్జీ-1,2 సీహెచ్‌పీ వద్ద ఆందోళన నిర్వహించారు. గతంలో మాదిరిగానే సింగరేణి సంస్థ లారీల ద్వారానే బొగ్గు రవాణా కొనసాగించాలని, పర్మినెంట్ పని స్థలాల్లో పర్మినెంట్ కార్మికులతోనే పనులు చేయించాలని, బొగ్గు గనుల నుంచి సీహెచ్‌పీకి బొగ్గు రవాణా ప్రైవేటు లారీలతో చేపడితే సహించేది లేదని, సింగరేణి సంస్థ లారీల ద్వారానే బొగ్గు రవాణా కొనసాగించాలని డిమాండ్ చేస్తూ అనంతరం అధికారులకు వినతి పత్రం అందజేశారు.

## ఓసీ-3 ప్రధాన గేటు ఎదుట బ్లాస్టింగ్ కార్మికుల ఆందోళన

**జయశంకర్:** గణపురం మండలంలోని ఓసీ-3 ఓపెన్ కాస్టులో పని చేస్తున్న బ్లాస్టింగ్ కార్మికులు, స్వీపర్లు జీఓ నంబర్ 22 ప్రకారం వేతనం అందించాలని డిమాండ్ చేస్తూ 4 తేదీ న ఆందోళన చేసారు. సింగరేణిలో పని చేస్తున్న కార్మికులకు పనికి తగ్గ వేతనం అందించాలన్న డిమాండ్‌తో ఓసీ-3 ప్రధాన గేటు ఎదుట ఆందోళనకు దిగి



ఆందోళన చేస్తున్న కార్మికులు

వంటావార్పు కార్యక్రమం చేపట్టారు. దీంతో గనిలోకి పోయే వాహనాలు పెద్దఎత్తున నిలిచిపోయాయి. కార్మికులు మాట్లాడుతూ ప్రస్తుతం కార్మికులకు కేవలం 11 వేలు రూ. మాత్రమే వస్తుందని జీఓ నంబర్ 22 ప్రకారం ప్రతి కార్మికునికి 20 వేలు రూ. వేతనం అందించాలని, కార్మికులందరికీ సింగరేణి ఆస్పత్రిలో ఉచిత వైద్యంతో పాటు, సింగరేణి ఉద్యోగులకు సమానంగా దసరా, దీపావళి బోనస్‌లను అందించాలని డిమాండ్ చేసారు. కార్మికుల పట్ల సింగరేణి సంస్థతో పాటు ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళనలను ఉధృతం చేస్తామన్నారు. కార్మికులు ఆందోళన చేస్తున్న విషయం తెలుసుకున్న గణపురం ఎస్ఐ ఘటన స్థలానికి చేరుకొని ఆందోళకారులతో మాట్లాడి సమస్య పరిష్కరించడానికి సంబంధిత అధికారులతో మాట్లాడుతానిని హామీ ఇవ్వడంతో ఆందోళనను విరమించారు.

## కనీస వేతనంకై కార్మికుల ధర్నా

ప్రభుత్వ ఆస్పత్రిలో పని చేస్తున్న శానిటేషన్, పేషెంట్, సెక్యూరిటీ కార్మికులకు జీఓ నెంబర్ 16 ప్రకారం రూ.15,600 వేతనం ఇవ్వాలని కోటిలోని డీఎమ్ఈ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున కార్మికులు ఆందోళనకు దిగారు. వైద్య ఆరోగ్యశాఖ మంత్రి కార్మికులకు రూ.15,600 వేతనం పెంచామని చెబుతున్నా కాంట్రాక్టర్లు మాత్రం తక్కువ వేతనం కార్మిలకు ఇచ్చి మోసం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఇంటిగ్రేటెడ్ స్పెసిలిటి హాస్పటల్ మేనేజ్‌మెంట్ సర్వీసెస్ కింద టెండర్లు పొందిన కాంట్రాక్టర్లు కార్మికులకు సక్రమంగా జీతాలు చెల్లించకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారు. వీటిపైన అధికారులు స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేస్తూ కార్మికులకు నిబంధన

ప్రకారం 4 పండగలకు, 4 జాతీయ దినాలకు సెలవులు ఇవ్వాలని, ఆర్జిత సెలవులు 15 రోజులు ఇవ్వాలని, కార్మికులను మోసం చేస్తున్న కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకొని కార్మికులకు న్యాయం చేయాలని విఎమ్ఈ ఆఫీస్‌లో వినతి పత్రం అందజేశారు.

### నల్ల బ్యాడ్జీలతో ఆర్టీసీ కార్మికుల నిరసన

**ముషీరాబాద్:** ఆర్టీసీ కార్మికుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలంటూ ఆర్టీసీ కార్మికులు డిమాండ్ చేస్తూ కేఎంపీఎల్, ఈపీకే పేరున కార్మికులపై వేధింపులు ఆపాలని ముషీరాబాద్ బస్ డిపో కార్మికులు నల్ల బ్యాడ్జీలు ధరించి విధులు నిర్వహించారు. స్పెషల్ ఆఫ్ డ్యూటీలను సింగిల్ క్రూ డ్యూటీలుగా మార్చరాదని, అన్ని కేటగిరీలలో అర్హత కల్గిన వారికి ప్రమోషన్లు ఇవ్వాలని, టీమ్ డ్యూటీలు చేయాలని, డ్రైవర్లపై వేధింపులు, కార్మికులు ఆత్మ హత్యలు చేసుకునేలా ప్రవర్తిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

### రిటైర్మెంట్ కార్మికుల ధర్నా

**పెద్దపల్లి:** దేశ వ్యాప్తంగా ఉన్న బొగ్గు సంస్థల్లో పని చేసి రిటైర్మెంట్ అయిన పెన్షన్ దారులకు పెన్షన్ పెంపుదల చేయాలని డిమాండ్ చేస్తూ రాజధాని ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద ఆల్ కోల్ ఇండియా పెన్షనర్స్ ధర్నా చేశారు. 1998వ సంవత్సరంలో ప్రవేశపెట్టిన కోల్‌మైన్స్ పెన్షన్ స్కీం ప్రకారం ప్రతి మూడు సంవత్సరాలకొకసారి పెన్షన్ పెంచాలని చట్టం రూపొందించినప్పటికీ, కోల్‌మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ సంస్థవారు గాని, బొగ్గు సంస్థల యాజమాన్యాలు గాని, కేంద్ర ప్రభుత్వం గాని ఎటువంటి చర్యలు చేపట్టలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత 24 సంవత్సరాల క్రితం నిర్ణయించిన రూ.350లు పెన్షన్ పొందుతున్న వారికి కరువు భత్యంతో కూడిన కనీస పెన్షన్ రూ.15,000లు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ రాజధాని ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద ధర్నా నిర్వహించారు.

### హమాలీ కార్మికుల ధర్నా

**ఇల్లందు:** హమాలీ కార్మికుల దిగుమతి, ఎగుమతి చార్జీలు పెంచాలని, కార్మికులపై వ్యాపారుల దాడిని నిరసిస్తూ ఇల్లందులో మౌన ప్రదర్శన నిర్వహిస్తూ పాత బస్టాండ్ సెంటర్ నుండి ర్యాలీ చేస్తూ తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. హమాలీ కార్మికులకు రేట్లు పెంచాలని, కార్మికులపై చేయి చేసుకున్న వారిపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. హమాలీ కార్మికులకు దిగుమతి, ఎగుమతి చార్జీలు పెంచాలని రేట్లు పెంచని యెడల ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

### పారిశుద్ధ కార్మికుల సమ్మె

పెద్దపల్లి జిల్లా రామగుండం మున్సిపల్ కార్పొరేషన్‌లో పని చేస్తున్న 400 మంది కాంట్రాక్టు పారిశుద్ధ కార్మికులు మెరుపు సమ్మెకు దిగారు. మూడేండ్ల నుంచి కార్మికులకు బట్టలు, చెప్పులు, కొబ్బరి నూనె, బుట్టలు, చీపుర్లు, పారలు ఇవ్వడం లేదని పనిముట్లు లేకుండా ఎలా పని చేయాలని అధికార్లను ప్రశ్నిస్తూ వాగ్వివాదానికి దిగారు. వర్షాలను సైతం లెక్క చేయకుండా తడుస్తూనే పనులు చేస్తున్నామని కనీసం రైన్‌కోట్లు కూడా ఇవ్వడం లేదని మండిపడ్డారు. వర్షాల కారణంగా అనేక మంది కార్మికులు రోగాల బారినపడ్డా కాంట్రాక్టర్లు పట్టించుకోవడం లేదు. ఏడు నెలలుగా ఏరియల్స్ ఇవ్వకుండా అడిగినప్పుడల్లా అప్పుడు ఇప్పుడు అని దాటవేస్తున్నారు. కార్పొరేషన్‌లో చెల్లించడానికి డబ్బులు లేవని మోసం చేస్తున్నారు. దోచుకోవడానికి, ఇతర పనులకు కేటాయించడానికి డబ్బులు వుంటాయి కానీ కార్మికులకు రావల్సిన ఏరియల్స్ ఇవ్వడానికి డబ్బులు లేవా అని అధికార్లను నిలదీశారు. సోసైటీలో అనేక అక్రమాలు జరుగుతున్నాయని కార్మికులు దాచుకున్న డబ్బులు లెక్క చెప్పాలని అవకతవకలను సరి చేయాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్, మేయర్ కార్మికుల వద్దకు వచ్చి చర్చలు జరిపి 7 నెలల ఏరియల్స్ బకాయిలు చెల్లిస్తామని ఏడాదికి సంబంధించి బట్టలు, రైన్‌కోట్లు, చెప్పులు, చీపుర్లు, పారలు, బుట్టలు అందిస్తామని మహిళలకు సఫరేట్ రైన్‌కోట్లు, మగ వారికి కాకి బట్టలు ఇస్తామని, సోసైటికి సంబంధించిన సమస్యలు అన్నింటిని పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో సమ్మె విరమించి కార్మికులు విధుల్లోకి వెళ్లారు.

### కార్మికులుగా గుర్తించి కనీస వేతనం అమలు చేయాలని ఆశా వర్కర్లు కలెక్టరేట్ ఎదుట ధర్నా

2013 సంవత్సరంలో 45వ ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ చేసిన సిఫారసుల ప్రకారం ఆశా వర్కర్లను కార్మికులుగా గుర్తించి ఫిక్స్‌డ్ వేతనం 10 వేలు ఇవ్వాలని ఈఎస్ఐ పెన్షన్ సౌకర్యం కల్పించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఆశాలను కార్మికులుగా గుర్తించి కనీస వేతనం ఇవ్వాలని 106 రోజుల పాటు సమ్మె చేస్తే సమ్మె అనంతరం ప్రభుత్వం కేవలం పారితోషకాలు పెంచి చేతులు దులుపుకుంది.

కరోన సమయంలో ఆశా వర్కర్లు అందించిన సేవలు ఎంతో గొప్పవని ప్రపంచ ఆరోగ్య సంస్థ కూడా వారి సేవలు వెలకట్ట లేనివని తెలిపిన రాష్ట్ర ప్రభుత్వానికి మాత్రం చీమ కూడా కుట్టినట్టు లేదు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి ఆశా వర్కర్ల సేవలను గుర్తించి కేంద్రం చెల్లించిన కరోన రిస్క్ అలవెన్స్ 16 నెలల బకాయిలు వెంటనే చెల్లించాలని 32 రకాల రిజిష్టర్లను ప్రభుత్వమే ప్రింటు చేసి సప్లయి చేయాలని ఆశా వర్కర్లు రిజిష్టర్ల కోసం పెట్టిన ఖర్చును ప్రభుత్వం వెంటనే చెల్లించాలని, అన్ని జిల్లా ఆస్పత్రుల్లో ఆశా వర్కర్లకు రెస్టు రూమ్‌లు ఏర్పాటు చేయాలి. స్కూటమి డబ్బాలను ఆశా వర్కర్లతో మోపించ వద్దని, ఆశా వర్కర్లకు ప్రమాద భీమా సౌకర్యం కల్పించాలి, హెల్త్ కార్డులు ఇవ్వాలి, ఐదు ఏండ్లుగా పెండింగ్ యూనిఫార్మ్స్ వెంటనే అందించాలని, వారాంతపు సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మేడ్చల్ మల్కాజిగిరి కలెక్టర్ ఎదుట ధర్నా చేస్తూ అనంతరం ఆర్‌డీవోకు వినతి పత్రం అందజేశారు.

## రాస్తారోకో చేస్తున్న ఉపాధి కూలీలు

**అశ్వారావు పేట:** సరిపడ కూలీ ఇవ్వడం లేదని సెప్టెంబర్ 25 న ఉపాధి హామీ కూలీలు ఆందోళనకు దిగారు. మండల పరిధిలోని పేరాయిగూడెం గ్రామ పంచాయితీ పరిధిలో హరితహారం మొక్కలు నాటేందుకు గుంతలు తీయడం, పాదులు తీయడం, మొక్కలకు ట్రీగార్డులను ఏర్పాటు చేయడం, పిచ్చి మొక్కలను తొలగించడం చేస్తున్నారు. ప్రతి రోజు 50 మంది కూలీలు కొన్ని రోజులుగా ఈ పనులన్నీ చేస్తున్నారు. రోజు వారీగా ఈ కూలీలకు 250 రూ.



జాతీయ రహదారి పై రాస్తారోకో చేస్తున్న ఉపాధి కూలీలు

చెల్లిస్తామని గ్రామ పంచాయితీ కార్యదర్శి శ్రీరామూర్తి చెప్పారు. పనులు చేసిన తరువాత రోజుకు 100రూ. మాత్రమే ఇవ్వడంతో కూలీలు అంతా కలిసి పంచాయితీ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. అనంతరం తమకు న్యాయం చేయాలని కోరుతూ అశ్వారావు పేట సత్తుపల్లి జాతీయ రహదారి పై కొద్ది సేపు రాస్తారోకో చేసారు. రహదారి పై భారీగా వాహనాలు నిలిచిపోవడంతో అధికారుల హామీతో కూలీలు ఆందోళన విరమించారు.

**డిమాండ్ల సాధనకై ధర్నా, నిరసన, రాస్తారోకో, ఆందోళన, సమ్మెలు చేస్తున్న వీఆర్ఏలు**

## వీఆర్ఏల సమ్మె

**కరీంనగర్:** వీఆర్ఏల సమస్యలు పరిష్కరించాలంటూ డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ ఎదుట సమ్మె చేశారు. సీఎం ఇచ్చిన హామీ మేరకు



కలెక్టర్ ముందు సమ్మెలో పాల్గొన్న వీఆర్ఏలు

వేతన సవరణ జీవోతో పాటు పదోన్నతులు, అర్హులైన వారసులకు ఉద్యోగాలు కల్పించాలని వీఆర్ఏలు సమ్మె నిర్వహించారు.

## వీఆర్ఏల ధర్నా

**మేడ్చల్:** వీఆర్ఏల డిమాండ్లను వెంటనే పరిష్కరించాలంటూ మేడ్చల్ మండల రెవెన్యూ కార్యాలయం ఎదట ధర్నా చేశారు. వీఆర్ఏలకు పే స్కేల్ జీఓను వెంటనే విడుదల చేయాలని, ప్రమోషన్లు



డిమాండ్లను ఆమోదించాలంటూ వీఆర్ఏల ధర్నా

ఇవ్వాలని డిమాండ్ చేశారు. వయస్సు మించిన వీఆర్ఏల వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని, మరణించిన వీఆర్ఏల కుటుంబంలో ఒకరికి ఎటువంటి షరతులు లేకుండా ఉద్యోగ అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. మా సమస్యలు పరిష్కరం అయ్యే వరకు ధర్నా విరమించేది లేదని హెచ్చరించారు.

**పాలకుర్తి:** గ్రామ రెవెన్యూ సహాయకులకు ఇచ్చిన హామీలను సీఎం కేసీఆర్ వెంటనే నెరవేర్చాలని వీఆర్ఏలు డిమాండ్ చేశారు. వీఆర్ఏలకు పేస్కేల్ జీవోను విడుదల చేయాలని, అర్హత కల్గిన వీఆర్ఏలకు ప్రమోషన్స్‌తో పాటు 55 సం॥లు నిండిన వీఆర్ఏల స్థానంలో వారి వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని కోరారు. ఇచ్చిన హామీలను అమలు చేసేవరకు సమ్మెను ఆపేది లేదని అధికారులను, ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

**వాజేడు:** ములుగు జిల్లా, వాజేడు మండల కేంద్రంలో తహసిల్దార్ ఆఫీస్ ముందు వీఆర్ఏలు నిరవధిక సమ్మె చేశారు. తెలంగాణ ముఖ్యమంత్రి 2020, సెప్టెంబర్ 9న అసెంబ్లీలో వీఆర్ఏలకు పేస్కేల్ చేస్తానని, అర్హత కల్గిన వీఆర్ఏలకు ప్రమోషన్స్ ఇస్తానని, యాభై సంవత్సరాలు పైబడిన వీఆర్ఏల పిల్లలకు వారసత్వ ఉద్యోగాలు కల్పిస్తానని, ఉద్యోగ విరమణ తర్వాత బెనిఫిట్స్ అందేలా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు కానీ ఇప్పటి వరకు ఎలాంటి జీవో జారీ చేయలేదు. ఆరోజు అసెంబ్లీలో చేసిన ప్రకటనలు వెంటనే అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## వీఆర్ఏ మృతిపై జాతీయ రహదారిపై రాస్తారోకో

**ఆత్మకూర్:** సీఎం కేసీఆర్ అసెంబ్లీలో వీఆర్ఏలకు ఇచ్చిన హామీలను పరిష్కరించాలని 40 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో మనోవేదనకు గురైన వీఆర్ఏ



గుండెపోటుతో మరణించాడు. దీంతో వీఆర్ఏ తల్లి ఆ మృత దేహాన్ని ఆత్మకూర్ జాతీయ రహదారిపై జయశంకర్ విగ్రహం ఎదుట పెట్టి వీఆర్ఏలు రాస్తారోకో చేశారు. వీఆర్ఏలను ప్రభుత్వం పట్టించుకోకపోవడం వల్లనే మనోవేధనతో ఎంతో మంది మృతి చెందుతున్నారని, ఇంకెంత మంది చనిపోతే మా వీఆర్ఏల బతుకులు

మారతాయని సీఎం కేసీఆర్‌ను నిలదీశారు. వీఆర్ఏల మృతికి ప్రభుత్వమే నైతిక బాధ్యత వహించాలని, తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకుంటే పోరాటాన్ని ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

### వీఆర్ఏల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

సీఎమ్ కేసీఆర్ గ్రామ రెవిన్యూ సహాయకులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని నిరవధిక సమ్మెను ప్రకటించి పాలకుర్తి మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ముందు నిరసన నిర్వహించారు. వీఆర్ఏలకు పేస్కేల్ జీఓను వెంటనే విడుదల చేయాలని అర్హత కల్గిన వీఆర్ఏలకు ప్రమోషన్స్‌లతో పాటు 55 సంవత్సరాలు నిండిన వీఆర్ఏల స్థానంలో వారి వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. 2020 సెప్టెంబర్ 9న అసెంబ్లీలో వీఆర్ఏలకు ప్రమోషన్ ఇస్తామని, 50సం॥రాలు పైబడిన వీఆర్ఏల పిల్లలకు ఉద్యోగాలు కల్పించి ఉ ద్యోగ విరమణ తర్వాత బెన్‌ఫిట్స్ అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కానీ ఇప్పటి వరకు ఎలాంటి జీఓ జారీ చేయలేదు. ఇప్పటికైనా ప్రభుత్వం అసెంబ్లీలో చేసిన ప్రకటన అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన చేపట్టారు. కేసీఆర్ ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాన్ని చేపడతామని హెచ్చరించారు.

### వీఆర్ఏల రాస్తారోకో

**ఏటూరునాగారం:** వీఆర్ఏల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించే వరకు ఉద్యమాన్ని ఆపేది లేదని వీఆర్ఏల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గంపల శంకర్ అన్నారు. అక్టోబర్ 8న మండల కేంద్రంలోని వైజంక్షన్ వద్ద ఐదు మండలాల వీఆర్ఏలతో రాస్తారోకో కార్యక్రమం



ఏటూరునాగారం: రాస్తారోకో చేస్తున్న వీఆర్ఏలు

నిర్వహించారు. మేము కొన్ని రోజులుగా సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. వీఆర్ఏ లకు పే స్కేల్ జీఓ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

**ములుగు రూరల్:** వీఆర్ఏ ల న్యాయమైన డిమాండ్ల కోసం ములుగు, వెంకటాపురం, గోవిందరావు పేట మండలాల వీఆర్ఏ లు




జాతీయ రహదారిపై ధర్నా చేపట్టారు. వీఆర్ఏ లకు పేస్కేల్ అమలు చేయడంతో పాటు వారసత్వ ఉద్యోగాలు ప్రభుత్వం కల్పించాలని డిమాండ్ చేసారు.

### ఓవర్ బ్రిడ్జి వద్ద ధర్నా, రాస్తారోకో చేస్తున్న వీఆర్ఏ లు

**కొమరంభీం:** అక్టోబర్ 8 న వీఆర్ఏ లు మంచిర్యాల ఓవర్ బ్రిడ్జి వద్ద ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. పోలీసులు వీఆర్ఏ ల ధర్నాను చెదరగొట్టారు. దాంతో ర్యాలీగా ఐబీ చౌరస్తాకు వెళ్లి నిరసన చేపట్టారు.



మంచిర్యాల ఓవర్ బ్రిడ్జిపై రాస్తారోకో చేస్తున్న వీఆర్ఏలు

వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ వీఆర్ఏ లకు ఇచ్చిన హామీలపై వెంటనే ప్రకటన చేయాలిని, పే స్కేల్ జీవోను విడుదల చేసేంత వరకు నిరంతర పోరాటం చేస్తామన్నారు. అర్హత గల వీఆర్ఏ లకు ప్రమోషన్లు, ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. రెండు నెలలకు పైగా సమ్మె చేస్తున్నా ప్రభుత్వంకి స్పందన లేకపోవడంపై అవేదన వ్యక్తం చేశారు. సమ్మె చేస్తుండడంతో వేతనాలు లేక వీఆర్ఏ ల కుటుంబాలు పస్తులుంటున్నాయని వాపోయారు. ఎన్ని ఆటంకాలు ఎదురైనా పోరాటాన్ని ఆపేది లేదన్నారు. ఇందులో పలు మండలాల వీఆర్ఏలు పాల్గొన్నారు.

## పోడు భూములకై పోరాడుతున్న, ఆదివాసులు, రైతులు

### అటవీశాఖ అధికారులను తరిమిన రైతులు

నలభై సంవత్సరాలుగా పోడు వ్యవసాయం చేసుకుంటున్న భూముల్లో మొక్కలు నాటడానికి వచ్చిన అటవీశాఖ అధికారులను రైతులు ఘెరావ్ చేశారు. తిరుమలగిరి మండలం ఎర్రచెరువు తండాలోని రైతులు నలభై ఏళ్లుగా 40 ఎకరాలలో పోడు వ్యవసాయం చేసుకుంటూ జీవిస్తున్నారు. ఫారెస్టు అధికారులు ఆ భూములకు పట్టాలు లేవని అది ఫారెస్టు భూమి అని మొక్కలు నాటేందుకు ప్రయత్నించడంతో



అటవీశాఖ అధికారులు నాటిన మొక్కలను ధ్వంసం చేసిన రైతులు

100 మంది రైతులు భూముల దగ్గరకు చేరుకుని ఫారెస్టు అధికారులను నిలదీసి నాటిన మొక్కలను పీకివేసి ప్లాంటేషన్ పనులను అడ్డుకొని ఫారెస్టు అధికారుల వాహనాలను అడ్డుకొని ఘర్షణకు దిగడంతో అధికారులు వెనుకకు తిరిగి వెళ్లిపోయారు.

### అటవీశాఖ క్యాబిన్‌ను ధ్వంసం చేసిన రైతులు

నాగర్జున సాగర్ కట్టినప్పుడు అక్కడి గ్రామస్తులకు పునరావాసంలో భాగంగా ఫారెస్టు భూములను ఇచ్చి అప్పటి ప్రభుత్వం పట్టాలు ఇచ్చింది. 60 ఏండ్లుగా ఆ భూములను సాగు చేసుకుంటూ జీవిస్తుంటే ఇప్పుడొచ్చి ఆ భూములలో ఫారెస్టు అధికారులు మొక్కలు నాటడంతో కోపోద్రిక్తులైన



ఫారెస్టు అధికారులు ఏర్పాటు చేసిన క్యాబిన్‌ను ధ్వంసం చేస్తున్న రైతులు

300 మంది రైతులు ఒక్కసారిగా కదిలి వచ్చి నాటిన మొక్కలను పీకివేసి ఫారెస్టు అధికార్లను ఘెరావ్ చేసి మళ్లీ మా భూముల జోలికి వస్తే మర్యాద దక్కదని హెచ్చరించారు. మాభూములలోకి మమ్ములనే రానీయకుండా మా పశువులను మేపనీయకుండా అడ్డుకుంటూ మాపై కేసులు పెడతామని బెదిరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బిహార్ నుండి కూలీలను తీసుకవచ్చి మా భూములలో మొక్కలు నాటుతున్నారని కోపంతో రగిలిపోతూ ఫారెస్టు అధికారులు ఏర్పాటు చేసుకున్న క్యాంపు ఆఫీసును ధ్వంసం చేశారు.

### జంగాల పల్లిలో ఫారెస్టు అధికార్లను తరిమిన రైతులు

ఆళ్లపల్లి మండలం అనంతోగు పంచాయతిలోని రాయ్‌పాడుకు చెందిన ఆదివాసులు కొన్ని సంవత్సరాలుగా జంగాలపల్లి ఫారెస్టు పరిధిలో వున్న పోడు భూములను సాగు చేసుకుంటున్నారు. ఆ పోడు భూముల ధరకాస్తులు ప్రభుత్వ పరిశీలనలో వుండగానే అటవీశాఖ అధికారులు అత్యుత్సాహం ప్రదర్శిస్తూ డోజర్లతో వచ్చి 20 ఎకరాల పత్తి పంటను దున్నడంతో ఈ విషయం తెలుసుకున్న ఆదివాసులు తరలి వచ్చి డోజర్లను అడ్డుకొని ఫారెస్టు అధికార్లను తరిమికొట్టారు.

### పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని నిరసన

పోడు భూములకు ప్రభుత్వం వెంటనే పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ ప్రభుత్వం ఆదివాసులపై కఠినంగా ప్రవర్తిస్తూ అన్యాయంగా కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. 2006 అటవీ హక్కుల చట్టం ప్రకారం ఆదివాసులు సాగు చేసుకుంటున్న పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ లక్షెట్టిపేటలో నిరసన చేపట్టారు. ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలో ఆదివాసులపై అగాయిత్యాలకు, ఘర్షణలకు, దాడులకు పాల్పడుతూ అక్రమంగా కేసులు పెట్టడాన్ని ఆపాలని నినాదాలు ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదివాసులను వ్యతిరేసకిస్తూ మానవ హక్కులను ఉల్లంఘిస్తుందని ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం ఆదివాసీ రైతులకు సంబంధించినటువంటి పోడు భూములకు వెంటనే పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ వ్యతిరేక నిరసనలు చేపడతామని హెచ్చరించారు.

### సాగు పనులను అడ్డుకున్న ఫారెస్ట్ అధికారులకు వ్యతిరేకంగా పోడు రైతుల ఆందోళన

**ఏటూరునాగారం:** సెప్టెంబర్ 13న పోడుభూముల్లో సాగుచేసేందుకు ప్రయత్నించిన రైతులను ఫారెస్టు అధికారులు అడ్డుకోవడంతో రైతులు ఆందోళన చేపట్టారు. మండలంలోని చిన్నబోయినపల్లి గ్రామానికి చెందిన రైతులు గ్రామ శివారులోని పోడుభూముల్లో నాగళ్లతో భూములను దున్నుతున్న విషయాన్ని తెలుసుకున్న అటవీ శాఖ అధికారులు అక్కడకు చేరి సాగు పనులను అడ్డుకున్నారు. దాంతో పోడు రైతులకు, అటవీ శాఖ అధికారులకు మధ్య వాగ్వాదం జరిగింది. పలువురు రైతులు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా సాగుచేసుకుంటున్న భూములను ఏడేళ్లుగా సాగు చేసుకోనివ్వకుండా అటవీ అధికారులు అడ్డుకుంటూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని తమ ఆవేదనని వ్యక్తం చేశారు. సాగుకు అనుమతించక పోతే ఆందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

అశ్వారావు పేట రూరల్:

### పోడు సాగుదారులను అడ్డుకున్న ఫారెస్టు అధికారులు

అటవీ అధికారులకు, గిరిజనులకు మధ్య పోడు వివాదం ఏర్పడి అది ఉద్రిక్తతకు దారి తీసింది. ఈ సంఘటన 28 తేదీ న మండల పరిధిలోని వాగొద్దు గూడెం గ్రామ సమీపంలో జరిగింది. ఈ గ్రామంలో 90 గిరిజన కుటుంబాలు జీవిస్తున్నాయి. వీరు 225 ఎకరాల్లో 30 ఏళ్ల నుంచి పోడుసాగు



వాగ్వాదానికి దిగిన ఇరువర్గాలు



తోపులాటలో చిరిగిన చొక్కాలతో గిరిజనులు

చేసుకుంటున్నాయి. ఫారెస్టు అధికారులు ఈ భూములు అటవీ శాఖవని రైతులని అడ్డుకుంటున్నారు. ఇరువర్గాల మధ్య వివాదం నెలకోవడంతో జాయింట్ సర్వే చేస్తామని, అప్పటి దాకా శాంతించాలని రెవెన్యూ అధికారులు సూచించారు. 8 సం. రాలు గడిచినా సర్వే చేయకపోవడంతో గిరిజనులు పలుమార్లు అధికారులకు విన్నవించారు. అయినా సర్వే చేపట్టలేదు. దీంతో ఎదురుచూసి విసిగిపోయిన గిరిజనులు వంటలు సాగు చేసుకుంటామంటూ ఆ భూముల్లోకి దిగారు. ఈ విషయం తెలిసి

ఫారెస్టు రేంజర్ అబ్దుల్ రెహమాన్ ఘటనా స్థలానికి వెళ్లి సిబ్బందితో గిరిజనులను అడ్డుకోవడంతో ఇరువర్గాల మధ్య తోపులాట జరిగి పోడు సాగుదారుల చొక్కాలు చిరిగిపోవడంతో ఉద్రిక్త పరిస్థితి నెలకొన్నది. ఈ సంఘటనను కవరేజ్ చేస్తున్న విలేకరు పై ఎఫ్ఎస్ఓ సంపత్ అటవీ శాఖ సిబ్బంది బలవంతంగా కెమెరాలాక్కొని, దాడికి పాల్పడ్డారు. ఆగ్రహించిన విలేఖరులు, పోడుసాగుదారులు అక్కడ స్థానిక రింగ్ రోడ్డు సెంటర్‌లో రాస్తారోకో చేపట్టారు. దీనితో ఎస్సై చల్లా అరుణ, ఫారెస్టు రేంజర్ అక్కడకు చేరుకొని వారికి న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

## పంటలకు మద్ధతు ధరకై రైతుల డిమాండ్

**సుబేదారి:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పడించిన పంటలకు వెంటనే మద్ధతు ధర ప్రకటించాలని రైతులు డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను కోటీశ్వరులను చేస్తానని, ఎన్నికలలో హామీలు ఇచ్చి ఆచరణలో మాత్రం నష్టాలు చేసే విధంగా చట్టాలు తీసుకు వస్తున్నాయని ఆరోపించారు. రైతులను ఆదుకునే విధంగా కనీస మద్ధతు ధర చట్టాన్ని పార్లమెంట్‌లో పెట్టి ఆమోదించమని రైతులు ఉద్యమాలు చేస్తుంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దొంగ చాటుగా విద్యుత్ సవరణ బిల్లును తీసుకవచ్చి రైతుల నడ్డి విరుస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చిద్దశుద్ధి వుంటే వెంటనే రైతులు పండించిన పంటలకు మద్ధతు ధర ప్రకటించాలని లేనిచో ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## పత్తికి మద్ధతు ధరను ప్రకటించాలి

**ఖమ్మం:** పత్తి క్వింటాలుకు రూ.12 వేల మద్ధతు ధరను నిర్ణయించి సీసీఐ ద్వారా కేంద్ర ప్రభుత్వం కొనుగోలు చేయాలని తెలంగాణ రైతులు డిమాండ్ చేస్తూ కలెక్టరేట్ ఎదుట ఆందోళనకు దిగారు. వ్యవసాయ సీజన్‌లో అధిక వర్షాల కారణంగా పత్తిపంట ఎకరాకు 4-5 క్వింటాళు మాత్రమే దిగుబడులు వచ్చాయి. అంతర్జాతీయ మార్కెట్లో పత్తికి రూ.12 వేలకుపైగా ధర ఉండగా కేంద్ర ప్రభుత్వం రూ.6,380కి నిర్ణయించడం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఆరు వేల ధర కూడా రైతులకు అందడం లేదని, ఎరువులు ఇతరత్ర ఖర్చులు పెరిగిపోయినా కేంద్ర ప్రభుత్వం మాత్రం పత్తికి మద్ధతు ధరను



కలెక్టరేట్ ముందు ధర్నా చేస్తున్న రైతులు

పెంచకుండా కేంద్ర ప్రభుత్వం నాటకాలు ఆడుతుందని ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తన పద్ధతిని మార్చుకొని పత్తికి మద్ధతు ధరను ప్రకటించాలని డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్‌కు అందజేశారు.

## కలెక్టరేట్ ఎదుట రైతుల ధర్నా

**సిరిసిల్లా:** నర్మాల్‌లో ఫుడ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేసేందుకు సుమారు 200 మంది రైతులకు చెందిన 370 ఎకరాల భూమిని ప్రభుత్వం బలవంతంగా గుంజుకొని ఇప్పటి వరకు ఎలాంటి నష్ట పరిహారం ఇవ్వలేదని మండిపడ్డారు. కొన్ని గ్రామాలల్లో ఎకరాకు రూ.10 లక్షలు ఇస్తుండగా, తమకు కేవలం ఎకరానికి రూ.ఐదు లక్షలు ఇవ్వడం ఎంత వరకు న్యాయమని మండిపడ్డారు. బంగారం లాంటి భూములు ఇవ్వడం తమకు ఇష్టం లేదని ఎంత చెప్పినా వినకుండా భయపెట్టి భూములను లాక్కున్నారని ఆరోపించారు. లాక్కున్న తమ భూములకు నష్ట పరిహారం ఇవ్వాలని సిరిసిల్లా జిల్లా కలెక్టరేట్ ఎదుట గంభీరావుపేట మండలం రైతులు నర్మాల్‌లో ధర్నా చేశారు. ఫుడ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేసి అందులో ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఇప్పటి వరకు ఎలాంటి ఫ్యాక్టరీ ఏర్పాటు చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేస్తూ నష్ట పరిహారం ఇచ్చేవరకు ధర్నా చేస్తామని అధికారులను, అధికార ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## భగ్గుమన్న చెరుకు రైతులు

తెలంగాణ ఏర్పడ్డ తర్వాత నిజాం షుగర్ ఫ్యాక్టరీని తెరుస్తామని హామీ ఇచ్చిన టీఆర్ఎస్ ప్రభుత్వం ఇప్పటి వరకు దాని ఊసు ఎత్తకపోవడం విడ్డూరమని మెట్‌పల్లిలో చెరుకు రైతులు ఆందోళనకు దిగారు. స్థానిక పోలీస్ స్టేషన్ సమీపంలోని హైవేపై మంత్రి కేటీఆర్, ఎమ్ఎల్ఏ విద్యాసాగర్ రావుల దిష్టి బొమ్మలను దహనం చేసి వారికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. నిజాం షుగర్ ఫ్యాక్టరీని తెరువకుంటే ఉరేసుకుంటానన్నా ఎమ్ఎల్ఏ విద్యాసాగర్ రావు ఇప్పుడు ఫ్యాక్టరీ రీ ఓపన్‌పై కనీసం మాట కూడా ఎత్తడం లేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆందోళన చేపట్టారు. దీంతో పోలీసులకు, రైతులకు మధ్య వాగ్వివాదం జరిగింది. పోలీసులు టీఆర్ఎస్‌కు తొత్తులుగా కాకుండా చట్ట ప్రకారం విధులు నిర్వహించాలని హెచ్చరించారు. మంత్రి, ఎమ్ఎల్ఏ మాటలు విని రైతులపై అక్రమ కేసులు పెట్టి వేధించడం మానుకోవాలని ఆగ్రహంతో హెచ్చరిస్తూ ఇప్పటికైనా నిజాం షుగర్ ఫ్యాక్టరీని తెరువకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## ఇసుక ట్రాక్టర్లను అడ్డుకున్న కాలనీవాసులు

**సిరిసిల్లా:** సిరిసిల్ల అర్బన్ పరిధిలోని పెద్దూర్ శివారులో మానేరు వాగు వద్ద రెవెన్యూ అధికారులు ఇసుక రీచ్‌ను ఏర్పాటు చేశారు. అక్కడే నిర్మిస్తున్న పార్కు, హరిత హెూటల్, మెడికల్ కాలేజీలకు ఇసుకను తీసుకెళ్లేందుకు అనుమతులు ఇచ్చారు. దీంతో వారం రోజులుగా ఇసుక స్మగ్లర్లు పొద్దంతా వే బిల్లులతో రాత్రి పూట అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారని, దీంతో ఒడ్డెర కాలనీ వద్ద ప్రమాదాలు జరుగుతున్నా అధికారులు పట్టించకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఇసుకతో వచ్చే ట్రాక్టర్లను అధిక వేగంతో నడపడంతో

ఇళ్ళలోకి దుమ్ము వస్తోందని, నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని, ట్రాక్టర్ల శబ్దంతో పిల్లలు భయపడుతున్నారని, ట్రాక్టర్ డ్రైవర్లకు మెల్లగా వెళ్లాలని చెప్పినా వినడం లేదని, పిల్లలు ఆడుకుంటుంటే వారి పక్కనుంచే ట్రాక్టర్లను తీసుకెళ్లడంతో ప్రమాదాలు తృటిలో తప్పుతున్నాయని ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇసుక ట్రాక్టర్లను అదుపులో పెట్టాలని డిమాండ్ చేస్తూ ఇసుక ట్రాక్టర్లను అడ్డుకున్నారు.

## తాగునీటి సమస్యతో గ్రామం ఖాళీ పట్టించుకోని ప్రభుత్వం

**భీంపూర్:** కామట్‌వాడ గ్రామ పంచాయతిలోని గోవింద్‌పూర్ గిరిజన గ్రామాన్ని తాగునీటి సమస్య పట్టి పీడిస్తున్నా అధికారులు, ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. ఈ గ్రామంలో తాగునీటి కోసం రెండు చేతి పంపులు, గ్రామం పక్కనే వాగు ఉన్నాయి. ఈ నీటిని నిత్యావసరాలకు గ్రామస్తులు వినియోగిస్తున్నారు. కొంత కాలంగా గ్రామంలో పలువురికి కిడ్నీ సమస్యలు వచ్చి ఏడాదిలోనే ఐదుగురు మృతి చెందారు. దీంతో భయాందోళన చెందిన స్థానికులు సమస్యను స్థానిక సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకపోవడంతో గ్రామాన్ని వదిలి వెళ్లిపోతున్నారు. 50 కుటుంబాలు ఉండే గ్రామంలో ఇప్పుడు 15 కుటుంబాలే మిగిలాయి. ఇక్కడ వున్న పాఠశాలలో 25 మంది విద్యార్థులు చదువుతుండేవారు ఇప్పుడు 12 మందే వున్నారు. ఇప్పటికైనా గిరిజన గ్రామంపై శ్రద్ధచూపి శుద్ధజల ప్లాంట్ ఏర్పాటు చేయాలని, వైద్య శిబిరాలు నిర్వహించాలని స్థానికులు జిల్లా కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు.

## ప్రభుత్వం ఇంటి స్థలాలు కేటాయించాలని 50 కుటుంబాలు తాత్కాలిక గుడాలతో ఆందోళన

భద్రాచలం లోని రాజీవ్‌నగర్ కాలనీ శివారు మనుబోతుల చెరువు వద్ద ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలాన్ని 24 తేదీన కొందరు ఆక్రమించారు. ఆ తరువాత రోజు ఉదయం తాత్కాలిక దేరాలు వేయడంతో ఇది సంచలనం అయింది.



రెండు పడక గదుల ఇళ్ల వద్ద ఆవాసాలు ఏర్పాటు చేసిన పేదలు

రాజీవ్‌నగర్ కాలనీ మనుబోతు చెరువు వద్ద 25 తేదీ న ఆదర్శనగర్, లంబాడీ కాలనీ, జగదీశ్ కాలనీ, సుందరయ్య నగర్ ప్రాంతాల నుంచి దాదాపు యాభై కుటుంబాలు గ్యాస్ బండలు తీసుకుని ఇక్కడకు తరలి వచ్చాయి. వారి కంటూ సొంత ఇళ్లు లేవు. దీంతో అద్దెలు చెల్లించలేకపోతున్నామని బతుకు భారమై వేరేదారి లేకపోవడంతో ఆందోళన చేపట్టామని ప్రజలు తమ గోడు చెప్పి వాపోతున్నారు.

ప్రతీ కుటుంబానికి కనీసం రెండు సెంట్ల స్థలం కేటాయించి పక్కా గృహాలను నిర్మించాలని డిమాండ్ చేశారు. లేదంటే రెండు పడక గదుల ఇళ్లను మంజూరు చేయాలని పేర్కొన్నారు. అప్పటి వరకు వెళ్లేది లేదని వెల్లడించారు. తాత్కాలిక గుడారాలను కర్రలను పాతి వాటి పైన టార్పాలిన్లు, చీరలు వేసి ఇక్కడే మకాం పెట్టారు. వజ్రోత్సవాలను నిర్వహిస్తున్నారు. కానీ మాకు ఉండడానికి నిలువ నీడలేదని తమ గుడారాలకు జాతీయ జెండాలు ఉంచి దాదాపు 50 కుటుంబాలు ఆందోళన చేసారు.

ఈ తాత్కాలిక గుడారాలను తొలగించడానికి గ్రామ పంచాయితీ తరపున ట్రాక్టర్లలో సిబ్బంది వచ్చినప్పటికీ స్పష్టమైన హామీ ఇస్తేనే ఇక్కడ నుండి కదులుతామని తెగేసి చెప్పారు. తాసీల్దార్ శ్రీనివాస్ యాదవ్ ఆందోళనకారులతో మాట్లాడి దరఖాస్తులు అందిస్తే తగిన



పరిష్కారం చూపిస్తామని హామి ఇవ్వడంతో అక్కడ నుండి తరలి వెళ్లారు.

## ముంపు బాధితుల ధర్నా

**కరీంనగర్:** పూర్తి ముంపు గ్రామాలుగా ప్రకటించి, పునరావాసం కల్పించాలని డిమాండ్ చేస్తూ గంగాధర మండలం నారాయణపూర్ ముంపు గ్రామస్థులు కలెక్టరేట్ ఎదుట భారీ ధర్నా చేశారు. నాలుగు గ్రామాల నుంచి ప్రజలు ట్రాక్టర్లపై వందల సంఖ్యలో జిల్లా కలెక్టరేట్ వద్ద గుమిగూడి నిరసన తెలియజేస్తూ 11 ఏళ్ల కిందట ఎల్లంపల్లి



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న నారాయణపూర్ రిజర్వాయర్ ముంపు బాధితులు

ఫేస్-1,2 కింద నారాయణపూర్ రిజర్వాయర్ నిర్మాణం కోసం భూసేకరణ చేశారు. ఆ భూములకు నష్ట పరిహారంతో పాటు పునరావాసం కల్పిస్తామని హామీ ఇచ్చి ఇప్పటి వరకు మాట నిలబెట్టుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పరిహారం ఇవ్వకుండా, పునరావాసం కల్పించకుండా ఏడు ఏండ్ల నుంచి రిజర్వాయర్‌ను నింపుతున్నారని ఆరోపించారు. నీటి నిల్వతో దుర్వాసన, పాములు, తేళ్ళతో సహవాసం చేస్తున్నామని, మొన్నటి వర్షాలకు వరద తాకిడి తట్టుకోలేక మంగపేట చెరువు కట్ట తెగిపోయిందని, నారాయణపూర్ కట్ట కూడా తెంపాల్సిన పరిస్థితి ఏర్పడిందని, కట్టుబట్టలతో గ్రామాలను ఖాళీ చేయాల్సి వచ్చిందని వెంటనే ప్రభుత్వం ముంపు గ్రామాలుగా

ప్రకటించి, నష్ట పరిహారం ఇప్పించి పునరావాసం కల్పించాలని డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం జిల్లా పాలనాధికారి ఆర్‌వీకి వినతి పత్రం సమర్పించారు. సమస్యను వెంటనే పరిష్కరించకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

### నిరసన తెలుపుతున్న వరద బాధితులు

**దుమ్ముగూడెం:** సెప్టెంబర్ 25 తేదీ ఉదయం దుమ్ముగూడెం వరద బాధితులకు వెంటనే 10 వేలు రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని రెవెన్యూ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేసారు.

గోదావరి వరదలు కారణంగా సర్వం కోల్పోయిన బాధిత కుటుంబాలకు ప్రభుత్వం ఇప్పటి వరకు ఆర్థిక సహాయం 10,000 రూపాయలు మంజూరు చేయలేదు. బియ్యం, కందిపప్పులు రెండు



నిరసన వ్యక్తం చేస్తున్న బాధితులు

నెలలు పాటు ఉచితంగా పంపిణీ చేస్తామని చెప్పింది. కానీ ఇప్పటి వరకు అందివ్వలేదు. మా బాధిత కుటుంబాల ఆర్థిక ఇబ్బందులను ప్రభుత్వం దృష్టిలో ఉంచుకొని ఆర్థిక సహాయం వెంటనే చెల్లించాలని రెవెన్యూ కార్యాలయం వద్ద డిమాండ్ చేస్తూ బాధితులు నిరసన తెలిపారు.

### దీక్ష శిబిరం వద్ద నిరసన చేస్తున్న ముంపు బాధితులు

**భద్రాద్రి, బూర్గంపాడు:** గోదావరి వరద బాధితులకు మెరక ప్రాంతాలలో ఇళ్లు నిర్మించాలని మహిళలు 24 రోజులుగా దీక్షలు చేపట్టారు. సెప్టెంబర్ 8న సారపాకలోని సుందరయ్యనగర్, బసప్పక్యాంపు, గాంధీనగర్, రాజీవ్‌నగర్, భాస్కర్‌నగర్ ప్రాంతాలకు చెందిన గోదావరి వరద బాధితులు తమకు మెరక ప్రాంతాల్లో ఇళ్ల



స్థలాలు కేటాయించి ఇళ్లు నిర్మించాలనే డిమాండ్‌తో 24 రోజులుగా సారపాక పుష్కరవనం వద్ద నిరసన దీక్షలు చేస్తున్నారు. పిల్లాపాపలతో రేయింబవళ్లు దీక్ష శిబిరం వద్దనే తాము తలదాచుకుంటున్నామని ముంపు బాధితులు వాపోయారు. వరదలకు ఇళ్లలోని సామాన్లు కొట్టుకుపోయిందని, తమకు మెరక ప్రాంతాల్లో ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.

### ప్లకార్డులతో రజకుల నిరసన

**మాన్సూరాబాద్:** రజకులు నిర్వహించే లాండ్రీ దుకాణాలకు 250 యూనిట్లు ఉచితంగా కరెంటు పథకానికి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని రజకులు డిమాండ్ చేస్తూ నాలుగో సాయినగర్ కాలనీలో ప్లకార్డులతో నిరసన ప్రదర్శన చేశారు. లాండ్రీ దుకాణాలకు రెండు మూడు నెలల కరెంటు బిల్లులు పంపించి విద్యుత్ అధికారులు వేధిస్తున్నారని ఆరోపించారు. ఉచిత పథకం ప్రకటించినా బిల్లులు రావటమేమిటని ప్రశ్నించారు. ప్రత్యేక బడ్జెట్ కేటాయించి వెంటనే బిల్లులు చెల్లించాలని, ఇక నుంచి కరెంటు బిల్లులు రాకుండా చూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

### వైద్యుల సమ్మె

**హైదరాబాద్:** ప్రభుత్వ బోధనాస్పత్రుల్లో సాయంత్రం కూడా ఓపి నిర్వహించాలన్న సర్కారు నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ నిరవధిక సమ్మె చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని బోధనాస్పత్రుల్లో వైద్యులు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. తెలంగాణ గవర్నమెంట్ డాక్టర్‌లకు పూర్తి స్థాయిలో యూజీసీ వేతనాలు ఇవ్వడం లేదని, సాధారణ బదిలీలు చేయడం లేదని, 56 నెలలుగా పీఆర్సీ బకాయిలు చెల్లించడం లేదని వైద్యులు ఆరోపించారు. తక్షణమే రాష్ట్ర వ్యాప్త వైద్యుల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

### దళితబంధు కోసం కలెక్టరేట్ ఎదుట ధర్నా

**కరీంనగర్:** ఇల్లంతకుంట మండలంలోని దళిత కుటుంబాలు కలెక్టరేట్ ఎదుట దళితబంధు అమలు చేయాలని ధర్నా నిర్వహించాయి. దళితబంధును ఇస్తామని హామీ ఇచ్చిన అధికారులు నెలలు గడుస్తున్నా పట్టించుకోవడం లేదని, అన్ని అర్హతలు ఉన్నప్పటికీ తమకు దళితబంధు కేటాయించ లేదని, ప్రజావాణిలో అనేక సార్లు విజ్ఞప్తి చేశామని చెప్పారు. కలెక్టర్ దృష్టికి తీసుకెళితే వారం రోజుల్లో సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చి, నేటికి పరిష్కారం చేయలేదని అన్నారు. అర్హులైన వారందరికి వెంటనే దళితబంధు పథకం అమలు చేయాలని దళితులు డిమాండ్ చేశారు.

**నిర్మల్:** భైంసా మండలం తిమ్మాపూర్ గ్రామంలో దళితులకు దళితబంధు పథకం వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేస్తూ జాతీయ రహదారిపై దళిత మహిళలు రాస్తారోకో చేశారు. దీంతో గ్రామం వద్ద హైవేపై ట్రాఫిక్ పెద్ద ఎత్తున స్థంభించిపోయింది.

### దళితబంధు పథకం అర్హులందరికి ఇవ్వాలంటూ రాస్తారోకో, ధర్నా చేస్తున్న ప్రజలు

**నిర్మల్:** గ్రామంలోని అర్హులందరికీ దళితబంధు వర్తింపజేయాలని డిమాండ్ చేస్తూ లక్ష్మణచాంద మండలం చింతల్‌చాంద గ్రామానికి చెందిన దళితులు పాలనాప్రాంగణం ఎదుట గురువారం 29 తేదీ రాస్తారోకో చేపట్టారు. 150 దళిత కుటుంబాలుంటే, కేవలం రాజకీయ

ప్రాబల్యం ఉన్న ఇద్దరికి ఈ పథకం వర్తింపజేశారన్నారు. దీని వల్ల గ్రామస్తులలో గొడవలు చెలరేగుతున్నాయి. అధికారులు వెంటనే దీని పై స్పందించి అందరికి న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు. లక్ష్మణచాంద గ్రామస్తులు కూడా దళిత బంధు పథకం గ్రామస్తులందరికీ వర్తింపజేయాలని చింతల్ చాంద్ గ్రామంలో కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. టీఆర్ఎస్ ప్రభుత్వం దళితులపై దాడులు పెరుగుతున్నా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని గ్రామస్తులు అంటున్నారు.

### జర్నలిస్టుల ధర్నా

**మేడ్చల్ మల్కాజిగిరి:** జిల్లాలో పని చేస్తున్న ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులకు ఇళ్ళు లేదా ఇళ్ళ స్థలాలు మంజూరు చేయాలని కోరుతూ కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ ప్రదర్శన నిర్వహించారు. జర్నలిస్టులు అంతాయిపల్లిలోని మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. జిల్లాలో అర్హులైన జర్నలిస్టులందరికి ఇల్లు లేదా ఇళ్ళ పట్టాలు ఇవ్వాలని కోరుతూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. చిన్న పత్రికలకు అక్రిడిటేషన్ కార్డులు, అడ్వర్టైజ్‌మెంట్స్ పెంచాలని, జర్నలిస్టులకు రైల్వే రాయితీ పాస్‌లు పునరుద్ధరించాలని, బస్‌పాస్, రైల్వే పాస్‌లపై వంద శాతం రాయితీ కల్పించాలని, జర్నలిస్టు కుటుంబ సభ్యులకు సైతం ఆర్టీసీ బస్ రాయితీ వర్తింపజేయాలని, జర్నలిస్టులకు టోల్‌గేట్ ఫీజ్ నుంచి మినహాయింపు ఇవ్వాలని, రిటైర్డ్ జర్నలిస్టులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని, జర్నలిస్టులకు "జర్నలిస్టుబంధు" పథకం ప్రవేశ పెట్టాలని కోరారు.

### విద్యారంగ సమస్యల పరిష్కరించాలని అసెంబ్లీని ముట్టడించిన ఉపాధ్యాయులు

**ములుగు:** భూపాలపల్లి టౌన్, సెప్టెంబర్ 13 విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి భూపాలపల్లి నుండి వందలాది ఉపాధ్యాయులు తరలివెళ్లారు. 317 జీవో ద్వారా ఏర్పడిన ఇబ్బందులను తొలగించాలని, బలహీన వర్గాల పిల్లలకు నాణ్యమైన విద్య అందేలా చర్యలు చేపట్టాలని, ప్రమోషన్లు, బదిలీలు వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు వెంటనే అందించాలని



అసెంబ్లీని ముట్టడించేందుకు వెళ్తున్న భూపాలపల్లి జిల్లాకు చెందిన ఉపాధ్యాయులు

అన్నారు. చలో అసెంబ్లీ కార్యక్రమానికి వెళ్లకుండా మండలంలోని పలువురు ఉపాధ్యాయులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ సంధ్భంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉపాధ్యాయులు నినాదాలు ఇచ్చారు.

## విద్యార్థుల ఆందోళనలు

### విశ్వవిద్యాలయాలకు నిధులు కేటాయించాలని విద్యార్థుల డిమాండ్

**కేయూ క్యాంపస్:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అభివృద్ధి కోసం కేటాయించే అరకొర నిధుల వలన విశ్వవిద్యాలయాల అభివృద్ధి కుంటుపడుతున్నదని, శాశ్వత అధ్యాపకులు లేక నాణ్యమైన బోధన, పరిశోధనలు నూతన అభివృద్ధిలో వెనుక పడుతున్నాయని, పీహెచ్‌డీ అడ్మిషన్ పొందిన పరిశోధక విద్యార్థులందరికి యుజిసి నుండి ఫెలోషిప్‌లు వచ్చే విధంగా చేయాలని, పీహెచ్‌డీతో సంబంధం లేకుండా పీజీలో మెరిట్ మార్కులు సాధించిన దళిత, గిరిజన, బడుగు, బలహీన, ముస్లీం మైనార్టీ విద్యార్థులకు జాతీయ ఫెలోషిప్స్‌కు అప్లికేషన్ పెట్టుకునే అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. విశ్వవిద్యాలయాల్లో విద్యార్థులందరికి ఉచిత మెస్ సౌకర్యం కల్పించాలని, యూనివర్సిటీ విద్యార్థులందరికి హెల్త్ ఇన్స్‌రెన్స్ ఇవ్వాలని, ఖాళీగా వున్న అధ్యాపక పోస్టులను శాశ్వత ప్రాతిపదికన భర్తీ చేయాలని, అర్హత కల్గిన పార్ట్ టైం, కాంట్రాక్టు అధ్యాపకులందరిని రెగ్యులైజ్ చేయాలని విశ్వవిద్యాలయ విద్యార్థులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.

### అదిలాబాద్ జిల్లా కలెక్టర్‌కు విద్యార్థినుల వినతి పత్రం

**ఇచ్చోడ:** భోజనం సరిగా లేక, తాగేందుకు నీళ్లు లేక, స్నానాలు చేసి నాలుగు రోజులైతుంది. చాలా ఇబ్బందిగా వున్నదని విద్యార్థినులు కలెక్టరుకు వినతి ఇచ్చారు. వర్షాలు తగ్గే వరకు సెలవులైన ఇవ్వండి... ఇంటికి వెళ్తాం అంటూ ఇచ్చోడ గిరిజన గురుకుల బాలికలు తమ సమస్యలను జిల్లా కలెక్టర్‌కు చెప్పుకొచ్చారు. గిరిజన గురుకుల పాఠశాలలోకి పక్కనే వున్న అడిగావ్ వాగు పొంగి నీళ్లు రావడంతో... 109 మంది విద్యార్థినులు పునరావాస కేంద్రానికి వచ్చామని, తాము ఎదుర్కొంటున్న సమస్యలను కలెక్టర్‌కు విన్నవించడంతో కలెక్టర్ స్పందించి విద్యార్థినుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను అదేశించడంతో విద్యార్థినులు పాఠాశాలలకు వెళ్లారు.

### అన్నంలో పురుగులు వస్తున్నాయని గురుకుల విద్యార్థుల రాస్తారోకో

**ముథోల్:** నిర్మల్ జిల్లాలోని ముథోల్ ప్రభుత్వ గిరిజన పాఠశాల విద్యార్థినులు అన్నంలో పురుగులు వస్తున్నాయని, త్రాగునీరు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామంటూ భైంసా-నిజామాద్ రహదారిపై రాస్తారోకో చేశారు. సుమారు రెండు గంటల పాటు వర్షంలోనే రోడ్డుపై బైఠాయించడంతో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. విద్యార్థినులకు పెడుతున్న అన్నంలో పురుగులు వస్తున్నాయని... త్రాగునీరు లేదని... బోరు మోటరు చెడిపోవడంతో ఐదు రోజుల నుంచి నీళ్లు రావడం లేదని... స్నానాలతో పాటు కాలకృత్యాలు తీర్చుకోవడానికి కూడా ఇబ్బందిగా వున్నదని వీటిని వెంటనే

పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రాస్తారోకో నిర్వహించారు. ఈ విషయాన్ని ప్రిన్సిపల్ వద్దకు తీసుకపోతే టీసి ఇచ్చి పంపుతామని బెదిరిస్తున్నారని ఆరోపించారు. వర్షం వచ్చినప్పుడు కిటికీలల్లో నుండి



వర్షంలో తడుస్తూ రాస్తారోకో చేస్తున్న విద్యార్థినులు

నీళ్ళు వస్తున్నాయని, దీంతో పాఠశాలలో వున్న 650 మంది విద్యార్థినులు ఇబ్బందులు పడుతున్నామని ఈ సమస్యలను పరిష్కరించాలని అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో రెండు రోజుల్లో పరిష్కారానికి కృషి చేస్తామని పాఠశాల అధికారులు హామీ ఇవ్వడంతో విద్యార్థునులు ఆందోళన విరమించారు.

### కలెక్టరేట్‌ను ముట్టడించిన విద్యార్థులు

**నల్గొండ:** పెండింగ్‌ల్లో వున్న ఫీజు రీయంబర్స్‌మెంట్ స్కాలర్‌షిప్‌ను వెంటనే విడుదల చేయాలని, పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు పెంచాలని, రాష్ట్రవ్యాప్త విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని విద్యార్థులు నల్గొండ జిల్లా కలెక్టరేట్‌ను ముట్టడి చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులకు గత రెండు సంవత్సరాల ఫీజుల బకాయిలు 35 వేల కోట్లు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇంజనీరింగ్, పీజీ, డిగ్రీ, ఇంటర్ చదివే విద్యార్థులకు పూర్తి ఫీజులు మంజూరు చేయాలని, కాలేజీ విద్యార్థులకు ప్రతి విద్యార్థికి సంవత్సరానికి రూ.20 వేల రూపాయల స్కాలర్‌షిప్ మంజూరు చేయాలని, ఇంటర్ మీడియట్ కోర్సులు చదివే విద్యార్థుల ఫీజు రియంబర్స్‌మెంట్ రేటు పెంచాలని డిమాండ్ చేశారు.

### అధిక ఫీజులకు వ్యతిరేకంగా విద్యార్థుల ఆందోళన

**మహబూబ్‌నగర్:** మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని నవోదయ బీఎస్‌సీ నర్సింగ్ కళాశాల యాజమాన్యం అధిక ఫీజులు చెల్లించాలని వేధింపులకు గురి చేస్తోందని విద్యార్థులు ఆందోళనకు దిగారు. 2016-21లో చదివిన విద్యార్థులకు సర్టిఫికేట్లు ఇవ్వనందున పెట్రోల్ బాటిల్‌తో వచ్చి ఆత్మహత్యాకు ప్రయత్నించినా యాజమాన్యం పట్టించుకోకపోవడంతో ఆగ్రహించిన విద్యార్థులు కళాశాలలోకి చొరబడి ప్రధాన ద్వారం వద్ద ఆందోళనకు దిగారు. అధిక ఫీజులు వసూలు చేస్తున్న కళాశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. యాజమాన్యం ఎంతకూ దిగిరాక పోవడంతో కార్యాలయంలోని ఫర్నిచర్‌ను ధ్వంసం చేసి, కిటికీ అద్దాలు పగులగొట్టారు. సుమారు గంటపాటు ఆందోళన కొనసాగడంతో కళాశాల ప్రాంగణం అంతా ఉద్రిక్తత నెలకొంది. దీంతో అక్కడకు చేరుకున్న పోలీసులు సమస్యలపై యాజమాన్యంతో చర్చిద్దామని విద్యార్థులకు నచ్చజెప్పి ఆందోళన విరమింపజేశారు.

### హాస్టల్ విద్యార్థుల ఆందోళన

**హైదరాబాద్:** ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాటు చేసిన గురుకులాల్లో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారంటూ బాసర విద్యార్థులు ఆందోళన చేశారు. మహబూబాద్ జిల్లా కేసముద్రం మండలం ఎస్సీ గురుకుల విద్యార్థులు హాస్టల్ నిర్వాహకుల పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ విద్యార్థులకు మెనూ ప్రకారం వసతులు, భోజనాలు పెట్టడం లేదని, వారానికి ఒకసారి ఎగ్స్ కూడా ఇవ్వడం లేదని, రోజూ పప్పు, సాంబార్ ఇస్తున్నారని, వండే అన్నం కూడా సరిగ్గా వండడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల విషయంలో ప్రకటనలకే పరిమితమైందని విద్యార్థులు ఆరోపించారు. తక్షణమే విద్యార్థుల పట్ల కర్కషంగా వ్యవహరిస్తున్న వార్డెన్‌ను సస్పెండ్ చేయాలని... మరో వార్డెన్‌ను నియమించాలని, మెనూ ప్రకారం హాస్టల్‌లో వసతులు వెంటనే కల్పించాలని విద్యార్థులు డిమాండ్ చేస్తూ ఆందోళన చేపట్టారు.

### కేయూలో విద్యార్థుల ఆందోళనలు

**కేయూ క్యాంపస్:** కాకాతీయ విశ్వవిద్యాలయంలో సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సుల (ఎస్ఎఫ్‌సీ) విద్యార్థులకు హాస్టల్ వసతులు కల్పించాలని డిమాండ్ చేస్తూ విద్యార్థులు పెద్ద సంఖ్యలో ఆందోళనకు దిగారు. ఖాళీ పేట్లు చేతితో పట్టుకొని రిజిస్ట్రార్ ప్రొఫెసర్, కేయూ క్యాంపస్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ రిజిస్ట్రార్ చాంబర్‌ను ఘెరావ్ చేశారు. మధ్యాహ్నం సమయంలో రిజిస్ట్రార్ చాంబర్‌లోనే బైఠాయించారు. ఈ క్రమంలో పలుమార్లు వాగ్వాదానికి దిగారు. రిజిస్ట్రార్, ప్రిన్సిపాల్‌లు పలుమార్లు వీసీతో చర్చలు జరిపినప్పటికీ విద్యార్థులకు హాస్టల్ వసతి కల్పించలేమని అన్నారు. దీంతో విద్యార్థులు ఆందోళనను మరింత ఉధృతం చేశారు.

### కలెక్టరేట్‌ను ముట్టడించిన విద్యార్థులు

**సూర్యాపేట:** పెండింగ్ స్కాలర్‌షిప్, ఫీజురీయింబర్స్‌మెంట్ తదితర సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సూర్యాపేట కలెక్టరేట్‌ను విద్యార్థినులు ముట్టడించారు. కలెక్టరేట్ ముట్టడిని పోలీసులు అడ్డుకోవడంతో ఉద్రిక్తత నెలకొంది. పోలీసులకు విద్యార్థులకు మధ్య తోపులాట జరిగింది. విద్యార్థుల నినాదాలతో కలెక్టరేట్ దద్దరిల్లింది. మూడేండ్లుగా విద్యార్థులకు రూ.3 వేలకోట్ల స్కాలర్‌షిప్,



రిజిస్ట్రార్ చాంబర్‌లో బైఠాయించిన విద్యార్థులు

ఫీజురీయింబర్స్‌మెంట్‌ను ప్రభుత్వం పెండింగ్‌లో ఉంచిందన్నారు. సంక్షేమ వసతి గృహాలు, గురుకులాలకు పక్కా భవనాలు నిర్మించాలని, ప్రభుత్వం ఫీజుల నియంత్రణ చట్టం తేవాలని, అక్రమ అరెస్టులు, కేసులు బనాయించడం ద్వారా ఉద్యమాలను ఆపలేరని, అరెస్టు చేసిన విద్యార్థులను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## ప్రైవేటు పాఠశాలల దోపిడీని నిరసిస్తూ ప్రధాన రహదారిపై బైఠాయించిన తల్లిదండ్రులు, విద్యార్థులు

ప్రైవేటు పాఠశాలల్లో ఇష్టానుసారంగ అధిక ధరలకు పాఠ్య పుస్తకాలు, నోట్‌బుక్స్ అమ్ముతున్నందుకు వ్యతిరేకంగా విద్యార్థులు, తల్లిదండ్రులు పరిగి షాద్‌నగర్ ప్రధాన రహదారిపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ప్రైవేట్ పాఠశాలల్లో ఎల్‌కేజీ విద్యార్థి పుస్తకాలు రూ.4500 తీసుకొని రకరకాల నోట్‌బుక్స్ ఇస్తూ వాటిని బైటి నుండి తెచ్చుకోవద్దని, అవి బైట ఎక్కడ దొరకవని తమ వద్దే కొనాలంటూ విద్యార్థుల తల్లిదండ్రులపై ఒత్తిడి చేస్తున్నారు. ఆ పాఠశాలలో పుస్తకాలు కొనకపోతే తరగతి గది నుంచి విద్యార్థులను బైటికి పంపిస్తూ వేధిస్తున్నారు. కొన్ని ప్రైవేట్ పాఠశాలల్లో రసీదు రాసి ఇచ్చి ఈ పుస్తకాలు ఫలానా దగ్గర దొరుకుతాయి అంటూ చెప్పగా అక్కడికి వెళ్లి అడగగా రూ.1000 విలువ చేసే పుస్తకాలు రూ.3500 రూపాయలకు విక్రయినస్తా ఇదేమని ప్రశ్నించిన వారిపై బెదిరింపులకు పాల్పడుతున్నారు. విద్యార్థులకు పాఠశాల ఫీజు కంటే పుస్తకాల రేట్లే ఎక్కువ వున్నాయని సామాన్యులు పుస్తకాలు కొనలేని పరిస్థితిలో వున్నారని ఆవేదన వ్యక్తం చేస్తూ వీటిని అరికట్టాల్సిన అధికారులు మాత్రం కొన్ని చోట్లా తూతూమంత్రంగా తనికీలు నిర్వహించి చేతులు దులుపుకుంటూ డబ్బులు దండుకుంటున్నారు. కంచే చేను మేసిన చందంగా అధికారుల తీరు వుంది. ప్రైవేట్ పాఠశాలల్ని కట్టడి చేయాల్సిన అధికారులే వారికి అండగా వుంటూ నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తూ అధికారులు కూడా ప్రైవేటు యాజమాన్యాలతో కుమ్మక్కైనారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ప్రైవేట్ పాఠశాలలకు అడ్డుకట్ట వేయకపోతే రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ధర్నాలు, నిరసనలు, ఘెరావులు చేస్తామని విద్యార్థులు, తల్లిదండ్రులు హెచ్చరించారు.

## ఫీజు బకాయిల విడుదల కోసం విద్యార్థుల ధర్నా

ఇంజనీరింగ్, డిగ్రీ, పీజి తదితర కళాశాలల కోర్సులు చదివే 14 లక్షల మంది ఎస్సి, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులకు గత రెండేళ్ల ఫీజు బకాయిలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ కరీంనగర్‌లోని తెంగాణ చౌక్ నుంచి ర్యాలీ నిర్వహించి కలెక్టర్ ఎదుట ధర్నా చేపట్టారు. రెండు సంవత్సరాలుగా ఫీజు బకాయిలు చెల్లించక పోవడంతో కళాశాల యాజమాన్యాలు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తూ కోర్సు పూర్తి అయిన విద్యార్థులకు సర్టిఫికేట్లు ఇవ్వడం లేదని ఆందోళనకు దిగారు. పెండింగ్ ఫీజు రియింబర్స్‌మెంట్ స్కాలర్‌షిప్ బకాయిలను 3 వేల ఐదు వందల కోట్లు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు ఫీజు బకాయిలు విడుదల చేయడానికి బడ్జెట్ లేదని చెప్పుతున్న ప్రభుత్వం కొత్త సచివాలయం, కలెక్టర్ కార్యాలయాలు, మంత్రులు, ఎమ్ఎల్ఏ క్వార్టర్స్ నిర్మించడానికి బడ్జెట్ వుంటుందా అని ఎద్దేవ చేస్తూ మండిపడ్డారు. వెంటనే ఫీజు బకాయిలు విడుదల చేయకపోతే రాష్ట్ర వ్యాప్త ఉద్యమాన్ని చేపడుతామని హెచ్చరిస్తూ కలక్టర్‌కు వినతి పత్రం అందజేశారు.

## నూతన విద్యా విధానం రద్దుకై విద్యార్థుల సెమినార్

**జూలూరుపాడు:** కేంద్ర, ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన విద్యా విధానం రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ జూలూరుపాడులోని వికాస్ డిగ్రీ కళాశాలలో విద్యార్థులు సెమీనార్ నిర్వహించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సవతి తల్లి ప్రేమను కనబరుస్తున్నాయని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన విద్యావిధానాన్ని వెంటనే రద్దు చేయకపోతే ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## దివ్యాంగుల ధర్నా

**వడ్డేపల్లి:** సుబేదారిలోని రెడ్‌క్రాస్ వెనకాల ఉన్న దివ్యాంగ బాలల హాస్టల్ స్థలాన్ని కబ్జాదారుల నుంచి కాపాడాలని డిమాండ్ చేస్తూ బాలల వసతి గృహం వద్ద ధర్నా చేశారు. అత్యంత విలువైన వసతి గృహ స్థలాన్ని కబ్జాదారులు కాజేయడానికి ప్రయత్నిస్తున్నారని



ధర్నా చేస్తున్న దివ్యాంగ విద్యార్థులు

మండిపడ్డారు. వసతి గృహం ప్రహరీని కూల్చివేశారని, దశాబ్ద కాలంగా ఈ స్థలంపై కన్నేసిన కబ్జాదారులు ఎలాగైనా దక్కించుకోవాలని నకిలీ పత్రాలు సృష్టించారని ఆరోపించారు. కలెక్టర్ స్పందించి కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ధర్నా అనంతరం హనుమకొండ ఆర్‌డీవోకు వినతి పత్రాన్ని అందజేశారు.

## ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని ధర్నా

**కరీంనగర్:** ఉపాధ్యాయ దంపతులను విడదీయొద్దని కోరుతూ ఉపాధ్యాయులు కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తూ నిరసన తెలిపారు. వందల కిలోమీటర్ల దూరంలో భర్త ఒక జిల్లాలో, భార్య ఒక జిల్లాలో విధులు నిర్వహిస్తూ పాఠాలు బోధిస్తున్నామని, పిల్లల, తల్లిదండ్రుల బాగోగులు చూసుకునే సమయం లేక మానసికంగా ఆందోళన చెందుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. బ్లాక్ చేసిన 13 జిల్లాల్లో ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా వున్నా... విద్యాశాఖ పట్టించుకోక పోవడంతో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 255 ఉపాధ్యాయ కుటుంబాలు అయోమయ స్థితిలో ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం స్పందించి ఉపాధ్యాయ దంపతుల సమస్యను వెంటనే పరిష్కరించాలని, జీవో నంబర్ 25ను ఉపసంహరించుకోవాలని ఉపాధ్యాయులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



## పాక చంద్రయ్యకు జోహార్లు

**నల్లగొండ జిల్లా చండూరు మండలం పుల్లెంల గ్రామానికి చెందిన పాక చంద్రయ్య 2022 సెప్టెంబర్ 29న వృద్ధాప్యంతో చనిపోయాడు. చంద్రయ్యకు ముగ్గురు కుమారులు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. పెద్ద కొడుకు హనుమంతు విప్లవ రాజకీయలపట్ల ఆకర్షితుడై పీపుల్‌వార్ పార్టీలోకి వెళ్లాడు. ఎంతో మంది తల్లిదండ్రులులాగానే చంద్రయ్య కూడ తన కొడుకును ఎంతో అల్లారు ముద్దుగా పెంచి పెద్దచేసాడు. విప్లవోద్యమంలోకి వెళ్లిన హనుమంతు అప్పటి నుండి ఇప్పటి వరకు ఇంటిమొకం చూడలేదు. తన కొడుకు కోసం పరితపిస్తూ కనులారా చూడకుండానే చివరకి తన తుదిశ్వాస విడిచాడు. చంద్రయ్యకు విప్లవ జోహార్లు అర్పిస్తూ తన కుటుంబానికి భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) తెలంగాణ రాష్ట్ర కమిటీ సానుభూతిని ప్రగాఢ సంతాపాన్ని తెలుపుతుంది.**

**(22వ పేజీ తరువాయి.....)**

ముడి సరుకు పొంది చీరను ఉత్పత్తి దారులకే ఇచ్చి వేతనాన్ని పొందేవారు. రెండవ వర్గం వారు స్వయంగా ముడిపట్టు కొనుక్కొని చీరెను వాళ్లే తయారు చేసి పట్టు చీరల దుకాణాల్లో అమ్మేవారు. మూడవ వర్గం వారు కొన్ని మగ్గాలకు మొదటి వర్గం వారిని కార్మికులుగా పెట్టుకొని వారికి ముడిపట్టు అందించి చీరలను అమ్మేవారు. నాలుగవ వర్గం వారు తయారైన చీరలను ఉత్పత్తి దారుని వద్ద నుండి కొని దేశ, విదేశాల్లోకి ఎగుమతి చేసేవారు. వాళ్లు పడే కష్టం మొదటి వర్గం వారి నుండి నాల్గవ వర్గం వరకు తగ్గుతూ వస్తుంది, కానీ ఆదాయం పెరుగుతుంది. శ్రమ దోపిడికి ఇదే ఉదాహరణ. మొత్తం చేనేతలలో వీరు దాదాపు 90 నుండి 95 శాతం వరకు ఉంటారు.

ప్రపంచంలో ముడి పట్టును ప్రధానంగా ఉత్పత్తి చేసే దేశాలు ఇండియా, చైనాలు. ఇండియాలో చేసిన ఉత్పత్తి సరిపోక చైనా నుండి దిగుమతి చేసుకునేది. కానీ ఈ మధ్య చైనాతో విదేశీ సంబంధాలు సరిగ్గా లేకపోవడం వల్ల చైనా నుండి దిగుమతి తగ్గింది. ఈ సమయంలో ముడిపట్టు డిమాండ్ పెరిగి సప్లయి తగ్గేవరకు ముడిపట్టు ధర ఆకాశాన్ని అంటింది. చేనేత కార్మికుల జీవితాల్ని పాతాళంలోకి నెట్టేసింది.

తెలంగాణలో పట్టు చీరల తయారీ కేంద్రాలుగా గద్వాల్, పోచంపల్లి, సంస్థాన్ నారాయణపూర్ తదితర ప్రాంతాలు వున్నాయి. చేనేత వృత్తిని నమ్ముకుని సుమారు 40,533 మంది కార్మికులు తెలంగాణలో నివసిస్తున్నారు.

**అమలుకు నోచుకోని భీమా పథకం:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేనేత కార్మికులకు రైతు 'భీమా' పథకాన్ని ప్రవేశపెట్టింది. కార్మికుడు మరణిస్తే ఆ కుటుంబానికి రూ.5 లక్షల ఆర్థిక సాయం అందేలా ఎల్ఐసీ ద్వారా భీమా చేయించింది. భీమా పరిధిలోకి వచ్చే నేత కార్మికుడు దురదృష్టవశాత్తు చనిపోతే రూ. 5లక్షల క్లెయిమ్‌ను కుటుంబ సభ్యులకు అందించనున్నట్లు అందులో పేర్కొన్నారు. 18 నుంచి 59 సంవత్సరాల వయసున్న వారు నేతన్న భీమాకు అర్హులు. దాదాపు 55.072 మంది వుంటారని అంచనా. అందుకు 29.98 కోట్లు కేటాయించింది. కార్మికుడు సంపాదించిన కూలీ డబ్బులు పొదుపు చేసుకునేందుకు 'త్రిఫ్ట్' పథకాన్ని ప్రవేశపెట్టింది. కార్మికుడు చేసిన 8 శాతం పొదుపులో మరో 8 శాతం ప్రభుత్వం జమ చేస్తుందని, నిధులను 12 కోట్ల నుంచి 18 కోట్లకు పెంచింది.

నేత కార్మికులకు భీమా పథకంపై జీవో ఇచ్చిన సర్కార్ విధివిధానాలు రూపొందించకుండానే వదిలేసింది. కానీ మంత్రులు, లీడర్లు మాత్రం నేతన్నకు భీమా అమలు చేస్తున్నామంటూ వేదికలపై గొప్పలు చెప్పుకుంటున్నారు. కానీ ఆ స్కీమ్‌ను పట్టించుకున్న నాదుడే లేడు. స్కీమ్‌కు సంబంధించిన గైడ్‌లైన్స్ త్వరలోనే విడుదల చేయనున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నప్పటికీ ఇప్పటికీ దాని ఊసే ఎత్తడం లేదు. స్కీమ్‌కు సంబంధించి ఎలాంటి విధివిధానాలు రూపొందించలేదు. ఉత్తర్వుల్లో భీమా అర్హులు 55.072 మంది ఉంటారని సర్కారు అంచనా వేసింది. కానీ అంతకు డబుల్ ఉంటారని చేనేత కార్మికులు అంటున్నారు. గైడ్‌లైన్‌కే ఇన్ని రోజులు పడితే... ఇక స్కీమ్ అమలుకు ఎంత కాలం పడుతదో అని కార్మికులు ఆందోళన పడుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే భీమా పథకంపై విధి విధానాలు రూపొందించి వెంటనే చేనేత కార్మికులకు అమలు చేయాలి.

ప్రత్యేక తెలంగాణ ఏర్పడి టీఆర్ఎస్ సర్కార్ వచ్చి 8 సంవత్సరాలు గడిచిపోతున్నా నేతన్న బ్రతుకులు మాత్రం అలాగే వున్నాయి. తెలంగాణ వస్తే మా బ్రతుకులు బాగుపడతాయని ఆశించిన నేతన్నలకు అడి ఆశలే మిగిలాయి. జీవితం చిగురించని చెట్టులాగా మిగిలిపోయాడు. నేతన్నల కోసం ఎన్నో రకాల భీమాలు తెచ్చామని గప్పాలు కొడుతూ చేనేత కార్మికుల జీవితాల బాగుకోసం ఇచ్చామని గొప్పలు చెప్పుకుంటూ చేనేత కార్మికుల సమస్యలను పరిష్కరించకుండా టీఆర్ఎస్ ప్రభుత్వం దాటవేస్తున్నది.

చేనేత కార్మికులు, కుటుంబాలు ప్రభుత్వపు మోసపు మాటలను నమ్మకుండా నేతకూలీ రేట్లు పెంచాలని డిమాండ్ చేస్తూ చేనేత పరశ్రమను కాపాడుకోవడం కోసం చేనేత ఉద్యమమే ఊపిరిగా సమరశీలంగా పోరాడాలి. అన్ని వర్గాల ప్రజలు నేతన్నల ఉద్యమానికి అండగా వుండి మద్ధతును అందించి చేనేత పరిశ్రమను కాపాడుకుందాం.

(50వ పేజీ తరువాయి.....)

చుట్టూ వున్నా భూములను సామ్రాజ్యవాద బహుళజాతి కంపెనీలకు దారదత్తం చేస్తున్నారు. తెలంగాణలో పర్యావరణ పరిరక్షణను కాపాడుతూ వస్తున్న జీఓ నం 111ను రద్దు చేసి మూసీ పై భాగంలోని భూములను రియల్ ఎస్టేట్ వ్యాపారులకు అమ్మివేస్తున్నారు. రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం రాజధాని నుండి ఇతర పట్టణాలకు వాటితో పాటు మండల సెంటర్ల వరకు విస్తరించింది.

ప్రైవేటీకరణలో భాగంగా తెలంగాణ ప్రజల సంపదలైన సింగరేణి బొగ్గు బ్లాకులు, ఆర్టీసి తదితర రంగాలను కార్పొరేట్ శక్తులకు అమ్మివేయడానికి కుట్ర చేస్తున్నది. కాళేశ్వరం ప్రాజెక్టుతో కోటి ఎకరాల మాగానికి నీరు అందిస్తా అని లక్ష 20,000 కోట్లతో ప్రాజెక్టు నిర్మాణం చేసి వేల కోట్లు కేసీఆర్ కుటుంబం దిగమింగి చివరికి నీటిని పరిశ్రమలకు ధారదత్తం చేస్తూ రైతులను మోసం చేస్తున్నారు.

యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తానని 8 సంవత్సరాలుగా మాయ మాటలతో మోసం చేస్తూ 2024 ఎన్నికలను దృష్టిలో వుంచుకొని కేసీఆర్ మళ్లీ అధికారం కోసం 80 వేల ఉద్యోగాల నోటిఫికేషన్ జారీ చేసాడు. ఇందులో భాగంగా పోలీసు వ్యవస్థను బలోపేతం చేసుకోవడానికి ప్రజా ఉద్యమాలను అణచివేయడానికి 22 వేల మంది పోలీసులను రిక్రూట్ చేసుకుంటున్నాడు. రైతుబంధు పథకం, దళిత బంధు పథకం, 80 వేల ఉద్యోగాల నోటిఫికేషన్‌ని ప్రచారం చేసుకుంటు బూటకపు వాగ్దానాలతో తిరిగి అధికారంలోకి రావడానికి ప్రయత్నిస్తున్నాడు.

8 ఏండ్ల పరిపాలనలో కేసీఆర్ ప్రభుత్వం తెలంగాణ ప్రజలకు ఒరగబెట్టింది ఏమీ లేకపోగా రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి దించి అదోగతిపాలు చేశాడు. టీఆర్ఎస్‌ను బీఆర్ఎస్‌గా మార్చి కొడుకు కేటీఆర్‌కు తెలంగాణలో పట్టంకట్టి కేంద్రంలో చక్రం తిప్పుతానని పగటి కలలు కంటుండు కేసీఆర్.

మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిస్టు విధానాలతో దేశంలోని కార్మికుల, రైతుల, మధ్యతరగతి, చిన్న పెట్టుబడిదార్ల, దళితుల, ఆదివాసుల, మహిళల, పీడిత జాతుల బతుకులు చితికిపోయి దుర్భరంగా మారుతున్నాయి. దీంతో అన్ని వర్గాలు, సెక్షన్లు తరతమ తేడాలతో పోరాటాల్లో కదులుతున్నారు లేదా పోరాటాలకు సిద్ధమవుతున్నారు. రైతు వ్యతిరేక చట్టాల ఉపసంహరణను డిమాండ్ చేస్తూ రైతుల ఉద్యమం కొనసాగింది. కార్మికులు దేశంలో అనేక చోట్ల పోరాటాలు చేస్తూనే వున్నారు. దేశవ్యాప్త స్థాయిలో మధ్య మధ్యలో బంద్‌లు చేస్తున్నారు. ఇతర వర్గాలు, సెక్షన్లు స్థానిక స్థాయిల్లో, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో పోరాడుతూ వున్నారు.

దేశంలో బీజేపీ బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిస్టు పరిపాలన నెలకొల్పింది. అత్యంత దూకుడు విధానాలతో సామ్రాజ్యవాదులకు, దళారీ నిరంకుశ బూర్జువా వర్గానికి చెందిన అంబానీ, అదానీలకు దేశ సంపదలను దోచి పెడుతున్నది. వీరి పెట్టుబడులు దేశంలోని వనరులను దోచుకోవడాన్ని సుసాధ్యం చేయడానికి సుళభతర వాణిజ్యం కోసం అమలులో ఉన్న 1500 చట్టాలను బీజేపీ ప్రభుత్వం రద్దు చేసింది. పెద్దనోట్ల రద్దు, జీఎస్‌టీల ద్వారా ప్రజలపై పెనుభారం మోపింది. డిజిల్, పెట్రోల్ ధరలు పెంచింది. ప్రజలను అణచడానికి క్రూర చట్టాలను చేసింది. కశ్మీర్‌లో 370 వ ఆర్టికల్‌ను రద్దు చేసి రాష్ట్రాన్ని కేంద్ర పాలిత ప్రాంతాలుగా విభజించింది. సిఏఏ చట్టం ద్వారా మత మైనారిటీలకు దేశంలో నిలువ నీడలేకుండా చేస్తున్నది. దేశాన్ని హిందూ రాష్ట్రంగా మార్చే దిశగా అనేక చర్యలు తీసుకుంటుంది.

భూ చట్టాల్లో, అటవీ చట్టాల్లో మార్పులు చేసి కార్పొరేట్ వర్గాలకు లాభాలు చేకూర్చుతున్నది. ప్రస్తుతం గత అటవీ చట్టాల్లో మార్పులు చేసి గ్రామ సభల నిర్ణయంతో సంబంధం లేకుండా అటవీ భూములను పెట్టుబడిదారులకు అప్పజెప్పే, 'అటవీ సంరక్షణ నియమాల' పేరిట కొత్తగా నిర్ణయం తీసికొన్నది. దేశంలో ఎన్ఐఏ దాడులను కొనసాగిస్తున్నది. ముస్లింలు, దళితులు, ఆదివాసులపై దాడులు చేస్తున్నది. ఏక్ భారత్–శ్రేష్ట్ భారత్ అని చెబుతూ దేశంలో ఫెడరల్ వ్యవస్థను దెబ్బతీస్తూ దేశంలో రాష్ట్రాల హక్కులను కాల రాచివేస్తున్నది.

1947 ఆగస్టు 15న బ్రిటిష్ సామ్రాజ్యవాదుల నుండి ఈ దేశ దోపిడీ పాలకవర్గాలకు జరిగిన అధికార మార్పిడినే స్వాతంత్ర్యంగా చెప్పుకుంటూ దానికి 75 ఏళ్లు నిండిన సందర్భంగా సంవత్సర కాలం పాటు అమృత మహోత్సవాలు జరుపుతూ మోదీ ప్రభుత్వం భారీ ఆడంబరాలు చేసింది. నిజానికి అధికార మార్పిడి జరిగి 75 ఏళ్లు గడిచినా ఈ దేశ పాలకవర్గాలు సామ్రాజ్యవాద, దళారీ నిరంకుశ పెట్టుబడిదారీ, భూస్వామ్య అనుకూల రాజకీయార్థిక విధానాలు అనుసరిస్తున్నాయి.

మోదీ ప్రభుత్వం 'ఆత్మనిర్భర్ భారత్', 'ఇండియా ఫస్ట్' నినాదాల ముసుగులో దేశాన్ని సామ్రాజ్యవాద దోపిడీకి అడ్డాగా మార్చివేస్తున్నది. సెప్టెంబర్ 24న అమెరికా పర్యటన సందర్భంగా మోదీ ఆ దేశానికి చెందిన ఐదు దిగ్గజ బహుళజాతి కంపెనీలు గ్వాల్కమ్, అడోబ్, ఫస్ట్ సోలార్, జనరల్ అటోమిక్స్, బ్లాక్‌స్టోన్‌లతో సహా పలు కంపెనీల సీఈఓలతో నిర్విరామంగా సమావేశాలు జరిపి డ్రోన్లు, 5జీ సాంకేతికత, సెమి కండక్టర్లు, సౌరశక్తి, రక్షణ, పునరుత్పాదకత ఇంధనాల రంగం, ఎలక్ట్రానిక్స్ రంగాలతో పాటు మన దేశంలోని యావత్తు రంగాలలో పెట్టుబడులు పెట్టేందుకు ఒప్పందాలు చేసుకున్నాడు. సామ్రాజ్యవాదులకు దోచిబెట్టడంలో 'ఇండియా ఫస్ట్'గా నిలబెట్టి వారిని సంక్షోభ ఊబి నుంచి బయటపడేయడంలో నంబర్ వన్ దళారీగా ముందుకు వస్తున్నాడు. ఫలితంగా ఇప్పటికీ దాదాపు 30% దేశ ప్రజానీకం పేదరికం కోరల్లో చితికిపోతున్నారు. మరో 20% మంది కూడా దాదాపుగా పేదరికపు అంచుల్లోనే వున్నారు. గ్రామీణ జనాభాలో 50% మందికి ఏమాత్రం భూమిలేదు. వీటి ఫలితంగా ప్రజల కొనుగోలు శక్తి పెద్దగా పెరగడం లేదు. దేశం పారిశ్రామికంగా అభివృద్ధి చెందడం లేదు. ప్రపంచబ్యాంకు పరిభాషలో మనదేశం ఇప్పటికీ అభివృద్ధి చెందుతున్న దేశం (డెవలపింగ్ కంట్రీ)గానే వుండిపోయింది. అంటే పేద దేశంగానే ఉంది. దేశ పట్టణ, గ్రామీణ ప్రజానీకంలో ఆకలి, అనారోగ్యాలు, నిరక్షరాస్యత, నిరుద్యోగం పెను సవాళ్లుగానే వున్నాయి. ప్రజలు ఎదుర్కొంటున్న ఈ నిజమైన సమస్యల్ని పరిష్కరించడంలో గత 75 ఏళ్లల్లో రాజకీయ పార్టీలన్నీ ఘోరంగా విఫలమయ్యాయి. దోపిడీవర్గాలకు ఊడిగం చేసే, వాటి ప్రయోజనాల పరిరక్షణే పరమావధిగా ఎంచుకున్న ఈ రాజకీయ పార్టీలు ప్రజల నిజమైన సమస్యలను పరిష్కరించలేవు. అందుకే 'ఆజాదీ కా అమృత్

మహోత్సవ్' (స్వాతంత్ర్యపు అమృత వేడుకలు) బూటకపు ప్రచార హోరును అర్థం చేసుకుని నిజమైన స్వాతంత్ర్యం కోసం, దేశంలో వ్యవసాయ సంస్కరణల్ని అమలుచేసి పేదరికాన్ని రూపుమాపి దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించడం కోసం నూతన ప్రజాస్వామిక విప్లవాన్ని విజయవంతం చేయడమే ఏకైక మార్గం.

బ్రాహ్మణీయ హిందూత్వ మతోన్మాద బిజేపి పార్టీ అత్యంత ప్రమాదకరమైన భావోద్వేగాలను, జాతీయోన్మాదాన్ని రెచ్చగొట్టి మత కలహాలను సృష్టించి దేశ ప్రజల ఐక్యతను విచ్ఛిన్నం చేసి 2024 పార్లమెంట్ ఎన్నికలలో గెలవడానికి కుట్రలు చేస్తున్నది.

బ్రాహ్మణీయ హిందుత్వ ఫాసిస్టులు, భారతీయ జనతా పార్టీ చైనా, పాకిస్తాన్ బూచిని చూపించి ప్రజల్లో జాతీయోన్మాదాన్ని రెచ్చగొట్టి బీజేపీ 2024 పార్లమెంట్ ఎన్నికల్లో గెలవడానికి సిద్ధమవుతోంది. దేశాన్ని సామ్రాజ్యవాదులకు, దళారీ బూర్జువాలకు అప్పజెప్పడంలోను, ఫాసిజాన్ని అమలు చేయడంలో నరేంద్రమోదీ ప్రపంచంలోనే నం.1గా వున్నాడు. అందుకనే సామ్రాజ్యవాదుల రేటింగ్ సంస్థలు ప్రపంచంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన నాయకుడని కీర్తిస్తున్నాయి. ఫాసిస్టులైన మోదీ, అమిత్‌షాల నుండి దేశాన్ని కాపాడుకునేందుకు కార్మికులు, రైతాంగం, విద్యార్థులు, మహిళలు, దళితులు, మైనారిటీలు, ఆదివాసీలు, మేధావులు, దేశభక్తులు, ప్రగతిశీలురు, అందరు సమైక్యంగా పోరాడి దోపిడీ వ్యవస్థను నిర్మూలించి, నూతన ప్రజాస్వామిక వ్యవస్థను నిర్మాణం చేయాల్సిన అవసరముంది. మోదీ, అమిత్‌షాలు దేశ ప్రజల ఆస్తులకు, ప్రాణాలకు అత్యంత ప్రమాదకరంగా తయారైన టెర్రరిస్టులని, దేశ ద్రోహులని ప్రచారం చేయండి.

మన పార్టీ నాయకత్వంలో పీఎల్‌జీఏ ప్రజాయుద్ధంలో సాధించిన విజయాలను ఎత్తిపట్టండి, ఆ విజయాలతో పట్టణ, మైదాన, అటవీ ప్రాంతాల్లో ప్రజానీకాన్ని ఉత్తేజపరచండి. గ్రామాల్లో, పట్టణాల్లో పరిస్థితికి తగిన వైవిధ్యమైన రూపాలను ఎంచుకుని సమరశీల పోరాటాలు జరపండి. యువతీ-యువకులను పెద్దఎత్తున పీఎల్‌జీఏలో భర్తీ (రిక్రూట్) చేయండి. దేశంలోనూ, ప్రపంచంలోనూ రోజురోజుకు అనుకూలంగా మారుతున్న విప్లవానుకూల పరిస్థితిని ఉపయోగించుకుని పరిస్థితికి తగిన ఎత్తుగడల్ని చేపట్టి వర్గ పోరాటాన్ని-గెరిల్లా యుద్ధాన్ని విస్తృతం-తీవ్రతరం చేయండి. విప్లవ ప్రతిఘాతక 'సమాధాన్-ప్రహార్' దాడిని సాహసోపేతంగా ఎదుర్కొని, తిప్పికొట్టండి. సోషలిజం-కమ్యూనిజం లక్ష్యంతో దీర్ఘకాల ప్రజాయుద్ధ పంథాలో విప్లవోద్యమాన్ని మరిన్ని విజయాలు సాధించే వైపుగా పురోగమింపజేయండి. అంతిమ విజయం ప్రజలదే.

ప్రజాసైన్యం లేకుండా ప్రజలకు ఒరిగేది ఏమీ లేదు. యువతి-యువకుల్లారా ప్రజావిముక్తి గెరిల్లా సైన్యంలో చేరండి. ప్రజాసైన్యాన్ని బలోపేతం చేయండి!

---

**(26వ పేజీ తరువాయి.....)**

గుడ్డపై పెద్ద పెద్ద కటౌట్స్‌తో పాటు అందుబాటులో వున్న అమరుల ఫోటోలను క్రమ పద్ధతిలో ఏర్పర్చారు. మార్క్స్, ఎంగెల్స్, లెనిన్, స్టాలిన్, మావో మహోపాధ్యాయులందరి కటౌట్, భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) సహ సంస్థాపకులు కా.చారుమజుందార్, కా.కన్హయ్ చటర్జీల కటౌట్, ఈ సంవత్సరం అమరులైనా కేంద్ర కమిటీ సభ్యులు కా.అక్కిరాజు హరగోపాల్, కా. మిలింద్ తేల్‌తుంబ్డే, కా.చింతన్‌దా, కా. పూర్ణేందు శేఖర్, కా.లక్ము, కా. రామన్నల పెద్ద పెద్ద కటౌట్‌లను వేరు వేరుగా ఏర్పర్చారు. 2వ తేది రాత్రంత శ్రమించి కటౌట్స్, ఫోటోలు, బ్యానర్లు పెట్టి సభ ప్రాంగణాన్ని అందంగా అలంకరించారు. మొత్తం సభ స్థలం చూపరులను ఆకట్టుకునేలా తీర్చిదిద్దారు. స్థూపాన్ని చూసిన ప్రజలు, మీడియా మిత్రులు చాలా ఉత్సాహాన్ని, ఆనందాన్ని వ్యక్త పరిచారు. స్థూపంతో పాటు, సభ కార్యక్రమం కూడా చాలా బాగుందని తమ అభిప్రాయాలను వ్యక్త పరిచారు.

శతృవు స్థూప నిర్మాణాన్ని అడ్డుకోవడానికి చాలా ప్రయత్నాలు చేశారు. ఎలాంటి సామాన్లు రాకుండా అడ్డుకోవడానికి విఫల యత్నం చేశారు. కొన్ని సామాన్లు రాకుండా ఆపేశారు. ప్రజల మద్దతు, సహకారం వుండడంతో శతృవు పథకాలు ఏమి సాగలేదు. మరో పక్క మరోదుపాకలో 2వ తేదీన అమరులకు చిహ్నంగా వున్న స్థూపాన్ని నేల మట్టం చేశారు. కాని ప్రజలు ఏ మాత్రం అదర లేదు బెదర లేదు.

ఆగస్టు 3వతేదీ 2022న జరిగిన అమర వీరుల సంస్మరణ సభకు సంబంధించిన దృశ్యాలను వివిధ ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియాల ద్వారా ఛత్తీస్‌గడ్, తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్, ఒడిస్సా రాష్ట్రాలలో విస్తృతంగా ప్రచారం జరిగింది.

---

## ఆదర్శ మూర్తి వీరస్వామికి విప్లవ జోహార్లు



మహబూబ్‌బాద్ జిల్లా, నర్సంపేట బుదరావుపేట గ్రామానికి చెందిన కోడి రామస్వామి 2022 సెప్టెంబర్ 1తేదీ వృద్ధాప్యం కారణంగా తన తుదిశ్వాస విడిచాడు. కోడి రామస్వామి అంటే స్థానికంగా తెలియని ప్రజలు ఉండరు. తెలంగాణ సాయుధ పోరాటంలో దొరల పాలనకు వ్యతిరేకంగా పోరాడాడు. పీపుల్స్‌వార్‌లో తన విప్లవ జీవితాన్ని ప్రారంభించి నర్సంపేట ప్రాంతంలో నగ్జల్బరీ పోరాట బీజాలు నాటాడు. రామస్వామి అనేక శత్రు నిర్బంధాలను లెక్క చేయకుండా ధైర్యంగా ఎదుర్కొన్నాడు. ప్రజా యుద్ధంలోకి తన కొడుకు, కూతురు (కా. ఆనంద్‌ను, కా. మంజుల)ని సాగనంపాడు. పోలీసుల నిర్బంధం కారణంగా సర్వం కోల్పోయి పేదరికాన్ని అనుభవించాడు. నిరంతరం విప్లవం కోసం పరితపించాడు. రామస్వామికి భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) తెలంగాణ రాష్ట్ర కమిటీ వినమ్రంగా విప్లవ జోహార్లు అర్పిస్తుంది. తన కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని తెలియజేస్తుంది.



కలెక్టరేట్ ఆవరణలో ఆందోళన చేస్తున్న లక్ష్మాపూర్ నిర్వాసితులు



అటవీ అధికారుల వాహనాలను అడ్డుకుంటున్న మహిళా రైతులు



లాభాలతో నడుస్తున్న విశాఖ ఉక్కు కార్మాగారం



సింగరేణి కార్మికులు



హాస్పిటల్‌లో ట్రీట్‌మెంట్ పొందుతున్న స్టూడెంట్స్



ఆందోళన చేస్తున్న స్టూడెంట్లను అరెస్టు చేసి తీసుకెళ్తున్న పోలీసులు



కలెక్టరేట్ ఎదుట నిరసనలు చేస్తున్న రైతులు



పోడు వ్యవసాయం చేసుకుంటున్న ఆదివాసీలు

# భారత విప్లవోద్యమ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిన రోజు

# ప్రజా విముక్తి గెరిల్లా సైన్యం ఏర్పడిన డిసెంబర్ 2

**ప్రజాసైన్యం లేకుండా ప్రజలకు ఒరిగేది ఏమీ లేదు.**

**యువతీ-యువకుల్లారా ప్రజా విముక్తి గెరిల్లా సైన్యంలో చేరండి, చేర్పించండి!**

**ప్రజా సైన్యాన్ని బలోపేతం చేయండి!**

డిసెంబర్ 2, భారత విప్లవోద్యమ చరిత్రలో చిరస్థాయిగా నిలిచినరోజు. మన పార్టీ సంస్థాపకులు, మహోపాధ్యాయులు, భారత విప్లవోద్యమ నిర్మాతలు, అమరులు కామ్రేడ్స్ చారుమజుందార్, కన్హయ్ ఛటర్జీల దిశా నిర్దేశనంలో, అమరులు కామ్రేడ్స్ శ్యాం, మహేష్, మురళీల స్ఫూర్తితో, వేలాది అమరుల కలలను సాకారం చేయడానికి 22 సంవత్సరాల క్రితం మన వీర పీఎల్‌జీఏ నిర్మాణమయిన విషయం మనందరికీ సుపరిచితమే. సామ్రాజ్యవాద, దళారీ నిరంకుశ పెట్టుబడిదారీ, భూస్వామ్య దోపిడీ, పీడనల నుండి మనదేశాన్ని విముక్తి చేసి అంతిమంగా సోషలిజాన్ని, కమ్యూనిజాన్ని స్థాపించే లక్ష్యంతో ఏర్పడిన మన వీర పీఎల్‌జీఏకు ఈ డిసెంబర్ 2 నాటికి 22 ఏళ్లు నిండుతాయి.



కేంద్ర కమిటీ సభ్యులు కామ్రేడ్ శ్యామ్, కామ్రేడ్ మహేష్, కామ్రేడ్ మురళీ

విప్లవ ప్రతిఘాతుక 'సమాధాన్-ప్రహార్' దాడిని ఓడించేందుకు గత సంవత్సర కాలంగా సాగుతున్న రాజకీయ, సైనిక, నిర్మాణ, సాంస్కృతిక కృషిలో పాల్గొంటూ 'సమాధాన్-ప్రహార్' దాడిని ఓడించేందుకు సాహసోపేత దాడుల్ని విజయవంతం చేసే క్రమంలో, శత్రువు మనపార్టీ, పీఎల్‌జీఏ బలగాలపై, ప్రజలపై చేసిన దాడులను సాహసోపేతంగా ప్రతిఘటిస్తూ పార్టీ, పీఎల్‌జీఏ నాయకత్వ కామ్రేడ్స్‌ను, బలగాలను, ప్రజలను కాపాడుతూ అసువులు బాసిన వీర గెరిల్లాలకూ, ఈ సంవత్సర కాలంలో జరిగిన అనేక ఎన్‌కౌంటర్లలో, బూటకపు ఎన్‌కౌంటర్లలో, విద్రోహాలలో, దుర్ఘటనల్లో, జైళ్లల్లో, అనారోగ్యంతో, ఇంకా ఇతర కారణాలతో అసువులు బాసిన అమరులందరికి విప్లవ జోహార్లు అర్పిస్తూ అమరులు ఆచరించిన కమ్యూనిస్టు జీవన విలువలను, శత్రువుకు తలవంచని వారి ధీరోదాత్తతను, చావుకు వెరవని, అలుపెరగని పోరాటశైలిని, ప్రజల పట్ల వారి అంకితభావాన్ని, సేవాభావాన్ని ఆదర్శాలుగా తీసుకుని ఆచరిద్దాం. వారి ఆశయసాధన కోసం, వారి కలల సాఫల్యం కోసం చివరివరకు పోరాడుదామని శపథం చేద్దాం.

నీళ్లు, నిధులు నియామకాల పేరుతో అధికారంలోకి వచ్చిన టీఆర్‌ఎస్ ప్రభుత్వం 8 సంవత్సరాలు కావస్తున్న వాగ్దానాన్ని అమలు చేయకుండా తెలంగాణ ప్రజలను బంగారు తెలంగాణ పేరుతో మోసం చేస్తున్నది. రైతుబంధు పథకం భూస్వాములకు, ధనిక రైతులకు వర్తింప చేస్తూ పేద రైతులకు మొండి చేయి చూపిస్తున్నది. ధరణి పోర్టల్ ద్వారా పేదల భూములను అధికారం, డబ్బు వున్నవాళ్ళ పేర్ల మీద మారుస్తున్నారు. దీనితో భూములు కోల్పోయిన రైతాంగం ఆత్మహత్యలకు పాల్పడడమో లేదా కసితో అధికారులపై దాడి చేయడమో జరుగుతున్నది.

గతంలో రైతాంగ పోరాటాల ద్వారా బడా భూస్వాముల భూములను ఆక్రమించుకొని సాగు చేసుకుంటున్న రైతుల భూములను పట్టాలు లేవనే సాకుతో తిరిగి ఆక్రమించుకొని పాత భూస్వాములు కంచెలు వేసి సాగు చేసుకుంటున్నారు. పాత భూస్వాముల స్థానంలో కొద్ది మంది ధనిక రైతులు, రాజకీయ నాయకులు కొత్త భూస్వాములుగా అవతారమెత్తారు. రాజకీయ నాయకులు పోలీసుల అండదండలతో ల్యాండ్ మాఫియాలుగా, ఇసుక మాఫియాగా, రియల్ ఎస్టేట్ వ్యాపారులుగా అవతారమెత్తి రాష్ట్రంలో పెత్తనాలు చలాయిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భూస్వాముల, దళారీ నిరంకుశ బడా పెట్టుబడిదారుల, సామ్రాజ్యవాదుల ప్రయోజనాల కోసం పెద్ద నీటి ప్రాజెక్టులు, ఓసీలు, అభయారణ్యాలు. టైగర్ జోన్స్, యురేనియం, డోలామైట్, ఇనుప గనులు, ఫార్మా కంపెనీలు, ఫామ్ హౌజులు, ఫైరింగ్ రేంజ్‌లు, రింగ్ రోడ్స్, వంటి పలు విధానాలను చేపట్టడంతో నిర్వాసిత సమస్య రోజురోజుకు పెరుగుతున్నది. సర్పంచ్‌లు ప్రజా ప్రతినిధులు, పోలీసు, రెవెన్యూ, కాంట్రాక్టర్స్, పాత, కొత్త భూస్వాములు, గుండాలు, ఇసుక మాఫియా, అవినీతి పరులు అందరు కుమ్మక్కై నూతన భూస్వామ్య వ్యవస్థను కొనసాగిస్తున్నారు.

ప్రపంచీకరణ నిర్దేశిత ఆదేశాలకు అనుకూలంగా హైదరాబాద్

(మిగతాది 47వ పేజీలో) ....